19-04Pg1exHMNWJQEBPRCKLT.qxd:19-04Pg1exHMNWJQEBPRCKLT.qxd 19/04/25 11:11 PM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-4-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 77 పేజీలు: 12 వెల: 6.50



19-4pg2exHMNWJQE.qxd:19-4pg2exHMNWJQE.qxd 19/04/25 12:16 AM Page 1





జగ్గయ్యపేట పట్టణంలో క్రైస్తవ సహోదరుల గుడ్ ఫ్రైడే యాత్రలో శిలువ మోస్తున్న ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

# యేసుక్రీస్తు చేసిన మహత్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

## ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శుక్రవారం క్రైస్తవ సహోదరుల ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే శిలువ యాత్ర భక్తిభావంతో అద్భుతంగా జరిగింది. యేసుక్రీస్తు చేసిన మహాత్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే అంటూ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ శిలువ మోశారు. గుడ్ ఫ్రైడే గురించి ఎంఎల్ఏ రాజగోపాల్ వివరిస్తూ మనిషి కేవలం తన కోసమే మరణిస్తాడని, ఏసుప్రభువు మనందరి పాప పరిహారార్థమై తన ప్రాణాన్ని త్యాగంచేశారని, పరిశుద్ధ రక్తాన్ని శిలువపై చిందించటం ద్వారా మనందరికీ రక్షణ తీసుకువచ్చి పాపం నుండి విడుదలచేశారని అన్నారు. అనంతరం ఆర్‌సిఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ కన్వీనర్ తన్నీరు నాగేశ్వరరావు కోదాడ రోడ్‌లో జరిగిన శిలువ యాత్రలో పాల్గొని శిలువను భుజానికెత్తుకుని మోశారు. క్రైస్తవులందరికి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు.

# సమసిపోని గోవుల మృత్యుఘోష

>> 21 గోవులు, అక్టోబర్‌లో 19గోవులు, నవంబర్‌లో 13,డిసెంబర్‌లో 14గోవులు మృతిచెందాయి. 2025 జనవరిలో 18గోవులు, ఫిబ్రవరిలో 13గోవులు,మార్చినెలలో 12గోవులు వృద్ధాప్యం, వ్యాదుల కారణంతో 191 గోవులు మృతి చెం దాయనేది గోశాల అధికారుల వ్యాఖ్యలు.గోవులు మరణించడంపై అసలు విషయాలు ఏమిటనేది వెలుగుచూస్తే దాతలు, భక్తుల్లో టిటిడిపై ఉన్న విశ్వాసం సన్నగిల్లే అవకాశం లేకపోలేదు.

**గోవుల మరణాల ఉదంతంవెనుక అసలు కథేంటో!?:** హిందువులు విశ్వాసంతో భావించి పూజించే గోమా తల విషయంలో టిటిడి ధార్మికసంస్థ ఎంతో బాధ్యతతో కర్తవ్యాన్ని నిర్వర్తించాల్సిన అవసరం కూడా ఉంది. ఇందుకోసం గోసంరక్షణ ట్రస్ట్‌ను కూడా నిర్వహిస్తోంది. ఈ ట్రస్ట్‌కు దాతలు విరాళాలందిస్తున్నారు. దేశీయ గోవులను కూడా పలువురు దాతలైన మాజీ ట్రస్ట్‌బోర్డు మెంబర్లు ఇతర రాష్ట్రాల నుండి తీసుకువచ్చి అందజేశారు. వీటికి గత ఐదేళ్ళ వైసిపి పాలనలో రెండేళ్ళుగా దేశీయగోవులు గోశాలలో ఉన్నాయి. గోవులను తల్లిలా బావించి దాణా,సమయాను కూలంగా సంరక్షణ సపర్యలు చేస్తున్నామని ఐదురోజుల క్రిందట టిటిడి ఇఒ శ్యామలరావు మీడియాకు వెల్లడించారు.గత ఐదేళ్ళలో వైసిపి పాలకమండలి పెద్దలు కాలంచెల్లిన మందులు, పురుగులు పడ్డదాణా ఇచ్చారని విజిలెన్స్ నివేదికల్లో రికార్డుల్లో నమోదైందన్నారు. దానివల్లే గోవులు పెద్దసంఖ్యలో వయోభారం, వ్యాధులతో మరణించాయని పేర్కొన్నారు. దాణా మందుల సరఫరా కాంట్రాక్టులోనూ అక్రమాలు,అవకతవకలు జరిగాయని ,ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇఒనే సంచలన వ్యాఖ్యలు చేశారు. మరీ ఇన్ని జరుగుతున్నా గత ఐదేళ్ళలో ఎన్ని గోవులు చనిపోయాయి, ఎందుకు చనిపోయాయనేది ప్రస్తుతం టిటిడి అధికారులు కూడా వెల్లడించడంలేదు. కూటమి ప్రభుత్వం హయాంలోని పాలకమండలి బాధ్యతలు చేపట్టిన తరువాత వందకుపైగా గోవులు మరణించాయని భూమన బహిర్గతం చేయడంతోనే వెలుగుచూసింది.ఆయన ఆరోపణలపై ఒక్క గోవుకూడా మర ణించలేదని, 23గోవులు మాత్రమే చనిపోయాయని, కాదు 40 గోవులు, మరో అధికారి 43గోవులు వయోభారం, వ్యాధులతో మరణించాయని చెప్పడం అనుమానాలకు బలమైన కారణంగా మారింది.

**దుమారంరేపుతున్న సుబ్రమణ్యస్వామి వ్యాఖ్యలు:** టిటిడి గోశాలలో పెద్దసంఖ్యలో గోవులు మరణిస్తే ఎందుకు అధికారులు వెల్లడించలేదని, పైగా గోవుల మరణాలపై దాపరికం చేశారనేది మాజీకేంద్రమంత్రి సుబ్రమణ్యస్వామి విరుచుకుపడుతున్నారు. సామాజిక మాధ్యం వేదికగా ఆయన ఎస్వీగోశాలలో గోవుల మరణాలపై సమగ్రదర్యాప్తుకు సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించడం ఎక్కడకు దారితీస్తుందనేది ఇప్పుడు టిటిడి వర్గాల్లో సంచలనంగా మారింది. అంతేగాక గోవుల మృతిని వెలికితీసిన భూమనపై కేసులు పెట్టడాన్ని ఆయన తప్పుపట్టారు. ఛైర్మన్ బిఆర్‌నాయుడుపై కీలక వ్యాఖ్యలు చేశారు. సరైన సంరక్షణ లేకపోవడంవల్లే ఈ పరిస్థితి ఉందని ఆయన పేర్కొన్నారు.

## గోవుల మరణాలను రాజకీయ లబ్ధికోసం వాడుకోవద్దు

>> ఆరోపణలకు ఇక పుల్‌స్టాప్ పెట్టాల్సిందిగా ఆయన కోరారు. శుక్రవారం ఉదయం తిరుపతిలోని కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గోశాల విషయాన్ని రాజకీయలబ్ధికోసం వాడుకో వద్దని, తాను చేతులుజోడించి కోరుతున్నానన్నారు. హైడ్రామాలు సృష్టించి భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించవద్దన్నారు. ఇంతటితో రాద్ధాంతం మానుకోవాలని అన్నారు. న్యాయవ్యవస్థను ధ్వంసం చేసే రీతిన బిజెపి ప్రయత్నం చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. ఆర్ఎస్ఎస్ వ్యక్తులను గవర్నర్‌లుగా నియయమించి ,రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని మండిపడ్డారు. కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్‌లదే పెత్తనంగా మారిందన్నారు. గవర్నర్‌ల నిర్ణయాలపై పలురాష్ట్రాలు సుప్రీంను ఆశ్రయించినట్లు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును ఉపరాష్ట్రపతి ఆక్షేపించడం తగదన్నారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రీఎంబర్స్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ,ప్రభుత్వ తీరును ఆయన తప్పుపట్టారు.



# చత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

### తప్పించుకున్న పలువురు మావోయిస్టులు

### సుకుమా జిల్లాలో 22 మంది మావోయిస్టులు లొంగుబాటు

### భారీగా నగదు, ఆయుధాలు, సామాగ్రి స్వాధీనం

### వీరిపై రూ.40లక్షల రివార్డు

**చర్ల : ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని నారాయణ్ పూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగినట్లు తెలుస్తుంది. ఈ ఎన్ కౌంటర్ లో పలువురు మావోయిస్టులు తప్పించుకున్నట్లు సమాచారం కొహ్కామెటా పోలీస్ స్టేషన్ పరిధిలోని కసోది కుమురాడి అటవి ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోలు తారసపడటంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పు లు జరిగాయి.ఈ ఎదురు కాల్పుల్లో పెద్ద కేడర్ చెందిన మావోలు మృతిచెంది ఉంటారని భద్రతా బలగాలు బావిస్తున్నాయి. పలువురు గాయపడే అవకాశం ఉందని ఎన్ కౌంటర్ ఘటన ప్రాంతంలో భారీమొత్తంలో ఆయుధాలను మందుగుండి సామాగ్రి ఆరు లక్షల రూపాయల నగదును భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఎన్ కౌంటర్ పై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది..

**22 మంది మావోయిస్టుల లొంగుబాటు** చత్తీస్‌గఢ్ లోని సుకుమా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు.లొంగిపోయిన వారిపై 40 లక్షల రివార్డు ఉంది.వీరిలో తొమ్మిది మంది మహిళలు 13 మంది పురుషులు ఉన్నారు.సుకుమా పోలీసులు చేపట్టిన నెల్ నార్ పధకం పట్ల ఆకర్షితులై వీరంతా లొంగిపోయారని ఎస్పీ తెలిపారు.వీరికి ప్రభుత్వం తరుపున ఆర్థికసాయం పునరాసం కల్పిస్తామని ఆయన తెలిపారు.

# మహిళల భద్రతకు ప్రాధాన్యం

>> శిక్షిస్తాం. ఇకపై ఎవరైనా భూ కబ్జా అనాలంటే భయపడాలి. నేరాలు చేసి ,సాక్ష్యాలు తారుమారు చేసి తప్పించుకునే వారికి కాలం చెల్లింది రాత్రి సమయంలో డ్రోన్ పెట్రోలింగ్ చేస్తాము. సీసీ టీవీ కెమెరాలు పెడుతున్నాం.. 26 సైబర్ సెక్యూరిటీ స్టేషన్లు పెడుతున్నం. నేరస్థులను వెంటనే పట్టుకుంటాం. నేను సమైక్యాంధ్రలో ప్రతి రెవెన్యూ డివిజన్ కు పోలీస్ డ్రాగ్స్ ను పెట్టి నేరాలకు అడ్డుకట్ట వేశాను. చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసారు.నేరాలను కప్పిపుచ్చేందుకు ప్రయత్నించారు.సంచలనం కలిగించిన వివేకానంద హత్య ఉదంతం తలుచుకుంటే ఆందోళన కలుగుతుంది. ఆ కేసుకు సంబంధించి 6 మంది సాక్ష్యులు చనిపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉంది. 2019లో వివేకా హత్య జరిగింది. మొదట వివేకా గుండెపోటుతో చనిపోయినట్టు వాట్సాప్ మెసేజ్ వచ్చింది. ఎన్నికల హడావుడిలో నేనూ అదే నిజమనుకున్నాను. నేరస్థులు ఏ విధంగా ట్రాప్ లో వేస్తారో ఇదో ఉదాహరణ. మధ్యాహ్ననికి బాడీ పోస్టుమార్టమ్ చేయాలని ఆయన కూతురు సునీత అడిగారు. ఆవిడ పోస్టుమార్టమ్ అడగకపోతే నిజం సమాధయ్యేది. అప్పటివరకూ గుండెపోటు అని ప్రచారం చేసిన టీవీ చానల్ పోస్టుమార్టమ్ తర్వాత మాట మార్చింది. నారాసుర రక్త చరిత్ర అని నాపై విష ప్రచారం చేశారు. ఇలాంటి అరాచకాలు చేసి కూడా రాజకీయాలు చేశారు. నా 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎక్కడా హత్యా రాజకీయాల మరక అంటకుండా ఉన్నాను. హత్యారాజకీయాలు చేసిన వారికి ప్రజాక్షేత్రంలో శిక్ష పడేలా చేశాను. రాజకీయ ముసుగులో నేరాలు చేసి తప్పించుకుంటానంటే ఈ ప్రభుత్వంలో సాగనివ్వను. ప్రజలకు భద్రతకల్పించడం మన బాధ్యత. నియోజకవర్గాల్లో శాంతిభద్రతల పర్యవేక్షణ ఎమ్మెల్యేల బాధ్యత. పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తాం. ప్రభుత్వం ఉదాసీనంగా ఉంటే పేట్రేగుతారు. ప్రభుత్వం కఠినంగా ఉంటే అందరూ లైన్ లోకి వస్తారు. ప్రేమ పేరుతో అమ్మాయిలను ట్రాప్ చేసేవారి తాట తీస్తాం. గత టీడీపీ ప్రభుత్వంలో గుంటూరు జిల్లా దాచేపల్లిలో చిన్నారిపై అత్యాచారం జరిగింది. 18 టాస్క్ ఫోర్స్ లు నియమించి ప్రభుత్వ యంత్రాంగాన్ని అక్కడ మోహరించాను. ప్రభుత్వం శిక్షిస్తుందనే భయంతో నిందితుడు ఉరేసుకుని చనిపోయాడు. ఆడబిడ్డల జోలికొస్తే చూస్తూ ఊరుకోమని ఆనాడు విజయవాడలో ర్యాలీ నిర్వహించాం. మహిళల రక్షణ కోసమే శక్తి యాప్ తెచ్చాం. ఆడబిడ్డలపై అత్యాచారాలకు ఒడిగడితే అదే వారికి చివరిరోజు. అత్యవసర పరిస్థితులు లేక ఆపదలో చిక్కుకున్నప్పుడు మహిళలు శక్తి యాప్ లో ఫిర్యాదు చేస్తే చాలు...నిమిషాల వ్యవధిలో పోలీసులు వచ్చి రక్షిస్తారు. గత ప్రభుత్వంలో దిశా యాప్ అని ప్రచారం చేశారు. ఏమైంది దిక్కుమాలిన యాప్ గా మిగిలింది. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత పోలీసులదే. మహిళల భద్రత విషయంలో అప్రమత్తంగా లేకపోతే పోలీసులపైనా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**గుడ్ ఫ్రై డే సందర్భంగా సీఎం చంద్రబాబు సందేశం**

గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులకు సీఎం చంద్రబాబు ఎక్స్ ఖాతాలో సందేశం ట్వీట్ చేసారు. శరీరంలోకి మేకులు దించిన సమయంలో కూడా ఆ దేవదూత శాంతినే ప్రబోధించాడు అందుకే ఆయన చూపిన మార్గం అనుసరణీయం క్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ, ఆయన బోధనలు పాటిస్తూ సర్వ మానవ సమానత్వాన్ని, శాంతిని నెలకొల్పేందుకు కృషి చేద్దామని పేర్కొన్నారు.

# ఉచ్చులోపడి చిరుత మృతి

## విచారణకు డిప్యూటీ సిఎం పవన్ ఆదేశం



**విజయవాడ,ఏప్రిల్ 18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉచ్చులోపడి చిరుత బలి కావడంపై విచారణకు ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. అంశాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు.అన్నమయ్య జిల్లా పొన్నూటిపాళెం సమీపంలో ఉచ్చులో చిక్కుకొని చిరుత బలయిన ఘటనపై సమగ్ర విచారణ చేయాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఈ మేరకు పి.సి.సి.ఎఫ్. చలపతిరావుని విచారణ అధికారిగా నియమించారు. పొన్నూటిపాళెం వద్ద ఆడ చిరుత ఉచ్చులోపడిపోయి కొన్ని గంటల పాటు పెనుగులాడి చనిపోవడం, ఆ చిరుత కడుపులో రెండు కూనలు ఉండటం, ఆ కూనలు కూడా గర్భంలో చనిపోయిన విషయాలు పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చాయి. క్షేత్ర స్థాయి నుంచి అందిన ప్రాథమిక సమాచారాన్ని, శాఖాపరంగా ఇచ్చిన సమాచారాన్నిపరిశీలించారు. ఘటనచోటు చేసుకున్న అనం తరం సంబంధిత అధికారులు ఏ విధంగా స్పందించారనేవిషయాన్నీ తెలియచేయాలని ఆదేశించారు. అటవీప్రాంతాల్లోనూ, అటవీ ప్రాం తాన్ని సమీప గ్రామాల్లో జంతువుల కోసం ఉచ్చులు వేసేవేటగాళ్ళు, ఆతరహా నేరాలు చేస్తు న్నవారిపై నిఘా ఉంచాలని ఉప ముఖ్య మంత్రి స్పష్టంచేశారు. పొన్నూటిపాళెం ఘటనపై విచా రణను పర్యవేక్షించాలని అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావుకి దిశానిర్దేశం చేశారు.

### చలించిన ఉప ముఖ్యమంత్రి

# గిరిజనులకు పాదరక్షల పంపిణీ

**డుంబ్రిగుడ, రూరల్,ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉదారత భావాన్ని చాటుకున్నారు. ఈనెల 7న పోతంగి పంచాయతీ పీటీజీ గ్రామం పెదపాడులో ఆయన పర్యటించారు. ఆ గ్రామస్థులతో ముఖాముఖీ కార్యక్రమంతో మమేకమయ్యారు. సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన పాదరక్షలు లేకుండా అక్కడి గిరిజనులు ఉండడంపై చలించి పోయారు. ఆ కార్యక్రమంలో ఘనంగా స్వాగతించి చెప్పులు లేకుండా నేరుగా ఆయనతో పాంగి మిత్తు అనే గిరిజన వృద్ధురాలు పాదరక్షలు లేకుండా నడుస్తూ మమేకమయ్యారు. గిరిజనుల వినతితో గ్రామాభివృద్ధికి అన్ని పరిష్కరిస్తామని హామినిచ్చారు. దీనిలో భాగంగానే ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎన్ఆర్జీఎస్ ఉన్నత యంత్రాంగం నుంచి చిన్నారుల నుంచి పెద్దల వరకు ఎంతమంది ఉన్నారు.

ఎన్ని కుటుంబాలు ఉన్నాయి. వారికి ఏ సైజులో చెప్పులు ఆవరసమో సర్వేను చేయించారు. సర్వేను పూర్తి చేసిన యంత్రాంగం ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి ఆ యన కార్యాలయ సిబ్బందితో గురువారం పాదరక్షలను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.. ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది బోయిపల్లి పవన్తోపాటు బృంద సభ్యులు, స్థానిక సర్పంచి వెంకటరావు, వార్డు సభ్యుడు రామునాయుడు సమక్షంలో పాదరక్షలు పంపిణీ చేశారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉదారతకు ఆ గ్రామ గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. 87 కుటుంబాలు నుంచి 345 మంది గిరిజనులకు పాదరక్షలు పంపిణీ చేశారు. ఏపీఎం దొరబాబు, షీల్డ్ అసిస్టెంట్ శాంతకుమారి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మూడు రోజులపాటు తేలికపాటి వర్షాలు

>> అన్నమయ్య జిల్లాల్లో పిడుగులతో పాటు తేలికపాటి వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. శనివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ,పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులు పడటంతో పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశముందని పేర్కొంది.ఇప్పటికి నంద్యాల జిల్లా గోస్పాడు, రుద్రవరంలో 42.1 డిగ్రీలు, వైఎస్సార్ జిల్లా వేంపల్లెలో 41.5, తిరుపతి జిల్లా మంగనెల్లూరులో 41.4, కర్నూలులో 40.7డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది. 36ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయని వెల్లడించింది.

# యునెస్కో గుర్తింపు

>> ఉన్న ప్రతిభారతీయుడికి ఇది గర్వకారణమైన క్షణం. యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, నాట్యశాస్త్రం చేర్చడం అంటే మన కాలాతీత జ్ఞానం, గొప్ప సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా దక్కిన ఘనమైన గుర్తింపు. గీత, నాట్యశాస్త్రం శతాబ్దాలుగా నాగరికత, చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి" అని ప్రధాని మోదీ అన్నారు.యునెస్కో తన మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో 74 కొత్త డాక్యుమెంటరీ హెరిటేజ్ కలెక్షన్స్ జోడించింది. దీనితో తాజాగా లిఖిత సేకరణల సంఖ్య మొత్తం 570కి చేరుకుంది. నాట్యశాస్త్రం కళా ప్రదర్శనలకు సంబంధించి ఒక ముఖ్యమైన గ్రంథంగా పరిగణిస్తారు.

# మద్యం విక్రయాల్లో కసిరెడ్డే కీలకం

>> మోసం చేసింది తనను కాదని పార్టీని.. ప్రజలనని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. హైదరాబాద్, అమరావతిలో జరిగిన భేటీల్లో.. జరిగిన విషయాలపై ఉన్నతాధికారులు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పానన్నారు. నాటి సీఎం వైఎస్ జగన్ ఓఎస్‌డీ కృష్ణమోహన్ రెడ్డి, ఐఎఎస్ అధికారి ధనుంజయరెడ్డి ఈ సమావేశాలకు వచ్చారా? అని ప్రశ్నించగా.. తనకు గుర్తు ఉన్నంత వరకు వాళ్లెవరూ ఈ సమావేశాలకు రాలేదని తెలిపానన్నారు.

కిక్ బాక్స్ గురించి చర్చించారా? అని ప్రశ్నించగా.. తనకు తెలియదని చెప్పానని పేర్కొన్నారు. అలాగే రాజ్ కసిరెడ్డి వసూలు చేసినవి ఎవరికి వెళ్లాయో కూడా తనకు తెలియదనిఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అరబిందో వద్ద రూ. వంద కోట్లు అప్పుగా ఇప్పించానని.. అందుకు 12 శాతం వడ్డీకి చెల్లింపులు జరిగేలా అప్పు ఇప్పించానని సిట్ అధికారుల ఎదుట చెప్పినట్లు తెలిపారు. ఇక డీకార్ట్, అదాన్ కంపెనీలకు అప్పులు సైతం ఇప్పించానన్నారు. ఒకరికి రూ. 60 కోట్లు, మరొకరికి రూ. 40 కోట్లు ఇచ్చారని చెప్పానన్నారు. ఈ విచారణలో మరోసారి పిలిచినా వస్తానని.. సిట్ అధికారులకు తాను చెప్పానన్నారు. ప్రాంతీయ పార్టీల్లో నెంబర్ 2 స్థానం ఉండదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. పార్టీ అధికారంలో లేని సమయంలో అన్నీ తానే చూసుకున్నానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇక అధికారంలోకి వచ్చాక నెంబర్ 2 అనేది మిధ్యగా భావించానని తెలిపారు.

తనను వెన్నుపోటు దారుడనని వైఎస్ జగన్‌కు చెప్పారని.. దీంతో 2వ స్థానం నుంచి తాను 2 వేల స్థానంకు పడిపోయానని చెప్పారు.రాజ్యసభకు తాను పోటీలోనే లేనన్నారు. ప్రజలు కోరుకుంటే రాజకీయాల్లోకి వస్తానని చెప్పారు. కోటరీ వల్లే తాను వేదన చెంది వైసీపీని వీడానంటూ పార్టీ వీడడానికి గల కారణాన్ని విజయసాయి వివరించారు సిట్ అధికారులు తనను 4 ప్రశ్నలు అడిగారని, తన జవాబులతో సంతృప్తి చెందారని భావిస్తున్నానన్నారు.

రాజ్ కసిరెడ్డిని ప్రశ్నిస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయని వ్యాఖ్యానించారు. రాజ్ కసిరెడ్డి అనే వ్యక్తి తెలివైన క్రిమినల్ అని అన్నారు. ఇక ప్రాంతీయ పార్టీల్లో నెంబర్2 అనేది ఉండదని, కోటరీ తనపై లేనిపోనివి చెప్పి జగన్ మనసు మార్చిందని మరోసారి చెప్పారు.

కోటరీ వేధింపులు తాళలేక అనేక ఇబ్బందులు పడ్డానన్న విజయసాయి రెడ్డి, తన స్థానం నెంబర్2 నుంచి 2000కు పడిపోయిందని వ్యాఖ్యానించారు.



పెదపాడులో గిరిజనులకు చెప్పులు పంపిణీ చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

# విద్యుత్ సంస్థల్లో కీలక పోస్టుల భర్తీ

>> పాటు ఇంకొకరి పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తుంది.వారిలో ఒకరిని ఖరారు చేసే అవకాశం ఉంది. గత ప్రభుత్వంలోని పెద్దలతో అంటకాగిన కొందరు అధికారులు మళ్లీ డైరెక్టర్ పోస్టులను దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అప్పట్లో డైరెక్టర్లుగా పనిచేసి, ఆరోపణలు ఎదుర్కొన్న వారు కూడా ఇందులో ఉండడం గమనార్హం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 14 మంది డైరెక్ట రాజీనామా చేవారు. వారిలో కిందరు బహిరంగంగా ప్రభుత్వ పెద్దలకు అనుకూలంగా పనిచేశారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాంటి వారంతా మళ్లీ దరఖాస్తు చేశారు. మళ్లీ వారిలో కొందరికి అవకాశం కల్పించినా కూటమి ప్రభుత్వ విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. డైరెక్టర్ల పోస్టుల కోసం మొత్తంగా 189 మంది నుంచి దరఖాస్తులు అందాయి. పోటీ తీవ్రంగా ఉండటంతో ఇంటర్వ్యూలు పూర్తిచేసినా తుది జాబితా తయారు చేయడం అధికారులకు ప్రయాస పడాల్సిన పరిస్దితి జెన్‌కో డైరెక్టర్ గా నేగి పేరు వినిపిస్తోంది. ఆయన దక్షిణ రైల్వేలో కీలకమైన పోస్టులో పనిచేయడంతోపాటు సింగరేణి కాలరీస్‌లో ఐదేళ్ల బాధ్యతలు నిర్వర్తించారు. డైరెక్టర్ గా సుజయ్, థర్మల్ డైరెక్టర్‌గా బాబ్జి ఫైనాన్స్ డైరెక్టర్‌గా ఐఆర్ఎస్ అధికారి సీతారామరాజు పేర్లు దాదాపు ఖరారైనట్లు తెలిసింది. డైరెక్టర్ ఎవరనేది తెలియాల్సి ఉంది. ట్రాన్స్‌కోలో డైరెక్టర్ టెక్నికల్‌గా టీవీరావు పేరును ఖరారు చేసే అవకాశం ఉందని సమాచారం. ఎస్‌పీడీసీఎల్‌లో డైరెక్టర్ అయూబ్‌ఖాన్ డైరెక్టర్ లక్ష్మీనర్సయ్య, డైరెక్టర్ గురవయ్య పేర్లు ఖరారయ్యే అవకాశం ఉంది. ఈపీడీసీఎల్‌లో టెక్నికల్ డైరెక్టర్‌గా సూర్యప్రకాష్, ఆపరేషన్స్ డైరెక్టర్‌గా వనజ పేర్లు వినిపిస్తున్నాయి. సీపీడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్‌గా మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్ గా టీవీఎస్ఎన్ మూర్తి పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈయన ఈపీడీసీఎల్ సీజీఎంగా పనిచేస్తున్నారు. చంద్రబాబు తిరిగి వచ్చిన తర్వాత సీఎండీలు, డైరెక్టర్లను ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. పదవుల కోసం కొన్ని నెలల నిరీక్షణకు వచ్చే వారంలో తెరపడే అవకాశం ఉంది. గత వైకాపా ప్రభుత్వం సీఎండీలు, డైరెక్టర్ల నియామకంలో అడ్డగోలుగా వ్యవహరించిందన్న ఆరోపణలు ఉ ఈ కారణంగా విద్యుత్ సంస్థల్లో ఒక రకంగా విధ్వంసమే జిరగింది. నియామకాల్లో సంస్థకు మేలు చేయాలన్న భావజాలం ఉన్నవారికి అవకాశం కల్పిస్తే గతంలో జరిగిన నష్టాన్ని కొంతమేర భర్తీ చేయడం సాధ్యమవుతుంది. డిస్కంలలో చేపట్టే అభివృద్ధి పనుల్లో లొసుగులు కొందరు ఇంజినీర్లకు తెలిసినంతగా మరెవరికీ తెలవదు. మూడు డిస్కంల సీఎండీలుగా విద్యుత్ ఇంజినీర్లు పనిచేసిన సమయంలో అభివృద్ధి పనుల మాటున రూ.వేల కోట్ల అక్రమాలు జరిగాయన్న ఆరోపణలున్నాయి. సీఎండీలుగా ఇంజినీర్లకు బదులు ఐఎఎస్ అధికారులున్న చోట్ల మాత్రం పరిస్థితి కొంత అదుపులో ఉంది. దీంతో సీఎండీలుగా ఐఎఎస్‌లను నియమిస్తే మేలన్న అభిప్రాయాన్ని విద్యుత్తు సిబ్బంది వ్యక్తం చేస్తుందిజ గత ప్రభుత్వంలో మూడు డిస్కంలకూ విద్యుత్ ఇంజనీర్లనే సీఎండీలుగా నియమించింది. ఎస్‌పీడీసీఎల్ సీఎండీగా తొలుత కర్నూలు జిల్లాకు చెందిన పుల్లారెడ్డి పేరు వినిపించింది. మారిన సమీకరణాల దృష్ట్యా ఆయన్ను సీపీడీసీఎల్ సీఎండీగా నియమించాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉందని విశ్వసనీయ సమాచారం. ఎస్‌పీడీసీఎల్ సీఎండీగా కూడా ఇంజినీర్‌నే నియమించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

## బీసీఐ కోఛైర్మన్ వై.ఆర్.సదాశివారెడ్డి పై దాడి

### దాడిని ఖండించిన ఆలూరు రామిరెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 18,ప్రభాతవార్త బ్యూరో:** బెంగళూరులోని తన చేంబర్‌లో బీసీఐ కో ఛైర్మన్ వై .ఆర్.సదాశివరెడ్డి శుక్రవారం కేసులను అధ్యయనం చేస్తూ విధి నిర్వహణలో ఉన్న సమయంలో ఒక కక్షిదారుడు చేంబర్‌లోకి ప్రవేశించి రాడ్లతోదాడి చేసిన ఘటన తీవ్రంగా కలచివేసింది అని,ఈ క్రూరమైన చర్య అని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ వైస్ ఛైర్మన్ ఆలూరు రామిరెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు. దేశంలో న్యాయవాదుల అత్యున్నత స్టాట్యుటరీ సంస్థ అయిన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు కోఛైర్మన్‌గా ఉన్న ఒక సీనియర్ అడ్వకేట్‌పై ఇలాంటి ఘటన చోటుచేసుకుంటే, సాధారణ న్యాయ వాదుల భద్రతపై ఎంతటి ప్రమాదం ఉందోస్పష్టంగా తెలుస్తోంది అన్నారు .ఇది ప్రజాస్వామ్యంపై ఒక సవాల్‌గా భావించాలి అని అభిప్రాయపడ్డారు.

## యాప్‌లను అణచివేస్తాం

>> సినీ తారాలు ప్రచారంతో నిర్వహించే బెట్టింగ్ యాప్‌ల వల్ల యువత జీవితాలు నాశనం అవుతున్నాయంటూ పౌరులు పెట్టిన పోస్ట్ పై మంత్రి లోకేశ్ స్పందించారు.

## వారం - వర్జ్యం

తేది : 19-04-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.షష్ఠి సా.6.18
మూల ఉ.10.18
వర్జ్యం రా.8.29-రా.10.11
దు.తె.5.50-ఉ.7.28
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృషభం:** మిత్రుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మిథునం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఋణ వత్తిడులు తొలుగుతాయి. వస్తులాభం.

**సింహం:** కుటుంబ సమస్యలు పరిష్కారించుకుంటారు. ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**కన్య :** వ్యాపారాలలో మార్పులు వుంటాయి. ఉద్యోగులకు స్థాన మార్పులు వుంటాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**తుల :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. ప్రయాణాలు లాభిస్తాయి.

**వృశ్చికం:** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత గందరగోళం కలిగిస్తుంది. వివాదాలకు దూరంగా వుండండి.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** ప్రయాణాలు లాభిస్తాయి. సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తు వస్త్రాలు కొనుగోలు.

**మీనం :** చేపట్టిన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. బంధువుల నుండి శుభవార్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు
fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
19-4-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 77 పేజీలు: 12 వెల: 6.50

రష్యాకు ఆయుధాలు.. జెలెన్స్కీ ఆరోపణలు అవాస్తవం

టెస్లా అధినేత మస్క్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ

9లో



## భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు

**ప్రతి భారతీయుడికి ఇది గర్వకారణమైన క్షణం: ప్రధాని నరేంద్ర మోడీ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్18:** యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు తార్కాణంగా పిలిచే పవిత్ర గ్రంథం భగవద్గీత, భరతముని రచించిన నాట్యశాస్త్రాలకు చోటు దక్కింది. భారతదేశ సంస్కృతి, చారిత్రక, తాత్విక వారసత్వానికి ప్రతీకలుగా గుర్తిస్తూ యునెస్కో ఈ గౌరవాన్ని కల్పించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఈ ఘనతపై ప్రధానిమోడీ సంతోషం వ్యక్తంచేస్తూ ఎక్స్‌లో ఇలా ట్వీట్ చేశారు."ప్రపంచవ్యాప్తంగా >>2

# మహిళల భద్రతకు ప్రాధాన్యం

## వారి రక్షణ కోసమే 'శక్తియాప్'

## పేదల భూములకు రక్షణ

## అవగాహనకు ముమ్మర చర్యలు: సీఎం చంద్రబాబు



**విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం స్త్రీల రక్షణ,భద్రత కోసం తీసుకున్న చర్యలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాలని సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా అధికారులను ఆదేశించారు. మహిళల రక్షణకోసమే శక్తియాప్ తెచ్చామని చెప్పారు. పేదల భూములు కాపాడతామన్నారు.ల్యాండ్ గ్రాబింగ్ నిషేధం కింద కొత్త చట్టం తీసుకొస్తున్నామని వెల్లడించారు. వీటిని ప్రజలకు దగ్గరకు తీసుకుని వెళ్ళేందుకు అవగాహన చర్యలు ముమ్మరం చేయాలన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రజలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితులు తలెత్తాయని, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకుండాపోయిందని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై శాసనసభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజలు భయం లేకుండా సంతోషంగా ఉండాలంటే లా అండ్ ఆర్డర్ చాలా ముఖ్యమని అన్నారు. గత పాలకుల అలస్వతం వల్ల రాష్ట్రంలో డ్రగ్స్ , గంజాయి వాడకం విపరీతంగా పెరిగింది. బాధ్యతకలిగిన ప్రతిపక్షంగా దీనిపై తెలుగుదేశం పార్టీ ఆందోళన చేస్తే తిరిగి మా కార్యలయంపైనే దాడులు చేశారు. ఏ రాజకీయ పార్టీకైనా పార్టీ కార్యాలయమంటే దేవాలయం. గతంలో ఎక్కడా పార్టీ ఆఫీస్ లపై దాడులు జరిగిన ఘటనలు నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో నేను చూడలేదు. రాజకీయ కక్షసాధింపులకు నేను దూరంగా ఉంటాను. గత పాలకులు కనీసం గంజాయి, డ్రగ్స్ పై సమీక్ష చేయలేదు. అసెంబ్లీలో చర్చించిన పాపాన పోలేదు. మత్తు పదార్థాలకు అల వాటు పడిన వారిలో మార్పు అంత తేలిగ్గా రాదు. వ్యవస్థీకృతంగా మారిన గంజాయిసాగు, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చాం. స్వార్థం కోసం గంజాయి పండించి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడకూడదు. ఎట్టి పరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో గంజాయి పండించేందుకు వీల్లేదు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగిస్తున్నాం. ఎక్కడికక్కడ ఏజెన్సీలను పెట్టి రాష్ట్ర సరిహద్దుల్లోకి కూడా డ్రగ్స్ రానివ్వము. గంజాయి సాగు చేసే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తాం.తమ పిల్లలు ఎలా ఉంటున్నారో తల్లి దండ్రులు కూడా నిరంతరం పర్యవేక్షణ చేయాలి. గత పాలకులు రాజకీయ లబ్ధి కోసం ఎంతకైనా దిగజారారు. సోషల్ మీడియా ముసుగులో రోత పుట్టించే రాతలు రాశారు. మహిళలపై వ్యక్తిగత దూషణలు చేశారు. ఆడబిడ్డలు తలెత్తుకుని తిరగలేని విధంగా పోస్టులు పెట్టారు. అసెంబ్లీ లోపల, బయటా బూతులతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. వాటన్నింటికీ చెక్ పెట్టాం. అసెంబ్లీలో బూతులకు తావులేదు. అర్థవంతమైన చర్చ జరుగుతోంది. మరోవైపు తీవ్రవాదం అరికట్టాలి. మత సామరస్యం పెంచాలి. ముఠానాయకులు, రౌడీ అనే మాట వినపడకూడదని నేను గతంలో కూడా మెసేజ్ ఇచ్చి ఆచరణలో చేసి చూపిం చాను.గత పాలకులు చేసిన భూ మాఫియా అంతా ఇంతాకాదు. 22ఏ ఉపయోగించి భూ దందాలు చేశారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రభుత్వ, పేదల, ఫారెస్ట్ భూములు కొట్టేశారు. అందుకే కొత్తచట్టం తెస్తున్నాం. భూకబ్జాలకు పాల్పడితే కొత్తచట్టం ద్వారా కఠినంగా >>2

# బెట్టింగ్ యాప్‌లను అణచివేస్తాం

## మంత్రి లోకేష్



**విజయవాడ, ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** బెట్టింగ్ యాప్‌లపై తమ ప్రభుత్వ కఠినంగా వ్యవహరిస్తుందని ఏపీ మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.ఏ రాష్ట్రంలోని రీతిలో దేశానికే ఉదాహరణగా నిలిచే సమగ్ర బెట్టింగ్ వ్యతిరేక విధానంపై కృషి చేస్తున్నామని తెలిపారు.బెట్టింగ్ యాప్‌లపై ఒక యూట్యూబర్ "ఎక్స్"లో పెట్టిన పోస్టులపై మంత్రి లోకేశ్ స్పందించారు. ఆమేరకు ఆయన 'ఎక్స్' వేదికగానే లోకేశ్ బదులిచ్చారు. ఇటువంటి బెట్టింగ్ యాప్ పేరుపొందిన సినితారలు, ఇతర ప్రముఖులు ప్రమోటర్స్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు.ఈపో నిరంతర అవగాహన, బెట్టింగ్ యాప్‌లపై కఠిన శిక్షలు బెట్టింగ్ యాప్ ల నియంత్రణకు దీర్ఘకాలిక పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ ముప్పును అంతం చేయడానికి అన్ని చట్టపరమైన మార్గాలను అన్వేషిస్తామని తెలిపారు. బెట్టింగ్ యాప్‌లు జీవితాలను నాశనం చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. జూదానికి బానిసైన యువత నిరాశలోకి నెట్టబడిన వందలాది హృదయ విదారక ఘటనలు వింటున్నానని, ఇది ఆపుతామని స్పష్టం చేసారు. >>2

# విద్యుత్ సంస్థల్లో కీలక పోస్టుల భర్తీ

## ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ సంస్థల్లో పోస్టుల భర్తీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు వెల్లడించారు.ఆయా సమీక్షా సమావేశాలల్లో సీఎం చంద్రబాబు ప్రస్తావించిన అంశాలు,.సమాచారం మేరకు విద్యుత్తుసంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులతో పాటు ఇతర పోస్టులు భర్తీ చేస్తారు. రెండు డిస్కంల సీఎండీలతోపాటు ట్రాన్స్‌తో, జెన్‌కో, మూడు డిస్కంలలో డైరెక్టర్లను అధికారులు నియమించనున్నామన్నారు. ఇందుకు సంబంధించి ఇంధనశాఖ ఉన్నతాధికారులకు సమగ్ర నివేదిక పంపించాలని ఆదేశించినట్లు తెలిపారు. మూడు డిస్కంల్లో ఒక్కో పోస్టుకు ఇద్దరు ముగ్గురి పేర్లను ఖరారు చేశారు. అందులో ఎవరికి తుది జాబితాలో చోటు కల్పించాలనే దానిపైతీసుకోవాల్సి నిర్ణయం ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు.ఈ అంశంపై సీఎం చంద్రబాబునాయుడు యూరప్ పర్యటనకు వెళ్లే ముందు తుది జాబితాపై ఉన్నతా ధికారులతో చర్చించనట్లు ఇంధన శాఖ వర్గాల సమాచారం. పస్తుత సీఎండీగా సంతోషరావు వ్యవహరిస్తున్నారు. ఆయన పదవీకాలం ఈ నెల 20తో ముగియనుంది. మరో డిస్కంకు సీఎండీగా నియమించేందుకు తీవ్ర ఒత్తిడి వస్తోంది. అయినా కొత్తవారికి అవకాశం కల్పించాలని ఆలోచనలో ఉన్నారు.ఇందుకుగాను మూడు పేర్లను పరిశీలిస్తున్నారు. అందులో ముగ్గురూ ఇంజినీర్లే ఉన్నట్లు తెలిసింది. గతంలో సీఎండీగా పనిచేసిన హెచ్‌వై దొర, ఈపీడీసీఎల్‌లో డైరెక్టర్‌గా పనిచేసిన శ్రీనివాసమూర్తి తో >>2

# మూడు రోజులపాటు తేలికపాటి వర్షాలు

**విజయవాడ,ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వాతావరణ అనిశ్చితి ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు,వర్షాలతో భిన్న వాతావరణం నెలకొంది. పగటి పూట భానుడు నెత్తిన నిప్పుల కుంపటిని తలపిస్తున్నాడు. ఈ వేసవి చాలా హాట్ అన్న అంచనాలు నిజంచేస్తూ ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మరో వైపు సాయంత్రం కాగానే వాతావరణం చల్లబడిపోతోంది. హోరుగాలితో మొదలై చిటపట చినుకులు కురుస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, పిడుగులతో వర్షాలు పడుతున్నాయి. రాబోయే 3 రోజుల్లో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ విభాగం తెలిపింది. శుక్రవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, శ్రీ సత్యసాయి, వైఎస్సార్, >>2

# సమసిపోని గోవుల మృత్యుఘోష

## పొంతనలేని వ్యాఖ్యలతో అన్నీ అనుమానాలే!?

**తిరుపతి,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలోని ఎస్వీగోశాలలో 191గోవులు మృత్యువాతపడిన ఉదంతంలో రాజకీయ రగడ సమసిపోలేదు. గురువారం అటు కూటమి ప్రజాప్రతినిదులు, ఇటు వైసిపి నేత సవాల్,ప్రతిసవాళ్లతో తిరుపతి ఉద్రిక్తంగా మారింది. పెద్దసంఖ్యలో గోవుల మరణాలకు కారణాలను మాత్రం టిటిడి పెద్దలు, గోశాల అధికారులు బహిర్గతం చేయలేని పరిస్థితి కనిపిస్తోంది. గోశాలలో ఉన్న గోవుల సంరక్షణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని, నాణ్యమైన దాణా,అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని టిటిడి అధికారులు వెల్లడించిన విషయాలు. అయితే ఒకే ఏడాదిలో 191 గోవులు మృతిచెందిన ఉదంతం వైసిపినేత, టిటిడి ట్రస్ట్‌బోర్డు మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడించే వరకు అటు టిటిడి పాలకమండలిగానీ ఇటు టిటిడి అధికారులు గానీ ఎందుకు పట్టించుకోలేదనేది ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు, గోసంరక్షకుల నుండి వ్యక్తమవుతున్న విమర్శలు. ప్రతినెలా పెద్దసంఖ్యలో గోశాలలోని గోవులు మరణిస్తే ఈ విషయాలను వెల్లడించడంచేయాలిగానీ బయటకు రానీయకుండా వాటిని ఏం చేస్తున్నారనే అనుమానాలు ఇప్పుడు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఈ గోవుల కళేబరాలను రెస్టారెంట్లకు పంపుతున్నారా?అనే సందేహాలను బిజెపి సీనియర్‌నేత, మాజీ కేంద్రమంత్రి సుబ్రమణ్యస్వామి సంచలన ఆరోపణలు చేయడం అందరినీ ఆలోచనచేసేదిశగా తీసుకెళుతోంది. గోవుల మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని, దీనికోసం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని సామాజిక మాధ్యంలో వెల్లడించడం మరింత చర్చ,రచ్చకు దారితీస్తోంది. వయోభారం, వ్యాదుల కారణంగా గోవులు చనిపోతుండటం సహజమరణాలుగానే టిటిడి పాలక మండలి, టిటిడి అధికారులు మీడియాకు వెల్లడించడం కూడా బాధ్యతారాహిత్యమేనని విమర్శలు ఉన్నాయి. గోశాలలో వ్యాధుల బారిన పడినగోవులకు సరైన వైద్యం అందించలేక ,సరైన సంరక్షణ లేకపోవడం వల్ల గోవులకు ఈ పరిస్థితి దాపురించిందని ఆయన పేర్కొనడం దారుణంగా మారింది. మరీ ఈ పరిస్థితుల్లో ఇప్పటికే తిరుపతి గోశాలలో గత ఏడాది 2024 ఏప్రిల్‌లో అప్పటికే వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉం డటం, టిటిడి ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్‌గా కరుణాకర్‌రెడ్డి నేతృత్వం వహిస్తున్నాడు. ఆ సమయంలోనే 2024 ఏప్రిల్ నెలలో 17 గోవులు, మేనెలలో 18గోవులు, జూన్ నెలలో 13గోవులు మృత్యువాత పడ్డాయి. 2024 జూన్‌లో రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. 2024 జులైలో 18గోవులు, ఆగస్టులో 15, సెప్టెంబర్‌లో >>2




## గోవుల మరణాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవద్దు

## తిరుపతిలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**తిరుపతి,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచవ్యాప్తంగా టిటిడిపై ప్రజలు ఎంతో విశ్వాసంగా ఉన్నారని, అటువంటి చోట రాజకీయాలు తగదని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె,నారాయణ హితవు చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసి లబ్దిపొందేలా వివిధ రాజకీయపార్టీల నేతలు పరస్పర >>2

# మద్యం విక్రయాల్లో కసిరెడ్డే కీలకం

## సిట్ విచారణకు హాజరైన మాజీ ఎంపి విజయసాయి రెడ్డి



**విజయవాడ, ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం విక్రయాల్లో తాను ఎప్పుడు జోక్యం చేసుకోలేదని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. అప్పటి మద్యం విక్రయాల్లో కర్మ, కర్త, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి అని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఏపీ లిక్కర్ స్కామ్ వ్యవహారంపై విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సిట్ విచారణకు విజయసాయిరెడ్డి హాజరయ్యారు. అనంతరం విజయసాయిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ రాజ్ కసిరెడ్డి మూడు కంపెనీలు ఏర్పాటు చేసి కొత్త మద్యం బ్రాండ్‌లను తయారు చేసి విక్రయించిన సంగతి తనకు తెలియదన్నారు. అందులో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి పాత్ర గురించి సైతం తనకు తెలియదని సిట్ అధికారులకు స్పష్టం చేశానన్నారు. తనను అడిగిన ప్రశ్నలన్నింటికి రాజ్ కసిరెడ్డి మాత్రమే సమాధానం చెప్పగలరని ఈ సందర్భంగా సిట్ అధికారుల ఎదుట చెప్పినట్లు విజయసాయిరెడ్డి వివరించారు. ఇక మూడు కంపెనీలను రాజ్ కసిరెడ్డి లీజుకు తీసుకున్నారా? అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో తాను పైవిధంగా సమాధాన మిచ్చానన్నారు. ఇక రాజ్ కసిరెడ్డి >>2

# జెఇఇ మెయిన్ సెషన్-2 ఫైనల్ కీ విడుదల

# నేడు ఫలితాలు విడుదల

## ప్రకటించిన ఎన్‌టిఏ

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** దేశంలోని ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బిటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (జేఈఈ) మెయిన్స్-2కి సంబంధించిన ఫైనల్ కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన ఫైనల్ కీని ఎన్‌టిఏ శుక్రవారం మధ్యాహ్నం విడుదల చేసింది. మొదట జేఈఈ మెయిన్ రెండో విడత ఫైనల్ కీని గురువారమే విడుదల చేస్తామని ప్రకటించిన ఎన్‌టిఏ సాయంత్రం ఫైనల్ కీని అప్‌లోడ్ చేసింది. గురువారం సాయంత్రం జేఈఈ మెయిన్స్ ఫైనల్ కీని విడుదల చేసిన ఎన్‌టిఏ కొద్దిసేపటికే దానిని అధికారిక వెబ్‌సైట్ నుంచి తొలగించింది.దీంతో ఫలితాల కోసం ఎదురు చూసిన అభ్యర్థులు >>2

## మద్యం కుంభకోణం కేసులో

# నేడు విచారణకు రావాలని ఎంపి మిథున్‌రెడ్డికి సిట్ నోటీసులు



**విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసుల్లో ఈ నెల19న విచారణకు హాజరు కావాలని ఏంపీ మిథున్‌రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది.ఈ కేసులో శుక్రవారం రావలసిన మిథున్‌రెడ్డి సిట్ నోటీసుపై హైకోర్టును ఆశ్రయించారు. తన విచారణను ఆడియో వీడియో రికార్డింగ్ చేయాలని కోరారు. ఇందుకు కోర్టు నిరాకరించడంతో ఆయన సిట్ ముందు హాజరు కావడం తప్పని సరిగా మారింది.అయితే విచారణ సందర్భంలో మిథున్‌రెడ్డితో ఇద్దరు న్యాయవాదు లను వెళ్ళడాని హైకోర్టు అనుమతినిచ్చింది. అయితే వీరిలో ఒక్కరికి మాత్రమే విచారణ గమనించే అవకాశం కల్పించింది. దీంతో మిథున్ సిట్ 19న విచారణ అవసరమయ్యే దిశలో సిద్ధమవుతున్నట్లు సమాచారం.ఈ కేసులో కీలకం నిందితుడు కసిరెడ్డి రాజ్‌రెడ్డి తండ్రి ఉపేందర్‌రెడ్డి సిట్ శుక్రవారం విచారించింది.ఈ సందర్భంలో రాజ్ ఎక్కడకు వెళ్తానని ఇంట్లో చెప్పి వెళ్లారు.. ఎక్కడ ఉండే అవకాశం ఉంది.. ఎక్కువగా ఎక్క డకు వెళ్తుంటారు . ఎవరితో బాగా దగ్గరగా ఉం టారు.. వంటి ప్రశ్నలను సిట్ అధికారులు సం ధించారు. అన్నిటికీ తనకేమీ తెలియదనే సమా ధానం ఇచ్చినట్లు తెలిసింది. దరిమిలా శుక్రవారం మరోమారు విచారణకు రావాలని సిట్ అధికారులు సూచించడంతో విజయవాడలోనే ఉంటా నంటూ తాను బస చేసే హోటల్ వివరాలు చెప్పి వెళ్లినట్లు సమాచారం.




## కర్ణాటకలో రోడ్డు ప్రమాదం

# నలుగురు హిందూపురం వాసులు దుర్మరణం

**హిందూపురంటౌన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రం యార్గీర్ జిల్లా షాహాపూర్ వద్ద శుక్రవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో హిందూపురం, పరిసర ప్రాంతాలకు చెందిన నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు పరిగి మండలం సిగిపల్లి గ్రామానికి చెందిన మురళి 40, హిందూపురం రూరల్ కెంచనపల్లి గ్రామానికి చెందిన నాగరాజు 35, సోము, నాగభూషణ్ లుగా గుర్తించారు. స్వగ్రామం నుండి కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు లో గొర్రెల సంతలో గొర్రెలు కొనుగోలు చేసేందుకు వెళుతుండగా మార్గమధ్యంలో షాహాపూర్ వద్ద బొలెరో వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మరణించాగ మరికొందరికి గాయాలయ్యాయి. వాహనం డ్రైవర్ ఆనంద్ గాయాలతో బయటపడ్డాడు. పోలీసులు అతన్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు వ్యక్తులు బొలెరో వాహనంలో ఇరుక్కుపోగా పోలీసులు అక్కడికి చేరుకుని వారిని వెలికితీశారు. ఘటనపై కర్ణాటక రాష్ట్రంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు మరణించడంతో ఆయా గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతులు కుటుంబాలు కన్నీరుమున్నీరుగా వీలపిస్తున్నారు.

వార్త

మాట ఇవ్వటానికి తొందరపడొద్దు. ఇచ్చిన మాట నెరవేర్చడానికి వెనుకాడవద్దు.

-లియో టాల్‌స్టాయ్

# అమలు చేయలేని చట్టాలెందుకు?

రోజా మొక్కకు ముళ్లు, మొగ్గలుంటాయి. ముల్లు గుచ్చుకున్నప్పుడు నొప్పి కలుగుతుంది. మొగ్గలు లభ్యమైనప్పుడు ముఖం వికసిస్తుంది. ఈ వికార వికాసాలు ఆయా వ్యక్తుల మనోభావాలపై ఆధారపడి ఉంటాయి. ప్రభుత్వం చేసే చట్టాలు కొందరికి బాధ కలిగించవచ్చు. మరికొందరికి ఎంతో ఊరట కలిగించవచ్చు. పాలకులు ఇలాంటి విషయాల్లో సమగ్ర అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి ఉపయోగం, మరెవరికి నష్టం, నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి, అమలులో సాధక బాధకాలు, సాధ్యాసాధ్యాలు, అసలు ఆ చట్టం అమలు చేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం సమగ్ర అధ్యయనం అనంతరం విడుదల చేశారా? అనే విషయంలో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. మద్యపానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న రెండు భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే మరొకటి పిశాచం. ఇందులో మరో వాదనకు తావులేదు. మద్యపానాన్ని పెంచి పోషిస్తూ ఆదాయ వనరులుగా మల్చుకుంటున్న పాలకులు ధూమపానం విషయంలో చట్టం చేయడం కొంతలో కొంత మేలని చెప్పొచ్చు. ఊపిరితిత్తుల కేన్సర్ లాంటి మరెన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువని, ఎందరో వైద్యనిపుణుల అధ్యయనంలో తేలింది. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నారు. భారతదేశానికి సంబంధించి దాదాపు ఇరవై కోట్ల మంది పొగాకుకు అలవాటుపడుతున్నారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రకరకాల రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. సిగరెట్ పొగలో దాదాపు నాలుగువేల ఎనిమిది వందలకుపైగా ప్రమాదకర విషవాయువులున్నాయని గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణమవుతున్నాయి. ఈ పొగను పారద్రోలేందుకు కేంద్ర ప్రభుత్వం దశాబ్దాల క్రితమే ప్రయత్నాలు ఆరంభించింది. అందుకు అభినందించాల్సిందే. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న కుటుంబాల గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. గతంలో బీడీల కట్టల మీద భయం కొల్పే పుర్రెబొమ్మ, శవం బొమ్మ ముద్రించాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో లక్షలాది మంది బీడీ కార్మికుల నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమైంది. జీవనోపాధి కోల్పోతున్నామని ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది వాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాది గిరిజన కుటుంబాలకు బీడీఆకు సేకరణ ప్రధాన ఆదాయవనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా పొగాకు వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకమనిస్తున్నది. దీంతో వారంతా సంఘటితమై ఎదురు తిరగడం రాజకీయ ఒత్తిడిలు తోడుకావడంతో ఆనాడే విరమించుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. మళ్లీ 2003లో బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధించే చట్టం తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం పేర్కొన్న బహిరంగ ప్రదేశాల్లో రోడ్లు లేకపోవడం పెద్ద లోపంగా కొట్టొచ్చినట్టు కనపడింది. అంతేకాదు ఈ చట్టం అమలు చేసేందుకు అవసరమైన యంత్రాంగం కూడా లేదు. అసలు వ్యవస్థే లేదని చెప్పొచ్చు. అంతా అయోమయ పరిస్థితి. ఇక పొగాకు ఉత్పత్తులపై లక్షలాది కుటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు నలభైవేల కోట్ల రూపాయలకుపైగా పొగాకు వ్యాపారం జరుగుతుందనిఅంచనా. లక్షలాది మంది రైతులు పొగాకు సాగుపై ఆధారపడి ఉన్నారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కూడా ఇప్పటికీ గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరి, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో పొగాకు పండిస్తున్నారు. ప్రభుత్వమే ప్రోత్సాహకాలు ఇచ్చి మరీపొగాకు పంటలను రైతులతో సాగు చేయించి అలవాటు చేశారు. రైతులతోపాటు మరెంతో మంది రైతు కూలీలు దీనిపై ఆధారపడి ఉన్నారు. ఆ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వారికి ముందుగా ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసిచేతులు దులుపుకుంటేప్రయోజనం ఉండదు. అంతేకాదు పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై వివిధ పన్నుల రూపంలో వేలాది కోట్ల రూపాయలు యేటా వసూలు చేసుకుంటున్నారు. ఈ ఉత్పత్తులను అమ్ముకునేందుకు లైసెన్సులు ఇస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ అమ్ముతున్నారు. దేవాలయాల ముందు పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాల సమీపంలో ఒక చోటేమిటి మంచినీళ్ల దొరకని ప్రదేశాలు ఉన్నాయేమో కానీ సిగరెట్లు, బీడీలు దొరకని గ్రామాలు, ప్రదేశాలు లేవు. ఆదాయం కోసమే ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చి ప్రోత్సహిస్తూ, మరొకపక్క నిషేధిస్తామని ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వానికే చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను, వినియోగాన్ని భూటాన్ దేశంలో లాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది. ధూమపానానికి కొంత వరకైనా ఫుల్‌స్టాప్ పెట్టించినవారవుతారు.

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.



రామకృష్ణ పరమహంస

న్యాయం గెలవడానికి ఒక్క కారణం చాలు. అన్యాయం నిలవడానికి సవాలక్ష సాకులు కావాలి.



ఆల్బర్ట్‌కామూ

## ప్రజావాక్కు



### ఒకే నిష్పత్తిలో ఉపాధ్యాయులను నియమించాలి

ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రప్రభుత్వం ఉన్నతపాఠశాలల్లో ప్రాథమిక తరగతులకు, మిగిలిన ఫౌండేషన్, బేసిక్ ప్రైమరీ స్కూళ్ల టీచర్ పీపుల్ రేషియోలో తేడాలు ఉండే విధంగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను కేటాయిస్తున్నది. అన్నిరకాల స్కూల్స్‌లో ప్రాథమిక తరగతులు బోధించే ఎస్జీటీ పోస్టులు కేటాయించడంలో వ్యత్యాసాలు తగదు. ఈ విధానం అనుసరించడం వల్ల ఫౌండేషన్ స్కూల్స్ బేసిక్ ప్రైమరీ స్కూల్స్ పూర్తిగా నిర్వీర్యమయ్యే అవకాశంఉంది. కాబట్టి ప్రభుత్వం ప్రాథమిక తరగతులు ఉన్న అన్నీ స్కూల్స్‌లో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ఒకే విధంగా ఉండేలా చూడాలి. బేసిక్ ప్రైమరీ స్కూల్స్‌లో 20 మంది వరకు ఒక ఎస్జీటీ, 21 నుంచి 60వరకు 2ఎస్జీటీలు, 60నుంచి 90 వరకు 3ఎస్జీటీలు ప్రభుత్వం కేటాయిస్తున్నది. ఇదే ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి విధానాన్ని బేసిక్ ప్రైమరీ స్కూల్ ఫౌండేషన్ స్కూల్స్‌కు కూడా వర్తింపజేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

### ఆదేశిక సూత్రాలు పాటించని ప్రభుత్వాలు

సాధారణంగా ఆదేశిక సూత్రాలు అనేవిప్రభుత్వం ఎలా నడవాలి అని తెలియజేస్తాయి.మరి ఆదేశికాలబాటలో ప్రభుత్వాలు నడుస్తున్నాయా అంటే లేదనే సమాధానమే వస్తుంది. ఒక గవర్నర్ వ్యవస్థని తీసుకోండి ఇప్పటి గవర్నర్లు సర్వాంతర్యామి అనుకుంటున్నారు. కేరళ తమిళనాడు ఉదంతాలు వాటికేఉదాహరణలు.దేశంలో ఎన్నడూ లేనివిధంగా సుప్రీంకోర్టు బిల్లులను పాస్ చేయడం గవర్నర్ వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం.గవర్నర్ కేంద్రప్రభుత్వం అధికారంలోఉన్న రాష్ట్రాలలో ఒకలాగా విపక్షపార్టీలు అధికారంలో ఉన్నరాష్ట్రాలలో మరొకలా చేయడం పరిపాటిగా మారింది.

-భారత అవినాష్, జనగామ

### శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయాలి

విద్యార్థులకు వేసవి సెలవులు అనగానే సంతోషం. ఈ సెలవులలో ఉష్ణోగ్రతల తాకిడికి,వడగాలులు వంటి వాటి నుండి వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడానికి ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా విజ్ఞానానికి సంబంధించిన వినోదానికి సృజనాత్మకతకు, సంస్కృతిక కార్యక్రమాలు, ఆటలుపాటలు డ్రాయింగ్‌వంటి సబ్జెక్టులను కొంత జ్ఞానం సంపాదించడానికి గాను ప్రత్యేక క్లాసులు అవసరం.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### అవినీతిపై చర్యలేవి?

టిటిడి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలలో గత ప్రభుత్వఅయిదు సంవత్సరాల పాలనలో పూర్తిగా అవినీతి జరిగిందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ప్రకటించారు. దేవస్థానం ఛైర్మన్,పాలకవర్గ సభ్యులు కూడా గతపాలనలో అంతా అవినీతి, దోపిడీ జరిగినట్లు పలు ఆరోపణలుచేస్తున్నారు. అలాగే,గతంలో దేవస్థానానికి చెందిన పింక్ డైమండ్ దొంగిలించారని అసత్య ఆరోపణలు చేశారు. కల్తీ నెయ్యి వ్యవహారం పై కూడా గత ప్రభుత్వ పాలనలోని పాలకవర్గాల ప్రమేయంపై కూడా ఆరోపణలు వెల్లువెత్తాయి.ఇలా ఆరోపణలు, పత్రికా ప్రకటనలతో ఎటువంటి ప్రయోజనం లేదు. బాధ్యులను గుర్తించి చట్టపరమైనచర్యలనువేగవంతం చేస్తేనే భక్తుల మనోభావాలకు న్యాయం చేకూరుతుంది. ఇప్పటికే నమోదు చేసిన కేసుల పురోగతిపై దేవస్థానం ఒక శ్వేతపత్రం విడుదల చేస్తే దేవస్థానం పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయి.

-జి. రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### సాంక్షన్ పోస్టులకు సబ్జెక్టులు పెట్టండి

గురుకుల విద్యాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాలా కృషి చేస్తుంది. గురుకులాలలో టీచింగ్ స్టాప్ టీచర్స్ లెక్చరర్స్ పోస్టులు సాంక్షన్ అయ్యి టీచింగ్ స్టాఫ్ ఉన్నచోట తప్పనిసరిగా సంబంధిత సబ్జెక్టులను వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభించాలి.పేదవిద్యార్థులు చదువుకునే అవకాశంఉంటుంది. గురుకుల జూనియర్ కళాశాలలో గత సంవత్సరం పోస్టులను భర్తీ చేయడం జరిగింది. తగిన సబ్జెక్టులను కూడా ప్రవేశపెట్టాలి. పేద విద్యార్థులకు ఉన్నత విద్యలను అభ్యసించడానికి కృషి చేయాలి. పేద విద్యార్థుల విజ్ఞాన అభివృద్ధికి కృషిచేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### అభివృద్ధి అంటే ఇదేనా?

అభివృద్ధి చెందుతున్న దేశంలో పరిశ్రమలు, వాహనాలు ఎక్కువ కావడంతో గాలి,నీరు కలుషితమై ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ కలుషితమైన గాలిని పీల్చడం వల్ల కేన్సర్ అనే భయంకరమైన వ్యాధి ప్రజలను పట్టి పీడిస్తోంది. జల కాలుష్యం వల్లదాహమేస్తే నీళ్లు తాగడానికి భయపడిపోతున్నారుప్రజలు. గత్యంతరంలేక ప్లాస్టిక్‌బాటిల్‌లో నిల్వ చేసిన నీళ్లతో తృప్తిపడుతున్నారు. ఈ నీళ్లు తాగడం వల్ల ఆరోగ్యానికి మంచిది కాదనితెలిసినా తప్పడంలేదు. అభివద్ధి అంటే దేశాన్ని కాలుష్యంతో నింపే పరిశ్రమలను ప్రోత్సహించడం కాదు.

-కె. నాగేంద్ర, హైదరాబాద్

**మనవి** ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అన్నదాతల కష్టం వర్షార్పణం

**పొరుగునున్న చైనా, తైవాన్, జపాన్ లాంటి దేశాలు వ్యవసాయరంగంలో నూతన పరిశోధనల ద్వారా పంటల దిగుబడిని పెంచడమే కాక, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకుంటూ పురోగాభివృద్ధివైపు అడుగులు వేస్తుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలను దాదాపు మూలకు పెట్టి దశాబ్దాల నాటి కాలంచెల్లిన వంగడాలతో పొద్దుబుచ్చుతున్నాం. పెరిగిన అవసరాలకు, వాతావరణ పరిస్థితులు తట్టుకునే విధంగా కొత్త వంగడాలు లేవు. నీటి యాజమాన్యంలో ఆధునీకరణ లేదు. ఎరువులు, పురుగు మందులు ఉపయోగించడంలో మెలకువలు కనిపెట్టడం లేదు. అ వసరం మేరకు గోడౌన్‌లు కానీ శీతల గిడ్డంగులు కానీ లేవు. అన్నింటి కంటే ముఖ్యంగా ఏ సమయంలో ఏ పంటకు గిరాకీ ఉంటుందో గిట్టుబాటు ధర వస్తుందో చెప్పే యంత్రాంగం లేదు. ఫలితంగా వ్యవసాయం నష్టాల ఊబిలో కూరుకుపోతున్నది. ఖర్చులు పెరిగి రాబడి తగ్గి అప్పుల పాలవుతున్నారు.**

దామెర్ల సాయిబాబ

'తల్లి గర్భం నుండి ధనము తేడెవ్వడు, వెళ్లిపోయెడినాడు వెంట రాదు..లక్షాధికారి అయిన లవణమన్నమె కాని మెరుగు బంగారం మింగబోడు విత్తమార్జన చేసి, విర్రవీగుటె కానీ, కూడ బెట్టిన సొమ్ము కుడవబోడు పొందుగా మరుగైన భూమి లోపలపెట్టి దానధర్మము లేక దాచి దాచి తుదకు దొంగలకిత్తురో దొరలకవునో తేనెజుంటీగ లియ్యవా తెరువరులకు... అని నర్సింహశతకకారుడు ఏనాడో చెప్పాడు. ఇందులోని పరమార్థం పట్టించుకునేవారు రానురాను తగ్గిపోతున్నారు. డబ్బు సంపాదన ఏకైక లక్ష్యంగా జీవనం సాగించేవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నది. ఈసంపాదన ఆరాటంలో మంచి, చెడు నీతినియమాలు అన్నీ వదిలేస్తున్నారు. మానవతా, నైతిక విలువలు అడుగంటిపోతున్నాయి. అందుకే స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా లక్షలాది కోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆ ఫలాలు చేరవలసిన వారికి ఇంకా చేరడం లేదనే చెప్పొచ్చు. ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధుల్లో నాలుగోవంతు లబ్ధిదారులకు చేరినా, దేశం ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని స్వయంగా కేంద్ర పెద్దలేగతంలో బహిరంగంగానే సెలవిచ్చారు. కోట్లాది రూపాయల ధనం ఏమైపోతున్నదో, లోపం ఎక్కడున్నదో ఎవరిలో ఉన్నదో సామాన్యులకు అర్థం కాదు. అన్నింటికంటే ముఖ్యంగా వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా అరకొర వసతులతో గ్రామాల్లోనే ఉంటూ జీవనం సాగిస్తున్న కల్లాకపటం ఎరుగని కోట్లాదిమంది రైతులపై ఈభారం పడుతున్నది. భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోరనేది పాతకాలం నమ్మకంగా మారిపోయింది. గ్రామాల్లో ఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమిస్తున్న దురదృష్టపు రోజులు దాపురించాయి. ప్రకృతి సహాయ నిరాకరణ, మరొకపక్క తోటి మనిషి దోపిడీతో రైతు కుదేలైపోతున్నాడు. విత్తే దగ్గర నుంచి విక్రయించే దాకా రకరకాల మోసాలకు గురవుతున్నాడు. మరో జీవనోపాధి లేక, ఏ అవకాశంరాక, గ్రామాల్లోనే ఉంటున్నారు. ఏమాత్రం అవకాశం దొరికినా వ్యవసాయాన్ని, పుట్టి పెరిగిన గ్రామాన్ని వదిలిపెట్టి పట్టణాలు, నగరాల బాట పట్టేందుకు వెనుకాడడం లేదు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు నగరాల బాట పట్టారు. కరోనా ఉధృత సమయంలో ఎన్ని కోట్లమంది వ్యవసాయ కూలీలు, రైతులు వలస వెళ్లారో బయటపడింది. ఇక మరొకపక్క ప్రకృతి కూడా రైతులపై పగబట్టినట్లు వ్యవహరిస్తున్నది. అతివృష్టి అనావృష్టితో రైతులు అతలాకుతలమవుతున్నారు. గత నెల రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న అకాల వర్షాలతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. ఆరుగాలం కష్టం వర్షార్పణం అవుతున్నది. గత పది, పదిహేను రోజులుగా తెలంగాణలో కురుస్తున్న అకాల వర్షాలు రైతులకు కంటిమీద కునుకు లేకుండాచేస్తున్నది. రైతుల సంక్షేమం కోసం వేలాది కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని చెప్పుకుంటున్న పెద్దలు అమ్ముకోవడానికి తెచ్చిన ధన్యాన్ని వర్షం నుంచి కాపాడుకునేందుకు పంపిణీ చేయాల్సిన టార్పాలిన్‌లు అందించలేకపోతున్నారు. చివరకు మార్కెట్లో పోసిన ధాన్యం రాసులు కూడా వర్షానికి కొట్టుకుపోతున్నాయంటే ఎవరిని నిందించాలి? ఎవరికి చెప్పుకోవాలి? ఇక ధాన్యం నిల్వలను కొనుగోలు చేసేందుకు కేంద్రాలను ప్రారంభించినా సకాలంలో కొనలేకపోతున్నారు. కొనుగోలు ప్రక్రియ నత్తనడక నడుస్తుండడంతో అన్నదాతలుపడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. కాంటా వేసే సమయంలో గరిష్టంగా రెండు నుండి ఐదు కిలోల వరకు కోతలు విధిస్తున్నారు. రైతులకు కనీస వసతులు కల్పించడంలో మార్కెట్ కమిటీలు ఘోరంగా విఫలమవుతున్నాయి. కొందరు అధికారులు సృష్టించే సమస్యను తట్టుకోలేక మరొకవైపు ఆరబోసే ఖర్చులు భరించలేక పొలాల నుంచే నేరుగా మిల్లర్లు నిర్ణయించిన ధరలకే అమ్ముకుంటున్నారు. ఇక పండ్ల తోటల రైతులపరిస్థితి మరింత దారుణంగా ఉంది. యేడాది పాటు రాత్రింబవళ్లు కష్టపడి పెట్టుబడి అంతా పెట్టి మరో నెల రోజుల్లో పంట చేతికి అందుతుందన్న సమయంలో ఒక్క రోజు ఒక గంట వీచిన ఈదురు గాలులకు మొత్తం పండ్లు రాలిపోతే ఆ రైతుల పరిస్థితి వేదనా భరితంగా ఉంది. అలాని పాలకులు వ్యవసాయం పట్ల ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వంకానీ రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి లక్షలాది కోట్లు ఖర్చుపెట్టారు. సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించే కార్యక్రమం ఏనాటి నుంచో కొనసాగుతున్నది. ఇన్ని ప్రోత్సాహకాలు ఇస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. రోజురోజుకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఎందుకు జరుగుతున్నది?మూలాల్లోకి ఎందుకు వెళ్లడం లేదు? అన్నింటికంటే ముఖ్యంగా సకాలంలో రుణసహాయం అందించడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. రుణమాఫీ ఒక రాజకీయ నినాదంగా మారింది. రుణమాఫీలు ఇచ్చినా సకాలంలో జమచేయకపోడం వల్ల వడ్డీలకు వడ్డీలు పెరిగి ఉపయోగం లేకుండాపోతున్నది. మరొకపక్క ఈ రుణమాఫీ ఆశతో సకాలంలో రుణాలు చెల్లించకుండా వేచి చూడడంతో రైతులకు అది గుదిబండగా తయారవుతున్నది.మళ్లీ కొత్త అప్పులు పుట్టడం లేదు. దీంతో ప్రైవేట్ వ్యాపారులపై ఆధారపడక తప్పడంలేదు. ఇప్పటికీ రైతు చేస్తున్న ప్రతి వెయ్యి రూపాయల అప్పులో సగానికిపైగా వడ్డీ వ్యాపారుల నుంచే తెచ్చుకుంటున్నారు. ఇక వడ్డీల విషయం చెప్పాల్సిన పని లేదు. నలభైశాతం మందికి పైగా రైతులకు సాధారణ వడ్డీకి అప్పు లభిస్తుండగా పదిహేను శాతం నుంచి ముప్పైశాతం వరకు చక్రవడ్డీలు తెచ్చుకుంటున్నారు. ఇదంతా ఒక ఎత్తైతే వ్యవసాయరంగాన్ని నకిలీ, నాసిరకం విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయి. వ్యవసాయానికి మూలం విత్తనాలు అనేది అందరికి తెలిసిందే. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి పెట్టుబడి పెట్టి నెలల తరబడి ఇంటిల్లిపాది కాయకష్టం చేసి నోటికందుతున్న దశలో తాము నకిలీతో మోసపోయామని తెలిస్తే ఆ రైతే కాదు ఆయన కుటుంబం మొత్తం కుప్పకూలిపోతుంది. గిట్టుబాటు ధర కూడా పెద్ద సమస్యే. అటు ఆటుపోట్లను అన్నింటిని తట్టుకొని పంటలు చేతికి వచ్చిన తర్వాత అమ్ముకోవడం కూడా ఇటీవల గగనమైపోతున్నది. ఇలాంటి సమస్యలు ఎన్నో రైతులను కుంగదీస్తున్నాయి. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా వ్యవసాయరంగాన్ని పాలకులు నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు. మనదేశంలో మొత్తం భూభాగంలో నలభై ఆరు శాతానికిపైగా వ్యవసాయోగ్యమైనదనే అంచనా. చైనా వంటి దేశాల్లో పది, పదకొండు శాతానికి మించి లేదు. పారిశ్రామికంగా సాఫ్ట్‌వేర్ వంటి సేవలపరంగా ఎంత అభివృద్ధి సాధించినా ఇప్పటికీ భారత్‌లో నూటికి అరవైశాతం మందికిపైగా గ్రామాల్లోనే ఉంటూ వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ పాలక పెద్దలు అగ్రభాగంలో ఉన్న అధికశాతాన్ని విస్మరించి ముప్పై, నలభై శాతం ఉన్న ప్రజల మీదనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. అందుకే నగరాలు, పట్టణాల్లో లక్ష్మీపతుల సంఖ్య ఎంతో పెరిగిపోతున్నది. ఇంకొక పక్క గ్రామాల్లో నిరుపేదల సంఖ్య అంతకు పదిరెట్లుగా పెరుగుతున్నది. పొరుగునున్న చైనా, తైవాన్, జపాన్ లాంటి దేశాలు వ్యవసాయరంగంలో నూతన పరిశోధనల ద్వారా పంటల దిగుబడిని పెంచడమే కాక, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకుంటూ పురోగాభివృద్ధివైపు అడుగులు వేస్తుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలను దాదాపు మూలకు పెట్టి దశాబ్దాల నాటి కాలంచెల్లిన వంగడాలతో పొద్దుబుచ్చుతున్నాం. పెరిగిన అవసరాలకు, వాతావరణ పరిస్థితులు తట్టుకునే విధంగా కొత్త వంగడాలు లేవు. నీటి యాజమాన్యంలో ఆధునీకరణ లేదు. ఎరువులు, పురుగు మందులు ఉపయోగించడంలో మెలకువలు కనిపెట్టడం లేదు. అవసరం మేరకు గోడౌన్‌లు కానీ శీతల గిడ్డంగులు కానీ లేవు. అన్నింటికంటే ముఖ్యంగా ఏ సమయంలో ఏ పంటకు గిరాకీ ఉంటుందో గిట్టుబాటు ధర వస్తుందో చెప్పే యంత్రాంగం లేదు. ఫలితంగా వ్యవసాయం నష్టాల ఊబిలో కూరుకుపోతున్నది. ఖర్చులు పెరిగి రాబడి తగ్గి అప్పుల పాలవుతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. నిజమైన భారత దేశం గ్రామాల్లో ఉన్నదని గ్రామ స్వరాజ్యం సాధించిన రోజే స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. ఆ కోణంలో ఆలోచించాలి. ఇప్పుడు రైతులకు కావాల్సింది వాచావాత్సల్యం కాదు, రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు. •

## ఒక్క మాట

# వలస జీవులకు శాపం కాలుష్యం

గొనప అప్పన్న

ప్రకృతి అందాలతో కళకళలాడిన కోనసీమ, ఒకప్పుడు పచ్చని భూమి, శక్తివంతమైన గాలి, ప్రకృతిలో నిలబడిన జీవన విధానం మరిచి, ఇప్పుడు అభివృద్ధి పేరుతో నశించిపోతున్నది. గోదావరి నది ఒడ్డున వేలాది ఏళ్లుగా శ్రేష్టమైన వ్యవసాయ సంపదను పోషించిన ఈ భూమి, క్రమంగా ప్రకృతి, పర్యావరణ, ప్రజల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఈ మార్పు ఏ మాత్రం శాస్త్రీయంగా కాకుండా, చమురు తవ్వకాల వలన ఉద్భవించిన పరిణామాల వల్ల ఏర్పడింది. 1980లలో ఒక పరీక్షాత్మక బోర్‌వెల్‌గా ప్రారంభమైన ప్రస్థానం, నేటి వరకు శతాధిక చమురు బోర్లుగా విస్తరించింది. మొదట్లో అభివృద్ధికి చిహ్నంగా కనిపించిన ఈ తవ్వకాలు, నేడు ఒక పారిశ్రామిక వలయంగా మారి కోనసీమని చుట్టుముట్టాయి. ముమ్మిడివరం, రాయవరం, అమలాపురం మండలాల్లో ప్రతి నాలుగు కి.మీ.లకు ఒక బోరు ఉండే స్థితి ఏర్పడింది. రోజూ సగటున 17,000 బారెళ్ళ క్రూడ్ ఆయిల్‌ను వెలికి తీస్తున్నారు. ఇది దేశ ఆర్థికవ్యవస్థలోని చిన్న శాతం మాత్రమే అయినా, ప్రాంతీయంగా ఇది విపరీతమైన పర్యావరణ నాశనానికి దారితీస్తోంది. ఈ తవ్వకాలు భూకంపాలను ప్రేరేపిస్తున్నాయి. ఇది 'ఇన్‌డ్యూస్‌డ్ సీస్మిసిటీ'గా పిలవబడుతుంది. అమెరికాలోని ఒక్లహోమా రాష్ట్రంలో ఫ్రాకింగ్ కారణంగా వచ్చిన మినర్ భూకంపాలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అధ్యయనాల అంశంగా మారాయి. అదే తరహాలో కోనసీమలో ఇటీవల ఆరు నెలల వ్యవధిలో ఐదు చిన్న ప్రకంపనలు నమోదయ్యాయి. ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. కొంతమంది రైతులు తమబావుల్లో మంటలు వచ్చాయని పేర్కొన్నారు.ఇదంతా యాంత్రికంగా భూమిలోకి పంపే ప్రెషర్, చమురుతో పాటు వెలువడే గ్యాస్‌ల కారణంగా ఏర్పడుతున్న పరిణామాలు. ప్రభుత్వ స్థాయి పర్యవేక్షణలు అంతగా ఉండకపోవడం వల్ల వీటి ప్రభావం తక్కువగానే మాట్లాడబడుతోంది కానీ మౌనంగా పెరుగుతున్న ప్రమాద ఘడియలు. వైద్యపరంగా అంటే, గాలి, నీరు,నేల అన్నీ కలుషితమవుతున్నాయి. గాలిలో హైడ్రోకార్బన్ వాసనలు గణనీయంగా పెరిగాయి. ఒక ఆరోగ్య పరిశోధన ప్రకారం, శ్వాసకోశ సంబంధిత వ్యాధుల సంఖ్య 42 శాతం పెరిగింది. గర్భిణీ స్త్రీలలో జబ్బులు, శిశువుల పుట్టుకలలో లోపాలు, చర్మ వ్యాధులు పెరిగాయి. డాక్టర్లు ప్రజలకు దీన్ని నేరుగాచెప్పలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఎందుకంటే ఆయిల్ కంపెనీల ప్రభావం స్థానిక హాస్పిటల్స్‌కూ చేరుతోంది. పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్దేశించిన నిబంధనలు మాత్రం ఒక విపరీతమైన చిత్తశుద్ధిని కోల్పోయాయి. ఒకప్పుడు ఏడాదికి రెండు పంటలు వేసే రైతు ఇప్పుడు ఒకే సీజన్‌కే పరిమితమవుతున్నారు. బోర్ల చుట్టు పక్కల ప్రాంతాల్లో నూనె పొరల వల్ల నీటి నిల్వలు కలుషితమవుతున్నాయి.గ్రామీణ నీటిపారుదల వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. మత్స్యకార కుటుంబాల జీవితం కూడా నిలుపుదలేని నష్టాన్ని ఎదుర్కొంటోంది. సముద్రాల్లోకి పారవేసే ఫార్మా వ్యర్థాలు, నూనె మిశ్రమాలు, గ్యాస్ లీకులు వల్ల చేపల వాసన మారుతోంది. జనాభా గణాంకాలూ మరింత గంభీరమైన సంకేతాలను ఇస్తున్నాయి.2011 జనగణనప్రకారం ముమ్మిడివరం మండలం జనాభా 1.12లక్షలు. 2021లో మాత్రం అది 1.01లక్షలకు పడిపోయింది. ఇది సహజ మార్పుకాదు, వలసల వాస్తవికత. గ్రామాల్లో పాఠశాలలు మూతపడుతున్నాయి. ఉపాధి లేక గ్రామాన్ని వదిలి పెట్టే రైతులు నెలకు కనీసం 300మందే ఉంటున్నారు. కుటుంబాలు బంధాల్ని తెంచుకుని నగరాలకు వలస వెళ్తున్నాయి. మట్టిలో కలిసిన జీవనశైలి నగరకాలుష్యంలో అర్థరహితంగా మిగిలిపోతోంది.ప్రతి బోరుతవ్వకానికి ముందు సమగ్ర భూగర్భ అంచనాలుచేయాలి. డ్రోన్‌సర్వేలు,భూగర్భ నమూనాల విశ్లేషణ,నేరుగా ప్రజలకు సమాచారం అందించేందుకు డేటా హక్కు చట్టాన్ని వాడాలి.ఆయిల్ కంపెనీల నిధులను ప్రకటనలకే కాకుండా, స్థానిక ఆసుపత్రులు, పాఠశాలలు,గ్రామీణ ఉపాధి కేంద్రాల కోసం వినియోగించాలి. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా నేలకి మళ్లీ జీవం పోయాలి. ఎకోటూరిజం ద్వారా స్థానికులకు ఆదాయంరావాలి. విద్యార్థులలో పర్యావరణంపై స్పష్టమైనఅవగాహనపెంచాలి. ప్రతీ గ్రామస్థుడు ఒక పర్యావరణ కార్యకర్తగా మారాలి. •

# అందరికి వైద్యం ఇప్పట్లో సాధ్యమేనా!

గరిమెళ్ల రామకృష్ణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గ కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నెలకొల్పుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారు! ఆరోగ్యాంధ్రే లక్ష్యం అంటూ పలు ప్రకటనలు చేస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని, చిత్తశుద్ధిని శంకించకపోయినా వాస్తవ పరిస్థితులను మదింపు చేసుకుని సత్వర,సరైన నిర్ణయాలు తీసుకుంటేనే మెరుగైన ఫలితాలు వస్తాయి. అలాకాకుండా కేవలం ప్రకటనలకు పరిమితం అయితే ప్రజా విశ్వాసం సన్నగిల్లుతుంది. కొద్ది రోజుల క్రితం, శ్రీకాకుళం జిల్లా, ఉద్దానంలో కిడ్నీ బాధితుల కోసం ఆధునిక సదుపాయాలతో, ఎనభై కోట్లరూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన 200 పడకల ఆసుపత్రి నెఫ్రాలజిస్టులు లేక రోజుకో కిడ్నీ బాధితుడు మరణిస్తున్నట్లు పత్రికా కథనాలు వెల్లడిస్తున్నాయి. మరి ప్రభుత్వం ఏమి చేస్తున్నట్లు? అలాగే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఫ్లోరోసిస్ వలన కిడ్నీలు దెబ్బతిని పలువురు గ్రామీణ పేదలు సరైన చికిత్స అందక అసువులు బాస్తున్నారు. ఈ వాస్తవాలు ప్రభుత్వానికి తెలియవా? పలువురు మృత్యువాత పడి, పత్రికల్లో కథనాలు వచ్చిన తర్వాత హడావిడి చేయడం ప్రభుత్వానికి పరిపాటి అయింది. మరోవైపు వివిధ ప్రైవేటు ఆసుపత్రులకు ఎన్.టి.ఆర్.ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చెల్లించాల్సిన బకాయిలు మూడు వేల రెండు వందల కోట్ల రూపాయలు. వారు ప్రతి నెలా సేవలు నిలిపివేస్తామంటే ప్రభుత్వం కొంత మొత్తం సర్దుబాటు చేసే పరిస్థితి చూస్తున్నాం. అలాగే అసలు రాష్ట్ర ప్రభుత్వ వైద్యశాఖలో ఖాళీలు ఎన్ని? ఎప్పుడు భర్తీ చేస్తారో ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్ట ప్రణాళిక లేదు? రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఆస్పత్రుల్లో వైద్యసేవలకు అవసరమైన వైద్య పరికరాల నిర్వహణ కూడా అంతంత మాత్రమే! ఉపకరణాలు పనిచేయక, టెక్నీషియన్లు లేక రక్త పరీక్షలు కూడా బయట చేయించుకోవడం నిత్యం కొనసాగుతున్న దుస్థితి. గ్రామాల్లో ప్రాథమికారోగ్య కేంద్రాల్లో వసతులు, సదుపాయాలు నామమాత్రమే! కొన్ని అద్దె భవనాల్లో కొనసాగుతూ, నామమాత్రపు సేవలు అందిస్తున్న వైనం పాలకులకు, ప్రజాప్రతినిధులకు తెలియనిది కాదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చేయవలసిన వైద్యసేవలకు కూడా జిల్లా ఆసుపత్రులకు పంపడం, జిల్లా ఆసుపత్రుల్లో చేయవలసినవి, విశాఖ, విజయవాడ, గుంటూరు, తిరుపతి వైద్యశాలలకు పంపించడం వైద్య సేవలు అందించడంలో మరోలోపం. అటు రోగులకు కూడా ఎంతో వ్యయప్రయాసలతో కూడిన అదనపు భారం! రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేదలకు ప్రభుత్వ వైద్య



సేవలు ఈ విధంగా కొనసాగడం చాలా బాధాకరం! సుదీర్ఘ కాలం విధులకు హాజరు కాని 55మంది వైద్యులను లోకాయుక్త ఆదేశాల మేరకు ఇటీవల తొలగించారు. ఇప్పటికీ వైద్యులు సర్వీస్‌రూల్స్, సమయ పాలన పాటించకపోవడం ఒక సాధారణ విషయంగా పాలకులు భావిస్తున్నారు! గత ప్రభుత్వం నాబార్డు వారి రుణ సదుపాయంతో ప్రచారం కోసం హడావిడిగా ఏర్పాటు చేసిన వైద్యకళాశాలల్లో నిబంధనల ప్రకారం ఉండవలసిన సదుపాయాలు,సిబ్బంది లేని పరిస్థితి, ఆ లోపాలను సరిదిద్దడం ప్రస్తుత పాలకులకు మరో తలకుమించిన భారంలా మారింది.రాష్ట్ర తాజా బడ్జెట్‌లో ప్రతి పౌరునికి 25లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా కల్పించి వైద్యసేవలు అందిస్తామని చెప్పారు. ఇంకా ఆ ప్రతిపాదన కార్యరూపం దాల్చిన దాఖలాలు లేవు! ఇన్ని జటిలమైన సమస్యలను గాలికి వదిలేసి ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అని చెప్పడం అతిశయోక్తిగా ఉంది. ప్రభుత్వం వద్ద నిధులు లేని పరిస్థితి, జీతాలకు, తీసుకువచ్చిన రుణాలపై వడ్డీల చెల్లింపులకు మరల అప్పు తీసుకుని వస్తున్నారు! ఈ వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం కొన్ని ఆచరణాత్మక నిర్ణయాలు, చర్యలు తీసుకుంటే ప్రజలకు మేలు జరుగుతుంది. ముఖ్యమంత్రి గారు ఇక్కడ కూడా వివిధ కేంద్ర పథకాలు రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు పరిస్తే, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలను అందించవచ్చు. ఆ విధంగా రాష్ట్రంపై భారాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం వయోవృద్ధులకు ఆయుష్మాన్ భవ ద్వారా ప్రతి వృద్ధునికి ఐదు లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య భీమాను కల్పించిన నేపథ్యంలో రాష్ట్రంలోని వయోవృద్ధులందరినీ ఈ పథకంలో చేర్పించితే దాదాపు నలభై లక్షల మందికి ఉచిత వైద్య సదుపాయం అందుబాటులోకి వస్తుంది.మరో మంచి స్కీము పారిశ్రామిక కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ఈ.ఎస్.ఐ.ఆరోగ్య పథకం. ఈ పథకం ద్వారా ఇప్పటికే దాదాపు 12లక్షల పారిశ్రామిక కార్మికుల కుటుంబాలకు వైద్య సేవలు అందుతున్నాయి. రాష్ట్ర విభజనతో ఈ.ఎస్.ఐ. ఆసుపత్రులన్నీ తెలంగాణాకు దక్కటం, విభజిత ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం కొత్త వైద్యశాలలు మంజూరు చేసినా రాష్ట్రపాలకులు వాటిని నెలకొల్పడంలో ఉపేక్షించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ.ఎస్.ఐ. వైద్య సేవలను గరిష్ట స్థాయిలో పారిశ్రామిక కార్మికులకు, కార్మిక కుటుంబాలకు అందుబాటులోకి తీసుకురావడానికి గట్టి కృషి చేయాలి.ఈ పథకం ద్వారా రానున్న రోజుల్లో కనీసం నలభై లక్షల కుటుంబాలకు వైద్య సేవలు అందేలా ప్రయత్నం జరగాలి. ప్రభుత్వం ఆచరణాత్మక నిర్ణయాలతో మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలి, నేల విడిచి సాము చేయడం వలన ఎటువంటి ప్రయోజనం ఉండదు. ఈ వాస్తవాన్ని పాలకులు గ్రహించాలి! •

## తెలుగు జాతి సంస్కృతికి..నిలువెత్తు దర్పణం ..

### - శాసనసభ్యులు కందుల

మార్కాపురం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



నాటి పూర్వ వైభవానికి, తెలుగు జాతి సంస్కృతికి వృషభ బల ప్రదర్శన నిలువెత్తు నిదర్శన మని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి పశు బల ప్రదర్శనను ఆయన ప్రారంభించారు, పట్టణంలో ని ఎస్వీకేపీ కళాశాల మైదానం ప్రారంభమైన ఈ పోటీలలో తొలి రోజు పాలపండ్ల విభాగంలో పోటీల నిర్వహించారు, మూడు రోజులపాటు జరిగేఈ పశుబల ప్రదర్శన పోటీలలో అనేక ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున రైతు లు పశుపోషకులు హాజరయ్యారు, ఈ క్రీడలను తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు, ఈ కార్యక్రమంలో మార్కాపురం పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, తెలుగుదేశం



పార్టీ సీనియర్ నాయకులు, ఎం వెంకటరెడ్డి, గుంటక సుబ్బారెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు డాక్టర్ మోలాలి, మండల పార్టీ అధ్యక్షులు జవాజి రామానుజుల రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నాయకులు పివి కృష్ణారావు తదితరులు హాజరయ్యారు

## కాణిపాకం వరసిద్ధుడి సేవలో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, ప్రభాతవార్త



కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, పూతలపట్టు శాసనసభ్యులు మురళి మోహన్ దర్శించుకు న్నారు. శుక్రవారం మధ్యాహ్నం కాణిపాకం ఆలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావుకి పూతలపట్టు శాసనసభ్యులు మురళి మోహన్, ఆలయ ఏఈవో రవీంద్రబాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనంతరం ఆలయ వేదఆశీ ర్వాద మండపంలో వీరికి వేదపండితులు వేద ఆశీర్వాదం అందించిన తదుపరి, ఆలయ ఏఈవో రవీంద్రబాబు స్వామి వారి పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ కల్పించాలని మహిళ ఆవేదన

ఒంగోలు టౌన్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త




అత్తమామల నుండి రక్షణ కల్పించాలని మండువవారిపాలెంకు చెందిన అపర్ణ మనోవేదనతో అన్నారు. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని ఎపి మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ మూడేళ్ల క్రితం రామకృష్ణతో తనకు వివాహం జరిగిందని, అనారోగ్యంతో వున్న భర్తకు సేవ చేసుకుంటున్నానని, ఆస్తిపై కన్నేసిన భర్త పెదనాన్న తనను ఇంట్లో నుంచి గెంటి వేసేందుకు కుట్రలు చేశాడని, అత్తమామల అండతో దాడులు భరించలేకపోతున్నానని, బైండోవర్ చేసి తనకు రక్షణ కల్పించాలన్నారు. సమితి అధ్యక్షులు టి.అరుణ మాట్లాడుతూ సర్దిచెప్పబోయిన యువతి తల్లిదండ్రుల పైనా దాడి చేయడం అమానుషమని, జిల్లా అధికారులు జోక్యం చేసుకుని యువతికి రక్షణ కల్పించడంతో పాటు కుటుంబ సమస్యను పరిష్కరించాలన్నారు. విలేకరుల సమావేశంలో సమితి కోశాధికారి బీరం అరుణ, మాజీ ఎంపిపి నాళం నరసమ్మ పాల్గొన్నారు.

## పెద్దదోర్నాలలో భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే ప్రార్ధనలు

పెద్దదోర్నాల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



పెద్దదోర్నాల మండలంలోని అన్ని చర్చిలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ప్రార్ధనలను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు గురించి ఆయా చర్చిల పాస్టర్లు, చర్చిలతో పాటు లివింగ్ ఇవాంజికల్, ఫెలోషిప్, కపెర్నెహోమ్ చర్చి, బ్రదరన్ అసెంబ్లీచర్చి, క్రీస్తు సంఘం చర్చి, హోరేబ్ చర్చి, హల్లెలూయ ప్రార్ధన మందిరం, హోసన్నా ప్రార్ధన మందిరం, యేసు వచ్చుచున్నాడు చర్చి, క్రైస్తు చర్చి, పలు చర్చిలలో క్రైస్తవులు ప్రార్ధనలు జరిపారు.

## శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్న యువ పారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్‌కుమార్

దర్శి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిని శుక్రవారం కుటుంబ సమేతంగా శ్రీభ్రరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ డైరక్టర్ యువ పారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్ కుమార్ లక్ష్మీ శృతి దంపతులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కుంకుమార్చన అభిషేకం శ్రీ శిద్దా సుధీర్‌కుమార్ లక్ష్మీ శృతిని ఆలయ అర్చకులు వేద మంత్రాలతో వారిని ఆశీర్వదించారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

పొదిలి, ప్రభాతవార్త



పొదిలిలో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక తెలుగు బాప్టిస్టు చర్చి వద్ద నుండి ఏసుక్రీస్తు సిలువ మోస్తున్న వేషధారణతో ప్రదర్శన నిర్వహించారు. క్రైస్తవ సోదరులు క్రీస్తు గేయాలను ఆలకిస్తూ ప్రదర్శనలో పాల్గొన్నారు. జగతికి శాంతి సందేశమిస్తూ ఏసుక్రీస్తు సిలువ ఎక్కిన దృశ్యాలు ఎంతో ఆలోచింపచేశాయి. పలువురు పట్టణ ప్రజలు ఆ దృశ్యాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. శాంతియుత సమాజం కోసం సన్మార్గ జీవితాన్ని మానవజాతికి తెలియపరచడం కోసం తన రక్తాన్ని చిందించిన యేసుక్రీస్తు జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, సిలువపై క్రీస్తు పలికిన ఏడు మాటలను మత పెద్దలు వివరించారు. ర్యాలీలో క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మార్కాపురం అడ్డరోడ్డు సమీపంలోని ఆర్సీఎం చర్చితో పాటు పలు చర్చిలలో గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## నిరాశ్రయుల వసతి గృహం

ఒంగోలు టౌన్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



మెప్మా ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో రిమ్స్ హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన నిరాశ్రయుల వసతి గృహాన్ని ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సంచార యాచకుల సర్వే ఆధారంగా ఆశ్రయం నిమిత్తం వసతి గృహం ఏర్పాటు జరిగిందని, ఎండ తీవ్రత దృష్ట్యా చల్లని మంచి నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో డిపిఎంయు సంతోష్ కుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


# అడ్డంగా తవ్వి.. అడ్డొస్తే తొక్కేయ్..

- *కొండలే ఆహారం.. అధికారమే సహకారం*
- *జిల్లాలో యధేచ్ఛగా మట్టి తవ్వకాలు*
- *కోట్లు కొల్లకొడుతూ బరితెగింపు*
- *రోజంతా టిప్పర్లు, ట్రాక్టర్లతో తరలింపు*

ఒంగోలు, ప్రభాతవార్త



ప్రకాశం జిల్లాలో మట్టి మాఫియా రెచ్చిపోతుంది. పంచాయతీల పరిధిలోని తాగు, సాగు చెరువులతో పాటు ఆలయాల మాన్యం లోనూ, కొండల్లోనూ, లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వేసి రోజంతా పెద్దపెద్ద టిప్పర్లు, లారీలు, ట్రాక్టర్లలో వందల ట్రిప్పులు వేస్తున్నారు. పెద్ద పెద్ద యంత్రాలు పెట్టి మరీ మట్టి తవ్వేస్తున్నారు. చెరువులు, కాలువల్లో పూడిక తీత పేరుతోనూ, దందాను కొనసాగిస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా జరిగినా మట్టి తవ్వకాలు ఇప్పుడు దాని కన్నా ఎక్కువగా జరుగు తుంది. ఇదేమిటని ప్రశ్నిస్తే వారిపై దాడులకు తెగబడుతున్నారు. కొండపి నియోజకవర్గంలోని సింగరాయకొండ, జరుగుమల్లి, టంగు టూరు మండలాల పరిధిలో, దర్శి నియోజకవర్గంలోని దర్శి, కురి చేడు, ఒంగోలు నియోజకవర్గంలోని వెంగముక్కలపాలెం, సర్వేరెడ్డిపాలెంలలో విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారం. కొండలు, చెరువులే కాకుండా ఖాళీగా ప్రభుత్వ స్థలాలను వదలడం లేదు. అధికార యంత్రాంగం కళ్ళు మూసు కోవడంతో అక్రమార్కులకు నచ్చినట్లు తవ్వుకుని పోతున్నారు. స్థానికులు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. రాత్రిళ్లు ఫోన్ చేస్తే ఉదయం వస్తామంటూ సమాధానాలు ఇస్తున్నారు. గనులు, రెవెన్యూ శాఖ పర్యవేక్షణ లేకపోవడంతో అక్ర మార్కుల ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదు. సింగరాయకొండలోని పాత సింగరాయకొండ, సోమరాజుపల్లి, శానంపూడి, కలికివాయి, కనుమళ్ళ ప్రాంతాల్లో టంగుటూరు మండలంలోని కొణిజేడు, మర్లపాడు, కందులూరు, యరజర్ల గ్రామాల్లో గ్రావెల్ దందా యధేచ్ఛగా జరుగుతుంది. జరుగుమల్లి మండలంలో కూడా అనేక గ్రామాల్లో గ్రావెల్ రాత్రింబవళ్లు తోలుకుని వెళ్తున్నట్లు తెలిసింది. ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలు జరుగుతున్నా అధికారులు ఒక్క కేసు కూడా నమోదు చేసిన దాఖలాలు లేవు. కొనిజేడు కొండను అంత నేల మట్టం చేశారు. నేడు కుంటలు, చెరువులు దర్శనమిస్తున్నాయి. తవ్వకాలతో భూమి చదును కావడంతో చాలా చోట్ల భారీ గుంతలు ఏర్పడ్డాయి. పాతసింగరాయకొండ, శానంపూడి ప్రాంతాల్లో అక్రమ గ్రావెల్ రవాణా కారణంగా ఆ ప్రాంతంలోని మామిడి చెట్లు, ఎర్రమట్టి దుమ్ముకొట్టుకుపోతున్నాయి. ఎర్రగా మారి పూత రాలిపోతుందని తోట యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేయింబవళ్లు అక్రమంగా కొండను తవ్వేస్తున్నా, గ్రావెల్ మట్టి తరలిపోతున్నా మైనింగ్, పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా కొండపి నియోజకవర్గంలో ఒక ముఖ్య నేత కనుసన్నల్లో మట్టి దందా జరుగుతుందని సమాచారం. ఎర్రజర్ల వద్ద అక్రమంగా గ్రావెల్ రవాణా చేస్తున్నా టిప్పర్లు పట్టుకున్నారని, వాటిలో కొండపి నేత అనుచర్ల టిప్పర్లను పట్టుకుని కేసు పెట్టి రోజులు తరబడి పోలీసు స్టేషన్‌లో ఉంచారని తెలిసింది. కొనిజేడు కొండలో మట్టి తవ్వకాన్ని గ్రామస్తులు అడ్డుకుంటే వారిని బెదిరించినట్లు సమాచారం. మీకు దిక్కున్న చోట చెప్పుకోండి, ఈ యంత్రాలు, లారీలు ఇవి ఎవ్వరివని మీకు తెలుసా, తెలిస్తే మమ్మల్ని వచ్చి అడగరని ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో గ్రావెల్ ఖనిజం విస్తారంగా ఉంది. గ్రావెల్ తవ్వకాలకు మండలానికి ఒక మాఫియా లీడర్‌ను పెట్టుకుని గ్రావెల్ దందా నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో అక్ర మంగా తవ్వి తరలించేందుకు ఎటువంటి వివాదాలు తలెత్తకుండా ముందుగానే ఒప్పందాలు చేసుకున్నారు. కూటమి ప్రభు త్వానికి చెందిన లోకల్ నాయకులు స్థానిక అవసరాల కోసం గ్రావెల్ తర లించుకునేలా కొండపి ప్రాంతానికి చెందిన





ఒక ప్రజా ప్రతినిధి కను స న్న ల్లో ఆయన అను చరులు బరి తె గిం చి సహజవనరుల దోపిడి చేస్తున్నారు. చెరువు పోరం బోకు భూముల్లో లోకల్ నాయకులు తవ్వుకుంటుంటే ప్రభు త్వ, ప్రైవేటు అడవి భూముల్లో ఇంకొక నాయకుడు అనుచరులు తవ్వుకుంటున్నారు. ప్రజాప్రతినిధికి ముఖ్య అనుచరుడిగా వ్యవహరిస్తున్న కీలక నాయకుడు గ్రావెల్ తరలింపులో కీలకంగా మారాడు. అక్రమ తవ్వకాలను ఆర్గనైజ్డ్ చేస్తూ గ్రామాలను గుళ్ళగుళ్ళ లా మారుస్తున్నారు. దర్శి నియోజకవర్గంలోని వెంకటాచలంపల్లి, చందలూరు, పోతవరంలో ఎర్రమట్టి గుంటలు ఉన్నాయి. దూరం నుంచి చూస్తే పచ్చగా కనిపిస్తుంటాయి. వెంకటాచలంపల్లి వద్ద డ్వామా అధికారులు మొక్కలు పెంచి ఆర్చి కూడా గతంలో నిర్మిం చారు. కొండల నుంచి మట్టి తవ్వి తరలించడానికి ఇద్దరు వ్యక్తులకు అధికార పార్టీకి చెందిన నాయకులు అనధికారికంగా అనుమతులు ఇచ్చేశారు. ఒకరికి దర్శి, మరొకరికి కురిచేడు మండలాలబాధ్యతలను అప్పగించారు. ఈ ఇద్దరు ఏజెంట్ల అవతారమెత్తారు. అంతా వీరి కనుసన్నల్లో సాగుతుంది. మట్టి అవసరమైన వారికి చేరుస్తుంటారు. అందుకు గాను ట్రక్కుకు రూ.500లు చొప్పున ఏజెంట్లు సమర్పించుకోవాల్సి ఉంటుంది. ఈ లెక్క తప్ప కుండా ఉండేందుకు ఓ పర్యవేక్షకుడిని కూడా నియమించడం గమనార్హం. అక్రమమట్టి తవ్వ కాలు వెంకటాచలంపల్లి, కొండ వద్ద పది ఎక రాలు, చందలూరు సమీపంలో ఐదు ఎక రాలు, పోతవరం వద్ద ఆరుఎకరాలు సాగు తున్నాయి. అడ్డుకట్ట వేయాల్సిన భూగర్భ గనులుశాఖ, రెవెన్యూశాఖ, పోలీసులు సాకులు వెతుకుంటున్నారు. సమన్వయం మాట మరిచి ఎవరికి వారే యమునాతీరే తరహాలో వ్యవహరి స్తున్నారు. ఫిర్యాదులు వచ్చిన ప్పుడు భూగర్భ గనులశాఖ అధికారులు బయటకు వస్తారు. కనిపిం చిన వాహనాలను పట్టుకుని జరిమానాలు విధించి చేతులు దులుపుకుంటున్నారు. ఎర్రమట్టి పోసి చదును చేస్తే తడి ఆరగా, నేల గట్టిగా ఉంటుంది. ఈ స్వభావం కారణంగా వెంచర్లలో ఈ మట్టి వినియోగానికి డిమాండ్ ఏర్పడింది. దర్శి మండల పరిధిలో ట్రక్కుకు రూ.3500, ఇతర మండలాల దూరాన్ని బట్టి రూ.4500లు విక్రయిస్తున్నారు. రోజుకు 150 నుంచి 200 ట్రక్కులు అదనంగా తరలిస్తున్నారు. తద్వారా రోజుకు రూ.6లక్షల విలువైన సహజ సంపదను కాసుల రూపంలో రవాణాదారులు జేబుల్లోకి చేరుతుంది.

### గగ్గోలు పెడుతున్న గ్రామస్తులు:

కొండపి నియోజకవర్గం, దర్శి నియోజకవర్గంలలో ఎక్కువగా మట్టి తవ్వకాలు ఎక్కువగా జరుగుతున్న గ్రామస్తులు గగ్గోలు పెడు తున్నారు. ఊరు చుట్టు తవ్వకాలు చేస్తుండటంతో పచ్చగడ్డి కూడా మొలవడం లేదని పశుగ్రాసం కోసం మూగజీవాలు కూడా ఇబ్బంది పడుతున్నాయని వాపోతున్నారు. గేదెలను చెరువులోకి తోలుకుని వెళ్లేందుకు కూడా వీల్లేకుండా చెరువులో లోతుగా తవ్వుతున్నారు. దాని వలన పశుపోషకులకు కష్టంగా మారిందని వారు వాపోతున్నారు. రాత్రింబవళ్లు ఊర్ల మీద గుయ్‌గుయ్‌న పోవడంతో వారికి నిద్ర కూడా ఉండటం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ గ్రావెల్ మాఫియాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## కార్ డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ

ఒంగోలు టౌన్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువకులకు కార్ డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు రూడ్‌సెట్ డైరెక్టర్ పి.శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మే 19 నుండి నెల రోజుల పాటు శిక్షణ వుంటుందని, శిక్షణా కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు 8309915577 సెల్ నంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## ఎంపి మాగుంట పర్యటన

ఒంగోలు టౌన్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి ఆదివారం ఉదయం 8 గంటలకు స్థానిక రామ్‌నగర్‌లోని తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10.30 గంటలకు టిడిపికార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదినవేడుకలలో పాల్గొంటారు. సోమవారం సాయంత్రం 5గంటలకు మార్కాపు రంలో చెన్నకేశవస్వామి దేవస్థానంబ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగే రథోత్సవంలో

# జార్జి ఇంజనీరింగ్ కళాశాలకు స్వయం ప్రతిపత్తి..





- *పశ్చిమ ప్రకాశంలో ఆటానమస్ పొందిన మొదటి కళాశాల*
- *నాణ్యత ప్రమాణాలు పెంచి ఉత్తమ బోధన చేస్తాము*
- *మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సరేష్ వెల్లడి*

మార్కాపురం రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

నాణ్యత ప్రమాణాలు ఇంకా మెరుగుపరచని ఉత్తమ బోధన ద్వారా మా విద్యార్ధులను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తామని జార్జి కళాశాల సాంకేతిక సలహాదారు మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మార్కాఉరంలోని డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలకు కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలోని యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ (యుజిసి) స్వయం ప్రతిపత్తిని కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పశ్చిమ ప్రకాశంలో ఏర్పడిన మొట్టమొదటి ఇంజనీరింగ్ కళాశాలగా జార్జి కళాశాలకు గుర్తింపు ఉంటే ఇప్పుడు అటానమస్ పొందిన మొదటి కళాశాల కూడా మాదే కావటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర విద్య శాఖ పరిధిలో యుజిసి జార్జి కళాశాలకు 10 సంవత్సరాల (2025-26 నుంచి 2034-35)వరకు అటానమస్ స్టేటస్ స్వయం ప్రతిపత్తిని ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే కళాశాలకు జేఎన్‌టియు కాకినాడా శాశ్వత అనుబంధ పర్మినెంట్ అఫీలియేషన్ మరియు ఉన్నత ప్రమాణాలకు పర్యవేక్షించే కేంద్ర ప్రభుత్వ సంస్థ నాక్ (ఎన్ఏఏసి) ఏ గ్రేడును ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు అటానమస్ (స్వయం ప్రతిపత్తి) కల్పించడం ద్వారా కళాశాల సిలబస్ తయారు చేసుకోవడం, నూతన కోర్సులను పెట్టుకోవడానికి, విద్య సంవత్సరపు క్యాలెండర్‌ను స్వతంత్రంగా చేసుకోవటానికి మరియు పరీక్షలు నిర్వహణ, మూల్యాంకనము, రిజల్ట్స్ డిక్టేర్ చేయడానికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందని తద్వారా విద్యార్ధులకు నైపుణ్యత, ఉద్యోగ అవకాశాలు పెంచడానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టడానికి సహకారమవుతుందన్నారు. కళాశాల 28సంవత్సరాల సుధీర్ఘ ప్రయాణంలో మాతో మాకు తోడుగా ఉండి అన్ని విషయాల్లో మమ్మల్ని ఆశీర్వదిస్తూ ఉన్నటువంటి విద్యార్ధినీ విద్యార్ధులకు వారి కుటుంబ సభ్యులకు మరియు పత్రికా మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఈ అటానమస్ స్టేటస్ ద్వారా మా మీద గురుతర బాధ్యత ఏర్పడిందని, యుజిసి మామీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్ధులకు నాణ్యమైన విద్యను అందించే దిశలో ముందుకు వెళ్ళడానికి పునరంగితమవుతున్నామని, ఇప్పటి నుంచి ఈ యొక్క నూతన బాధ్యతలలో మీ అందరి సహాయ సహకారాలతో కళాశాల ముందుకు వెళ్ళడానికి మీ యొక్క చల్లని దీవెనలు కళాశాల అభివృద్ధికి తద్వారా చదువుకుంటున్న విద్యార్ధులకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సయ్యద్ ఖాశిం, వివిధ విభాగాధిపతులు డాక్టర్ సాధు నాయక్, ఆది సత్యనారాయణ, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ కె డానియేల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



**తాళ్లూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**
మండలంలోని పలు గ్రామాలలోని చర్చిల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు క్రైస్తవ సోదరులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. క్రీస్తును స్తుతిస్తూ సామూహిక ప్రార్థనలు చేశారు. మండలంలోని నాగంబొట్లపాలెంలో అపోస్టలిక్ ఫుల్ గాస్పెల్ చర్చిలో పాస్టర్ సామ్యేల్ లాన్స్ లాట్ ప్రభువు మానవాళికి ఇచ్చిన సందేశాన్ని పాస్టర్ చదివి వినిపించారు. శాంతి బోధనలతో ప్రపంచాన్ని ప్రభావితం చేసిన మహనీయుడు ఏసుక్రీస్తు అంటూ క్రైస్తవ సోదరులు నినదించారు. క్రీస్తు పునరుత్థానంతో మానవ చరిత్రలో నవశకం ప్రారంభమయ్యిందన్నారు. క్రైస్తవ సోదరులు క్రీస్తును స్తుతిస్తూ ప్రార్థనలు చేశారు. ప్రదర్శనలో పలు క్రైస్తవ సంఘాలు, చర్చిల నిర్వాహకులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలను ఎస్సై అజయ్‌బాబుకు అందజేసిన టీడీపీ నేతలు




**సంతనూతలపాడు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలంలోని రుద్రవరం గ్రామానికి సంబంధించిన 50 వేల రూపాయలు విలువ చేసే సీసీ కెమెరాలను సామాగ్రిని రుద్రవరం గ్రామ టీడీపీ నాయకులు మన్నం సుబ్బారావు,తాళ్లూరు శేషారావు,సిరిగిరి కిరణ్‌లు శుక్రవారం సాయంత్రం సంతనూతలపాడు పోలీసుస్టేషన్లో ఎస్సై వెజెండ్ల అజయ్‌బాబుకు అందజేశారు. రుద్రవరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులను ఆదర్శంగా తీసుకొని మండలంలో ప్రతి గ్రామంలో స్థానిక నాయకులు,దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలను అందజేయాలని ఎస్సై అజయ్‌బాబు కోరారు. నేరాలు,చోరీలు ప్రమాదాలు ఘటనలు వీటిద్వారా తేలిగ్గా గుర్తించవచ్చని ఆయన పేర్కొన్నారు.సీసీ కెమెరాలను కేబుల్ వైర్, వీసీఆర్ నెట్‌లను ఎస్సై అజయ్‌బాబుకు టీడీపీ నేతలు అందజేశారు.

## చౌకదుకాణ డీలర్ చల్లా మల్లికార్జునరావు కుమార్తె రాజేశ్వరి వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యేలు



**కొనకనమిట్ల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**
మండలంలోని కాట్రగుంట పంచాయతీ తిన్నిర్లవారిపల్లెకు చెందిన చౌకధర దుకాణ డీలర్ చల్లా మల్లికార్జునరావు కుమార్తె రాజేశ్వరి వివాహ కార్యక్రమానికి మార్కాపురం, గిద్దలూరు, కంభం నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు కేపీ కొండారెడ్డి, జంకె వెంకటరెడ్డి, అన్నా వెంకట రాంబాబులు పలువురు నాయకులు శుక్రవారం హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ, జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, వైసీపీ మండల కన్వీనర్ మోరా శంకరరెడ్డి, వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి రేగుమల్లి, చిన్నారికట్ల సింగిల్ విండో అధ్యక్షులు కామసాని వెంకటేశ్వరరెడ్డి, ఉడుముల కాశిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఉన్నం శ్రీను, ఎంపీటీసీ కొండ్రు వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు పాతకోట వెంకటరెడ్డి, పి.సిద్దాబత్తిని, లక్ష్మి,వెంకటేశ్వర్లు, ప్రకాష్‌రెడ్డి,నాయకులు కే.దిబ్బారెడ్డి, వై.తిరుపతిరెడ్డి, ఎల్‌పీ వెంకటేశ్వర్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ క్షీర భావనారాయణ స్వామి నూతన రథం నిర్మాణ పనులు

### పరిశీలించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ


**బాపట్ల,ఏప్రిల్17,ప్రభాతవార్త**
బాపట్ల పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుందరవల్లి రాజ్యలక్ష్మీ సమేత శ్రీ భావనారాయణ స్వామి నూతన రథం నిర్మాణ పనులను బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పరిశీలించారు. శుక్రవారం స్థానిక భావన్నారాయణ స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన నూతన రథం గోపురం ఏర్పాటుకు కొబ్బరికాయ కొట్టి పనులు



ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెలలో జరిగే శ్రీ క్షీర భావనారాయణ స్వామి తిరువాళ్ళ మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవలు

**కర్లపాలెం,ఏప్రిల్17,ప్రభాతవార్త**
అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం ఎంవిరాజుపాలెంకు చెందిన పేద కుటుంబంకు 10 కేజీలు బియ్యం



అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛందోలు ఆయుబ్ ( రిటైర్డ్ ఆర్మీ ),షేక్ ఇబ్రహీం, రియాజ్ బేగ్, గఫూర్ తదితరులు పాల్గొన్నారు .

# మురికి కూపంగా ప్రధాన వీఐపీ రహదారి పట్ల ప్రజలు నిరసన

**- మాగాణిని తలపిస్తున్న ప్రధాన వీఐపీ రహదారి - అంటు వ్యాధులతో గగ్గోలు పెడుతున్న ప్రజలు**

**సంతనూతలపాడు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని ప్రధాన వీఐపీ రహదారి హైస్కూల్ రోడ్డు చర్చి జంక్షన్ వద్ద మురికి నీరు రహదారిపై తరచూ ప్రవహించడంతో స్థానిక ప్రజలు శుక్రవారం సాయంత్రం నిరసన వ్యక్తం చేశారు. దీని వల్ల ఒక పక్క ప్రమాదాలు, మరొక పక్క అంటూ వ్యాధులతో ప్రజలు రోగాల భారిన పడుతున్నారని స్థానికులు, వాహన దారులు వాపోతున్నారు. పశువుల ఆసుపత్రి నుండి విద్యుత్ శాఖ కార్లాయయం, కొణిజేడు డొంక వరకు సైడు కాలువలు పేరుకుపోయాయి. దీంతో చర్చి సెంటర్లో నేరుగా కాలువల్లో వచ్చే మురికి నీటిని గృహ వాసులు, చర్చి వారు ప్రధాన రహదారిపై వదిలి వేశారు. దీంతో చర్చి సెంటర్ జంక్షన్‌లో ప్రధాన రహదారి మాగాణిని తలపిస్తుంది. వర్షం పడితే ఈ రహదారిలో ప్రయాణం మరింత ప్రమాకరంగా మారిపోతుంది. ఈ ప్రధాన వీఐపీ రహదారిగుండా మండల పరిషత్ కార్యాలయం, విద్యుత్ కార్యాలయం, వ్యవసాయశాఖ, సాగర్ కాలువల కార్యాలయం, వెలుగు, ఎన్‌ఆర్‌ఈజీఎస్, కార్యాలయాలు కలవు. పలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేవారు ఈ మురికి కూపంగా మారిన రహదారిపైనే పయనించాల్సి ఉంది. అంతే కాకుండా ఈ ప్రాంతంలో పలు కాలనీ ప్రజలు ఈ రహదారిపైనే పయనించాలి. సైడు కాలువలను పునరుద్ధరించి మురికి నీరును దిగువకు పారుదల చేసి అంటు వ్యాధులు నుండి మరొక పక్క ప్రమాదాల నుండి వాహన దారులను, ప్రజలను విముక్తి కలిగించాల్సిందిగా ఈ సందర్భంగా నిరసనలో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సంతనూతలపాడు టీడీపీ అధ్యక్షులు బొడ్డు శంకర్‌బాబు, మండల టీఎన్టీయుసీ అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, మండల టీడీపీ ఎస్సీ



సెల్ ప్రధాన కార్యదర్శి వంకాయలపాటి కోటేశ్వరరావు, స్థానిక టీడీపీ నాయకులు కొప్పోలు శ్రీనివాసరావు, కొత్తపల్లి పద్మ, స్థానిక కాలనీ నేతలు, కొత్తపల్లి శ్రీను, హైమావతి, డి.శేషమ్మ, కే.వెంకాయమ్మ, రత్తమ్మ, ఆదిలక్ష్మీ, భాను, అల్లూరమ్మ, చర్చి పాస్టర్ ఎఫ్రయం తదితరులు పాల్గొన్నారు.

**రూ.1.45 కోట్లతో రహదారిలు, సైడు కాలువలకు ఆర్‌అండ్‌బి శాఖ నిధులు మంజూరు :**

సంతనూతలపాడు పశువుల ఆసుపత్రి నుండి కొణిజేడు డొంక వరకు, పోలీసు స్టేషన్ నుండి, బ్రహ్మంగారి గుడి వరకు రహదారి, సైడు కాలువలకు కోటి 45 లక్షల రూపాయలతో నిధులు మంజూరైనట్లు ఆర్‌అండ్‌బి అధికారులు చెబుతున్నారు. ఇవి టెండర్ రూపంలో ఉన్నట్లు ఆయా శాఖల వారు చెబుతున్నారు. దీనికి మోక్షం ఎప్పుడు కలుగుతుందోనని వేచి చూడాల్సి ఉంది.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్సై అనుక్



**పొన్నలూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పొన్నలూరులో శుక్రవారం ఎస్సై అనుక్ వాహనాలను తనిఖీ చేశారు. ఆయన వాహనదారులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఆర్‌సీ ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే కఠిన చర్య తప్పవని, ద్విచక్ర వాహనంపై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇద్దరు కంటే ఎక్కువ వెళ్లరాదని, అలాగే ట్రాక్టర్లు నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా, ట్రాక్టర్ ట్రక్కు డోర్లు కోజ్ చేసి పొగాకు గాని ఏదైనా వస్తువులు తీసుకెళ్లేటప్పుడు డోర్ క్లోజ్ చేసి తీసుకొని వెళ్లాలని కట్టెల లోడ్‌తో వచ్చే ట్రాక్టర్లు రాత్రి సమయంలో ఎదుటి వాహనాలకు తప్పనిసరిగా డిప్పు కొట్టి వెనుకవైపు లైట్ అమర్చుకోవాలని ఆయన డ్రైవర్లకు తెలియజేశారు. రైతు కూలీలతో మాట్లాడుతూ ఆటోలో కానీ ట్రాక్టర్ ఎక్కేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆటోలో వెళ్లేటప్పుడు ఎక్కువ మంది కూర్చోకుండా సరిపడా ఖాళీ ఉంటే కూర్చోవాలని మన కోసం మన కుటుంబం కోసం తగు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ట్రాక్టర్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, రైతు కూలీలు పాల్గొన్నారు.

## సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 136 వాహనాలు సీజ్

- 14 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు
- 268 వాహనాలకు చలానాలు
- అక్రమ రవాణా, నేరాల నియంత్రణ లక్ష్యంగా వాహన తనిఖీలు
- వాహనదారులు ప్రతి ఒక్కరు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల,ఏప్రిల్17,ప్రభాతవార్త**
అక్రమ రవాణా, నేర నియంత్రణ లక్ష్యంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు.గురువారం రాత్రి 9:00 నుండి 11 గంటల వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు నిర్వహించారు. చీరాల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్, బస్టాండ్ సెంటర్, పేరాల గేటు వద్ద, ఈపురుపాలెంలో, బాపట్ల పట్టణంలోని చీలు రోడ్లో జరిగిన వాహన తనిఖీలలో ఎస్పీ స్వయంగా పాల్గొని వాహన తనిఖీలు నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్పీలు, ఏఆర్ డి.ఎస్.పి, ట్రైనీ డిఎస్పీలతో కలిసి జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు అడ్డుకట్ట వెయ్యడానికి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు ప్రవేశించకుండా నిరోధించటానికి, నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు, సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవడానికి ప్రజల్లో భద్రతా భావాన్ని పొందించడానికి, అక్రమ రవాణాను కట్టడి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ఆకస్మికంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహన తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలను ఎంచుకొని జిల్లాలోని 31 ప్రదేశాలలో, 3799 వాహనాలను తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 136 అనుమానిత వాహనాలను సీజ్ చేశామన్నారు. 268 వాహనాలకు చలానాలు విధించామని,మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 14 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని వారిని సంబంధిత కోర్టులో హాజరుపరుస్తామన్నారు.ప్రజలు రోడ్డు భద్రత నియమాలను, వాహన చట్టాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కారులలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనదారులు సంబంధిత ధ్రువపత్రాలను కలిగి ఉండాలన్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కట్టడికి ఇటువంటి ఆకస్మిక తనిఖీలు చేస్తూ ఉంటామని తెలిపారు. జిల్లాలో నేరాలను నియంత్రించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ తీసుకునే చర్యలకు జిల్లా ప్రజలు సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో బాపట్ల రూరల్ సిఐ శ్రీనివాసరావు,ఎస్ఐ శ్రీనివాసరావు,సిబ్బంది తనిఖీలు నిర్వహించి సరియైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి అపరాద రుసుము విధించారు.

## పెదవడ్లపూడిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**మంగళగిరి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**
మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను టిడిపి నాయకులు అందజేశారు.పెదవడ్లపూడి గ్రామానికి చెందిన సాదం వెంకయ్యమ్మ కి రూ.60,000/, రూపాయల చెక్కును, మోపర్తి నాగేశ్వరావు కు రూ.37,878/ రూపాయాల చెక్కును, మొత్తం రూ.97,878/రూపాయలను అందజేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రి స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోటపార్ధసారధి , మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్,రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్, గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య సీనియర్ నాయకులు మాదల రమేష్ బాబు, జాలాది సందీప్,చిట్టి బొమ్మ వెంకటేశ్వరావు, మీనిగా వెంకటేష్, బొర్రా శ్రీకాంత్, గడ్డిపాటి సాంబశివరావు, కంచర్ల బద్రి, షేక్ బాజీ, బుర్ర ధనరాజ్,ఓంకార్, తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ షాపులో చోరీ

**మద్దిపాడు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**
స్థానిక మండల కేంద్రంలోని మెడికల్ షాపులో గురువారం అర్ధరాత్రి చోరీ జరిగిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. మద్దిపాడు పోలీసులు తెలిపిన సమాచారం మేరకు.. స్థానిక మండల కేంద్రంలోని కడియాల యానాదయ్య జూనియర్ కళాశాలకు వెళ్లే మార్గంలోని ఎస్సీ హాస్టల్ కి ఎదురుగ ఉన్న కాంప్లెక్స్ నందుగత కొన్ని సంవత్సరాల నుంచి వరసిద్ధి వినాయక మెడికల్ షాపు నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి 10గంటలకు దుకాణానికి తాళాలు వేసి మూసివేశారు. ఉదయం లేచి చూసేసరికి షట్టర్ తాళాలు పగలగొట్టి క్యాష్ బాక్స్‌ను కూడా ధ్వంసం చేసి అందులో వస్తువులు చెల్లాచదురుగా పడి ఉండడంతో పాటు అందులో దాచిన రూ.25000 నగదు చోరీకి గురి అయినట్లు నిర్వాహకులు తెలిపారని స్థానిక ఎస్సై బి.శివరామయ్య తెలిపారు. ఈ సంఘటనపై మెడికల్ షాపు నిర్వాహకులు మద్దిపాడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మద్దిపాడు పోలీసు వారు క్లూస్ టీం ను పిలిపించి వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.శివరామయ్య తెలిపారు.

## అక్రమంగా చెట్లు, పూరిగుడిసె ధ్వంసంపై

### పోలీసు స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్యే సోదరుడు ఫిర్యాదు



**కొనకనమిట్లపాడు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**
చిన్నారికట్ల జంక్షన్ సమీపంలోని 78/2 సర్వే నెంబరులో తమ భూమిలోని కొంత భాగంలో వేసిన పూరి గుడిసె, వేప చెట్లు పిన్సింగ్‌ను ఉడుముల దశరధ రామిరెడ్డి, శంకర్‌రెడ్డి తో టామోనీ జేసీబీ డ్రైవర్ అప్పలనాయుడు ధ్వంసం చేశారని మాజీ ఎమ్మెల్యే సోదరుడు ఉడుముల జగన్‌మోహన్‌రెడ్డి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తనకు పూర్వీకుల నుంచి సంపాదించుకుని తదనంతరం మా తల్లి ఉడుముల ఆదిలక్ష్మమ్మ నుంచి భూమిని పొందానని, పొగాకు సాగు చేశానని పేర్కొన్నారు. 50 సెంట్ల స్థలంలో హెచ్‌పీసీఎల్ పెట్రోల్ బంకుకు లీజుకు ఇచ్చానని, న్యాయవాది లక్ష్మీరెడ్డి ప్రొద్భలంతో వేపచెట్టును తొలగించడంతో పాటు ప్రిన్సింగ్‌ను ధ్వంసం చేశారని, సుమారు రూ.2లక్షలుకు పైగా నష్టం వాటిల్లిందని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## జర్నలిస్టు సమస్యలపై ఐక్యంగా ముందుకు సాగుదాం

**- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వానపల్లి బ్రహ్మానాయుడు**

**మంగళగిరి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**
మంగళగిరిలో దీర్ఘకాలంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులందరినీ ఏకతాటిపైకి నడిపించి ఐక్యంగా కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన మంగళగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వానపల్లి బ్రహ్మానాయుడు, ప్రధాన కార్యదర్శి బందెల దయాకర్ లు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష ్యంగా ముందుకు వెళ్తామన్నారు. ఇందులో ప్రధానంగా ఇళ్ల స్థలాల సాధన,హెల్త్ ఇన్సూరెన్స్, జర్నలిస్ట్ పిల్లలకు స్కూల్ ఫీజు రాయితీ, ప్రమాద బీమా వంటి తదితర ప్రయోజనాలను పొందేందుకు కృషి చేస్తామన్నారు. జర్నలిస్టులు ఇబ్బందుల్లో ఉంటే సహాయం అందించేందుకు ఒక సంక్షేమ నిధిని ఏర్పాటు చేసేందుకు యోచిస్తున్నట్లు చెప్పారు. మరి కొద్ది రోజుల్లో ఐటీ విద్యా శాఖల మంత్రి స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్ ను నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఆధ్వర్యంలో జర్నలిస్టులు అందరూ మర్యాదపూర్వకంగా కలవడం జరుగుతుందని తెలిపారు.మంగళగిరి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిమంగళగిరి ప్రెస్ క్లబ్. నూతన కార్యవర్గాన్ని గురువారం మధ్యాహ్నం పట్టణంలోని మెయిన్ బజార్ నందు గల ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా వానపల్లి బ్రహ్మానాయుడు, ప్రధాన కార్యదర్శిగా బందెల దయాకర్, కోశాధికారిగా బత్తుల సాంబశివరావు, గౌరవాధ్యక్షులుగా కూరపాటి మురళి రాజు, ఉపాధ్యక్షులుగా షేక్ సుభాని, మట్టుకొయ్య కృష్ణ, బాపనపల్లి శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా నువ్వుల శ్రీహరి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి.మల్లేశ్వరరావు, కార్యదర్శులుగా దొప్పలపూడి రాము, మెడకాయల మస్తాన్,మంచికలపూడి సిరిబాబు, సహాయకార్యదర్శులుగా చెదలవాడ సాయిచంద్, నాయుడు నాగరాజు, గండికోట దుర్గారావు,లను ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులుగా శిరందాసు విజయ భాస్కర్,విడేల సాయి శ్రీనివాస్, కె.అభిరామ్ కృష్ణారెడ్డి, ఎం శివనాగిరెడ్డి, బత్తెన శ్రీనివాసరావు,ఆరేపల్లి రాజు, వేముల రాంబాబు, తిరుమల శెట్టి శ్రీనివాసరావు,మద్దెల కిషోర్, ఉద్దంటి రమేష్, పి.రమేష్ కె.వెంకటేష్, శివరాత్రి శ్రీనివాసరావు, బందారు సాంబ,జీవై సాయి కృష్ణ ,చిన్ని కాజా లను ఎన్నుకున్నారు.ప్రెస్‌క్లబ్ గౌరవ సలహాదారులుగా కొలికిపూడి రూఫస్,శిరందాసు నాగార్జున, త్రిపురమల్లు సతీష్, ఎన్వి శివన్నారాయణ, గోరంట్ల లక్ష్మీనారాయణ,శిరందాసు శ్రీనివాసరావు, ఈపూరి రాజారత్నం, ఐ.వెంకటేశ్వరరెడ్డి,అన్నవరపు ప్రభాకర్, అవ్వారు శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వక్ఫ్ సవరణ చట్టం ఉపసంహరణ కోసం ఉద్యమించిన ముస్లింలు ..

### - వక్ఫ్ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**మార్కాపురం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ, వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే ఉప సంహరించాలని డిమాండ్ చేస్తూ వక్ఫ్ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో భారీ శాంతియుత ర్యాలీని నిర్వహించారు, శుక్రవారం ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు అన్నీ మసీదుల నుండి కంభం బస్టాండ్ సెంటర్లోని ముస్లిం షాది ఖానా గ్రౌండ్ కు చేరుకొని, కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ షేక్ అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగంపై మైనార్టీల హక్కులపై దాడి లాంటిదని అన్నారు మతపరమైన చీలికలకు కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని పేర్కొన్నారు, సవరించిన చట్టం ప్రాథమిక సూత్రాలకు విజాతం కలిగిస్తే ఎలా ఉన్నాయని సవరించిన చట్టం ముస్లిం మేతరులకు వక్ఫ్ బోర్డు లో చేర్పించి ముస్లింలకు గల రాజ్యాంగ హక్కును అణుగదొక్కే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని అన్నారు, వక్ఫ్ అంటే ముస్లింలు దేవుడిపై భక్తితో దానం చేస్తే ఆస్తి అని, భారత రాజ్యాంగంలోని 26వ అధికరణం ప్రకారం ప్రతి మతానికి చెందిన వారు తమ మతపరమైన అవసరాల కోసం సంస్థలను స్థాపించుకునే హక్కు కలిగి ఉన్నారని, దీని ప్రకారమే 1995 నాటి వక్ఫ్ బోర్డు చట్టం ఉనికిలోనికి వచ్చిందని, ఇందులో యాజమాన్య హక్కు ఉండదని గుర్తు చేశారు, దాత ఉద్దేశాన్ని అనుసరించి దానం చేసిన ఆస్తిని సం సంక్షి ంచడమే బోర్డు బాధ్యత అని అన్నారు వక్ఫ్ బోర్డు చట్టాన్ని విచ్ఛిన్నకరంగా మార్చేందుకు మోడీ ప్రభుత్వం పూనుకున్నదని అన్నారు అన్ని మతాలకు సమానంగా చూడాలన్నది భారత రాజ్యాంగం నిర్దేశం అని పాలకులు ప్రాథమిక కర్తవ్యం ప్రాథమిక సూత్రం కూడా ఇదేనని కానీ మోడీ నేతృత్వంలో కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం దీనిని ధిక్కరించి ముస్లింల అణచివేతకు దురుద్దేశ పూరితంగా సవరణ చట్టం తీసుకువచ్చిందని తక్షణమే ఈ చట్టాన్ని ఉపసంహరించాలని కోరారు పూర్తిస్థాయిలో చట్ట ఉపసంహరణ జరిగేంత వరకు వక్ఫ్ బోర్డు పరిరక్షణ జేసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, మీర్జా సబ్దర్ అలీ బేగ్, మీర్జా షంషేర్ అలీబేగ్, ఇస్మాయిల్,అబ్దుల్ రజాక్,షేక్ కరిముల్లా,జాబీర్ బెగ్, సిపిఐ సిపిఎం మరియు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు




## పుట్టవారిపాలెం కూడలిలో పోలీసులు వాహనాల ఆకస్మిక తనిఖీ

### - రాష్ట్ర వ్యాప్తంగా వాకా బంది - సీఐ వెంకట్రావు



**అద్దంకి రూరల్ (సంతమాగులూరు)ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

రెండు తెలుగు రాష్ట్రాలకు, రాష్ట్రంలోని రెండు ప్రధాన రహదారులకు కూడలి ఐన సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం కూడలిలలో గురువారం రాత్రి సమయం లో పోలీసులు వాహనాల ఆకస్మిక తనిఖీ చేపట్టారు. అద్దంకి-నారెకట్‌పల్లి, గుంటూరు-కర్నూలు రహదాలలో ప్రయాణించే అన్ని వాహనాలను పోలీసులు తనిఖీ చుపట్టారు. సంతమాగులూరు సీఐవెంకట్రావు, ఎస్సై పట్టాభిరామయ్యల ఆద్వర్యంలో సర్కిల్ పరిధిలోని సంతమాగులూరు, బల్లికురవ పోలీస్టేషన్ల సిబ్బంది తనిఖీలలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా సీఐ వెంకట్రావు మాట్లాడుతూ నేర నియంత్రణలో భాగంగా ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాపితంగా ఏక కాలంలో రోడ్లపై ప్రయాణించే వాహనాలన్నింటిని తనిఖీ చేసే విధంగా వాకా బందీ చేపట్టినట్లు తెలిపారు.



## ఘనంగా గుడ్ ఫ్రైడే పర్వదిన వేడుకలు

**బల్లికురవ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

గుడ్‌ఫ్రైడే పర్వదిన వేడుకలు శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మానవాళి చేసిన పాపాలకు ఏసుక్రీస్తు తన ప్రాణాలను ఫణంగా పెట్టారని, శాంతి, కరుణ, మానవత్వం మూర్తిభవించిన మహా వ్యక్తి ఏసుక్రీస్తు అని ప్రార్థన మందిరాల్లో పాస్టర్లు వివరించారు. మండలంలోని బల్లికురవ, చెన్నుపల్లి, ఉప్పుమాగులూరు, వైదన, నక్కబుక్కలపాడు, అంబడిపూడి, గుంటుపల్లి, కొమ్మినేనివారిపాలెం గ్రామాలలో ఈ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బల్లికురవలో ప్రార్థన మందిరం దగ్గర నుండి గీతాలను ఆలపిస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీగా కొనసాగుతూ ప్రార్థనలు నిర్వహించారు.



## రామసముద్రం తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు



**త్రిపురాంతకం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

మండలంలోని రామసముద్రం గ్రామం నందు ఎంతో భక్తిశ్రద్దలతో గుడ్‌ఫ్రైడే వేడుకలను చాలా ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక సంఘ కాపరి శాంసన్ అధ్యక్షతన ఉదయం 10గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు జరిగింది. గుడ్‌ఫ్రైడేకు సంబంధించిన ప్రభువైన యేసుక్రీస్తు సిలువ మీద పలికి ఏడు మాటలను మాట్లాడుటుకు ఏడుమంది విశ్వాసులు ఎన్నుకొని ఏసుక్రీస్తు ప్రభువు సిలువపైన పలికిన మాటలను వివరించారు. కూడిక ప్రారంభంలో మొదటి ప్రారంభ ప్రార్థన జినుకూటి పెద్ద అక్కులయ్యతో ప్రారంభించి ఆ తరువాత మొదటి మాట జినుకూటి ఎజ్రా, రెండవ మాట రాజేశ్వరి, మూడవ మాట పాస్టరమ్మ, సునీతమ్మ మాట్లాడి ముగించగా కొద్దిపాటి విరామంలో యూత్ వారు ఏర్పాటు చేసిన చల్లని పానీయం సేవించిన తర్వాత తిరిగి 10నిమిషాలకు కూడిక ప్రారంభించి నాల్గవ మాటను జినుకూటి భాస్కర్ ఎంతో అర్ధవంతంగా వివరించడం చూసి విశ్వాసులు ఆశ్చర్యం వ్యక్తం చేయడం గమనార్హం. కారణం ఎలాంటి చదువు లేకపోయినా చక్కగా వివరించారు. ఐదవ మాటలు చీరాల స్లామన్, ఆరవ మాటను జినుకూటి చందు, ఏడవమాటను సంఘ కాపరి అయిన శాంసన్ వివరించి ముగింపు ప్రార్థన ఆశీర్వాదంతో ప్రార్థన కూడికను ఇంచుమించు మూడుగంటలకు ముగించడం జరిగింది. ఆ తరువాత సంఘస్థులు తయారు చేసిన నిమ్మరసం సేవించి తిరిగి వెరి గృహాలకు వారు వెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు జినుకూటి జాన్ బాబు, జినుకూటి హోషియా, జినుకూటి నాగయ్య, జినుకూటి మోషే, పరిమి ముసలయ్య, కోట యాకోబు మరియు సంఘంలోని విశ్వాసులు, పిల్లలు, పెద్దలు పాల్గొనడం జరిగింది.

## ఏసుక్రీస్తు త్యాగానికి ప్రతీకగా గుడ్‌ఫ్రైడే

### - ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి



**గిద్దలూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

ఏసుక్రీస్తు త్యాగానికి ప్రతీకగా గుడ్‌ఫ్రైడే జరుపుకోవడం జరుగుతుందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి అన్నారు. శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని ఆర్‌సిఎం చర్చి ఆధ్వర్యం లో గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి ఏసుక్రీస్తు సిలువను భుజంపై ధరించి సంఘకాపరులతో కలిసి గిద్దలూరు పట్టణంలోని పుర వీధులలో క్రీస్తు గీతాలాపన గావిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌సిఎం చర్చి నందు సంఘ కాపరులు ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## భారత్ గ్యాస్ గోడౌన్ నందు అవగాహన సదస్సు

**మార్కాపురం రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**





అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా తర్లుపాడు రోడ్డులోని భారత్ గ్యాస్ గోడౌన్ నందు శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. గోడౌన్ నందు సంభవించు అగ్ని ప్రమాదాల గురించి మరియు ముందస్తు జాగ్రత్త చర్యలను అక్కడ ఉన్నటువంటి సిబ్బందికి వివరించడం జరిగింది. ఏదైనా గ్యాస్ లీకేజ్ ఫైర్ సంభవిస్తే దానిని ఏవిధంగా ఆపివేయాలో అక్కడ ఉన్న సిబ్బందికి మరియు గ్యాస్ డెలివరీ బాయ్స్‌కు డెమో ప్రోగ్రాం ద్వారా చేసి చూపించడం జరిగింది. అదేవిధంగా గ్యాస్ గోడౌన్ యాజమాన్యానికి జాగ్రత్త చర్యలను తెలియజేయడం జరిగింది. గోడౌన్ క్రింద మరియు పైభాగాలలో వెంటిలేషన్ సరిగ్గా ఉండే విధంగా చూసుకోవాలని, గోడౌన్‌కు ఎటువంటి ఎలక్ట్రిసిటి సప్లై లేకుండా ఉండాలని, అదేవిధంగా అక్కడ ఉన్నటువంటి ఫైర్ ఎక్స్‌టింగుషర్స్ పనిచేసే విధంగా మరియు ఫైర్ బకెట్స్ నందు తగినంత ఇసుక మరియు నీరు ఉండే వింగా ఎప్పుడు చెక్ చేసుకుంటూ ఉండాలని, గోడౌన్ పరిసర ప్రాంతాల్లో సిగరెట్, బీడి వంటి వాటిని తాగకుండా నో స్మోకింగ్ బోర్డును ఏర్పాటు చేయాలని, గ్యాస్ డెలివరి బాయ్స్‌కు గ్యాస్ సిలిండర్ ఫుల్ డెలివరీ చేసేటప్పుడు సిలిండర్‌ను ఒకసారి చెక్ చేసుకుని డిస్ట్రిబ్యూషన్ చేయాలని, వాచస్ కానీ, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే వాటిని పరిష్కరించాలని తెలియజేయడం జరిగింది. సిబ్బందికి కరపత్రాలను పంచి అందులోని జాగ్రత్తల గురించి మరొకసారి వారికి వివరించడం జరిగింది.


## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

**మార్కాపురం రూరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

పట్టణంలోని ఏబిఎం కాంపౌండ్‌లో గల తెలుగు బాప్టిస్ట్ చర్చిలో గుడ్‌ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంఘ కాపరి రెవరెండ్ పలుకూరి అమృతేజ్ వాక్య సందేశం అందించారు. సర్వమాణి పాపాల నిమిత్తం ప్రభువైన ఏసుక్రీస్తు సిలువల తనప్రాణం అర్పించారని ఆయన అన్నారు. సిలువపై పలికిన ఏడు మాటలను సంఘస్తులు ధ్యానించారు. చర్చి క్వయర్ సభ్యులు ప్రత్యేక పాటలను ఆలపించారు. గుడ్‌ఫ్రైడే కార్యక్రమంలో చర్చి అధ్యక్షులు దేవరకొండ సామ్యూల్, ఉపాధ్యక్షులు గుర్రడం అర్ధర్, సెక్రటరీ పులుకూరి జయరావు, కోశాధికారి సి.రామస్వామి, కార్యనిర్వాహక సభ్యులు పోలయ్య, బాబి, సతీష్, ప్రదీప్, సుజాత, విజయకుమారి,సండే స్కూల్ సూపరింటెండెంట్ గంగాభవాని, విబిఎస్ డైరెక్టర్ సుస్మిత, యూత్ డైరెక్టర్ సౌమ్య, కో డైరెక్టర్ వరప్రసాద్ సంఘ సభ్యులు వి కిరణ్, గండి జయపాల్,సిహెచ్ నెహన్య,టిఎస్ జైపాల్, శ్యాంప్రకాష్,జాన్ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పులి వారి వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా



**రాచర్ల, ఏప్రిల్ 18 ,ప్రభాతవార్త**

మండలంలోని చోళ్ళవీడు గ్రామానికి చెందిన పులి రమణ సరస్వతి దంపతుల కుమార్తె వైదేహీ వివాహం సాయితేజతో శుక్రవారం చోళ్ళవీడు గ్రామంలో జరిగింది. ఈ వివాహ వేడుకలో గిద్దలూరు మాజీ శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపి ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేడుకలకు హాజరైన రాంబాబుకు రమణ సరస్వతి దంపతులతోపాటు స్థానిక పెద్దలు, వైసిపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముదుగా ఆయన పెళ్లి మండపం వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన వారు ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్నారు.

## పాస్టర్లకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్

**దొనకొండ,ఏప్రిల్ 18,ప్రభాతవార్త**

గుడ్ ఫ్రైడే సందర్భంగా పాస్టర్లకు శుభవార్త. గౌరవవేతనం విడుదలకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం. 2024 మే నుంచి నవంబర్ వరకు గౌరవ వేతనం విడుదల చేస్తూ ఉత్తర్వులు. ఒక్కొక్క పాస్టర్ కు రూ. 35,000 చొప్పున లబ్ధి.

### నేడు వక్ఫ్ చట్ట సవరణకు నిరసనగా సంతమాగులూరులో శాంతియుత ర్యాలీ

**అద్దంకి రూరల్ (సంతమాగులూరు)ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్‌బోర్డు చట్టసవరణకు నిరసనగా సంతమాగులూరులో శనివారం మద్యాహ్నం 2.0 గంటల నుండి 4,0 గంటల వరకు మండల స్థాయి ముస్లిం సోదరులు, సానుబూతిపరుల ఆద్వర్యంలో శాంతియుత ర్యాలీ చేయనున్నట్లు ముస్లిం ఐఖ్య వేదిక తెలిపింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ముస్లిం సోదరులు, సానెబూతిపరులు, మద్దతుదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

### వ్యాపారులు రహదారిపైకి వస్తే ఉపేక్షించేది లేదు - ఎస్సై నాగరాజు

**బల్లికురవ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**




స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో వ్యాపారలు రహదారి పైకి వచ్చి వ్యాపారం చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని ఎస్సై నాగరాజు హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం అయినా కూడలిలోని వ్యాపారులకు సూచనలు చేశారు. సిమెంటు రోడ్డు నుండి మార్జిన్‌కు ఆరు అడుగుల అవతలే వ్యాపారాలు కొనసాగాలన్నారు. వాహనాల రాకపోకలకు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా వ్యాపారాలు కొనసాగాలన్నారు. ఒక వైపు వ్యాపారులు, రోడ్డుకు రెండు వైపులా ద్విచక్ర వాహనాలను నిలిపితే మిగిలిన వాహనాలు ఎలా ప్రయాణిస్తాయి అన్నారు. దుకాణదారులు సైతం తమ దుకాణాల ముందు ద్విచక్రవాహనాలు నిల్పకుండా చూసుకోవాలన్నారు.

## చికిత్స పొందుతూ ఉపాధి హామీ కూలీ మృతి

**బల్లికురవ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



మండలంలోని కొండాయపాలెం గ్రామంలో గత మంగళవారం ఉపాధి హామీ పనిలో పాల్గొని అనారోగ్యానికి గురైన తన్నీరు శ్రీనివాసరావు(45) గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతూ గురువారం మరణించాడు. మృతునికి భార్య ఇరువురు కుమారులు ఉన్నారు. వ్యవసాయ కూలి కుటుంబం అయిన శ్రీనివాసరావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఉపాధి హామీ కూలీలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రమాదాల నివారణకు అవగాహనే ముఖ్యం

### - అగ్నిమాపకశాఖాధికారి



**యర్రగొండపాలెం,ఏప్రిల్18,ప్రభాతవార్త**

ప్రమాదాల నివారణలో అవగాహనే ముఖ్యమని అగ్నిమాపకశాఖాధికారి మాల్యాద్రి సూచించారు. య ర్రగొండపాలెం పట్టణంలోని పలు పెట్రోలు బంకుల వద్ద శుక్రవారం అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. కొలుకుల రోడ్డులో ఉన్న భవాని గ్యాస్ గోడౌన్ వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.వారికి కరపత్రలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అగ్నిమాపకఅధికారి మాట్లాడుతూ అతి జాగ్రత్తవల్ల,అజాగ్రత్తవల్ల జరిగే అగ్నిప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.డెమోద్వారా ప్రమాదాల నివారణపై గ్యాస్ సిబ్బందికి అవగాహన కల్పించారు.ప్రమాదాలు సంభవించినప్పుడు ఏవిధంగా స్పందిచాలి,ప్రమాదాలను ఏ విధంగా నివారించాలన్న విషయాలపై వివరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఓ డి.మల్యాద్రి, ఎల్ఎఫ్ సిహెచ్.కాశివిశ్వనాధం, వి.వెంకటేశ్వర్లు,సిహెచ్‌వి.రవిబాబు,క్రిష్ణనాయక్,వి.పూర్ణచంద్రరెడ్డి,యం.బి.రామంజినాయక్, బి.ఆంజనేయులు,డి.ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

**వెలిగండ్ల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



శుక్రవారం మండలంలో గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వెదుళ్ళచెరువు గ్రామంలో గల దేవుని కొండపై సంఘస్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రీస్తు బోధించిన పలు అంశాలను సంఘ కాపరులు బోధించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం గజిట్ జారీ పట్ల

### టీడీపీ రాష్ట్ర నేత స్వాములు హర్షం

**సంతనూతలపాడు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం గజిట్ జారీ చేయడం పట్ల టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు హర్షంవ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన 2025 వర్గీకరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోద ముద్ర వేయడం శుభపరిణామన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులకు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ధన్యవాదాలు తెలిపారు.

# వేసవి తాపం తీర్చుకుంటున్న వానర సేనలు

**పామూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న అత్యధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలకు అత్యధికంగా ఉండటం సహజం. పశుపక్షాదులు, జంతువులకు ఇక ప్రత్యేకంగా మంచినీటి వసతి లేకపోవడంతో అవి జనావాసాల్లోకి, నివాసాల్లోకి వచ్చి చొరబడడం సహజం. శుక్రవారం పామూరు పట్టణంలోని టంగుటూరు రోడ్డులో పాలవ్యాపారం చేసే వ్యక్తి తన బైక్‌ను పక్కన ఆపి టిఫెన్ చేస్తుండగా లీటరు పాల బాటిల్‌ను చోరీ చేసి మరి వనరం సమూహం ఎత్తుకెళ్లి దాహార్తి తీర్చుకున్నాయి. ఈ సంఘటన పలువురికి ఆశ్చర్యం వ్యక్తం చేసింది. రాష్ట్రంలో పెరుగుతున్న వాతావరణ వ్యత్యాసం, ఎండ తీవ్రతకు ఇదొక నిదర్శనంగా నిలుస్తోంది. రాష్ట్రంలో ప్రజలు ఎండ దృష్ట్యా జీవకోటి మనుగడకు ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో వాటికి అవసరమైన ప్రాంతాల్లో నీటి తొట్లను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు

**టంగుటూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



ప్రపంచ క్రైస్తవులు గుడ్ ఫ్రైడేని ప్రత్యేకంగా జరుపుకుంటున్నారు. కులాలకుమతాలకు అతీతంగా ఏసుప్రభు శుభ శుక్రవారం సిలువ వేసి మూడో దినాన మృత్యుంజయులు తిరిగి లేచిన సిలువ మరణ పునరుత్థాన గుడ్‌ఫ్రైడే సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి భక్తిశ్రద్దలతో ప్రార్ధనలు మొదటి మాటగా తండ్రి మీరేం చేయచున్నారు. వీరిని క్షమించమని అని పలికారు. మనం కూడా ఇతరులను క్షమించే విధంగా ఉండాలని మనం కూడా ఇతరులను క్షమించే విధంగా ఉండాలని ఈ వాక్యం తెలియజేస్తుంది. టంగుటూరు మండలంలోని పలు చర్చిలలో యేసును గురించిన సువార్త మానాలి ముఖ్యంగా సిలువలో పలికిన ఏడు మాటలు జ్ఞాపకం తెచ్చుకుని నెమరు వేసుకున్నారు. సందర్భంగా టంగుటూరులోని నూతన ఎరుషలేము క్రైస్తవ ప్రార్ధన మందిరంలో సంఘ పెద్ద గన్నిపూడి సాంబయ్య సిలువలో పలికిన మొదటి మాట పసుమర్తి దేవదాసు వివరించారు. రెండో మాట సాంసన్, మూబో మాట రాజు, నాల్గో మాట అన్నావ్క, ఐదో మాట తలారి విక్టర్, ఆరోమాట కొమ్ము బాలకోటయ్య, ఏడో మాట వేణుమాల బాలయ్య.. ఏడు మాటలను ఏడుగురు విశ్వాసులు గురించి అందింపచేశారు. న్యూలైఫ్ ప్రార్ధన మందిరంలో సుదర్శన్ బాబు సందేశాన్ని





అందించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి విశ్వాసులు భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఆలకూరపాడు గ్రామంలోని తెలుగు బాప్టిస్టు చర్చిలో పుల్లారెడ్డిపాలెంలో సాంసన్ బెంజిమెన్ వ్యాఖ్యోపదేశం చేశారు.


# టంగుటూరు టోల్‌ప్లాజా కార్మికులు సమస్యలు పట్ల యాజమాన్యం మొండివైఖరి వీడాలి

**టంగుటూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

లీవ్ ఎన్ క్యాష్ మెంట్ బకాయిలు, నేషనల్ హోలీ డేస్ బకాయిలు విడుదల చేయాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టంగుటూరు టోల్ ప్లాజా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు దశల వారీగా, ఫిబ్రవరి నెల నుండి నోటీసులు ఇచ్చి తమ సమస్యల పరిష్కరించాలని విన్నవించుకున్నారు, కానీ పీటీవీపీఎల్ యాజమాన్యం వారి సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేసింది. దాంతో గత మూడు రోజులుగా టోల్‌ప్లాజా వద్ద కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అయినా మేనేజ్‌మెంట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరువ చూపకుండా మొండి వైఖరి ప్రదర్శించింది. ఇప్పటికైనా టోల్‌ప్లాజా యాజమాన్యం మొండివైఖరి వీడి తక్షణమే కార్మికులు సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.మోహన్ డిమాండ్ చేశారు. టంగుటూరు టోల్‌ప్లాజా దగ్గర కార్మికులు చేస్తున్న ధర్నా శిబిరానికి హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి కామ్రేడ్ ఆర్.మోహన్ మాట్లాడుతూ కార్మికులకు 2011 నుంచి ఇంత వరకు కార్మికులకు గ్రాడ్యూటీ అమలు చేయలేదని, 2019 నుంచి 2023 వరకు లీవ్ ఎన్కాష్మెంట్ నేషనల్ హాలిడేస్ బకాయిలు విడుదల చేయలేదని పై సమస్యలు పరిష్కరిస్తానని యాజమాన్యం రెండు సార్లు రాతపూర్వకంగా హామీ ఇచ్చి పరిష్కరించలేదని, మొండి వైఖరి ప్రదర్శిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికులతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్షులు కే.వెంకటరావు, ఐఎఫ్‌టీయు జిల్లా నాయకులు కామ్రేడ్ సీహెచ్ తిరుమలరావు, సీహెచ్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# శివు మందిర్‌నూతన గృహ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పందిటి హరీష్


**పామూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



పామూరులో గల సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలకు దాతలు అందించిన సహకారంలో నిర్మించిన నూతన తరగతి గదుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా కనిగిరి నియోజకవర్గ టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు పందిటి హరీష్ హజరయ్యారు. నిర్మాణానికి అవసరమైన నిధులలో హరీష్ సమకూర్చిన నిధులు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని శిశు మందిర్ వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పందిటి హరీష్‌ను పలువురు ఘనంగా సన్మానించారు. పార్టీ పరంగా పేదలకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తూ శిశు మందిర్ అభివృద్ధికి తన వంతు కృషి అందిస్తున్న పందిటి హరీష్ అభినందనీయుడని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పలువురు శిశు మందిర్ వ్యవస్థాపకులు, పలు విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# గుడ్‌ఫ్రైడే సందర్భంగా పురం సెంటర్లో ప్రత్యేక కార్యక్రమం

**టంగుటూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని పురం సెంటర్లో హోలీ క్రాఫ్ట్ చర్చి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్ధన ఏర్పాటు చేసి ఏసుప్రభు మరణాన్ని పునరుత్థానాన్ని విశ్వాసులకు ప్రసంగికుడు హరిప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుప్రభు చేసిన సిలువ త్యాగాన్ని గురించి వివరించారు. విశ్వాసులు, ఇతర సంఘాల పాస్టర్లు పాల్గొన్నారు.



# 19న ఈ చెక్ కార్యక్రమం

**దర్శి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి మూడవశనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 19న మూడవ శనివారం రోజు ఈ చెక్ కార్యక్రమం నిర్వహించాల్సిందిగా తెలియజేయున్నారు. అందులో భాగంగా నగర పంచాయతీ పరిధిలో ఈ వ్యర్థాలు అనగా పనికిరాని సేకరించుట జరుగుతున్నది. కావున పట్టణ పరిధిలోని ఈ వ్యర్థాలను ప్రజలు నగర పంచాయతీనకు అందించాల్సిందిగా కోరడమైంది. అందులకు గాను నగర పంచాయతీ గ్రీవెన్స్‌కు తెలియపరిచిన యెడల నగర పంచాయతీ పారిశుధ్య సిబ్బంది సదరు ఈ- వ్యర్థాలను సేకరించుట జరుగును. ఇ-వ్యర్థాలను తగల పెట్టడం ద్వారా ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి హానికలుగును. కావున పట్టణ ప్రజలందరూ మీ వద్ద గల ఇ-వ్యర్థాలను మీ ఇంటి వద్దకు వచ్చు పారిశుధ్య సిబ్బందికి అందించాల్సిందిగాను లేదా పై తెలిపిన నెంబరుకు తెలియపరచాల్సిందిగా నగర పంచాయతీ కమీషనర్ వై.మహేశ్వరరావు కోరారు.

# పాస్టర్స్ ఫెల్లోషిప్ ఆధ్వ్యంలో పండ్లు పంపిణీ

**దర్శి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



శుభ శుక్రవారం సందర్భంగా దర్శి రీజియన్ పాస్టర్స్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో శుక్రవారం దర్శి ప్రభుత్వ వైద్యశాలలో సాయిబాబా వృద్దుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేయడమైంది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జి.దేవప్రసాద్, దర్శి రీజియన్ పాస్టర్స్ ఫెల్లోషిప్ ప్రెసిడెంట్ జి.ఏసుదాసు, అపోస్తులు జీఎస్‌పాల్ దర్శి మండల ప్రెసిడెర్ బీ.అనిల్, వైస్ ప్రెసిడెంట్ జకరయ్య, ట్రెజరీ నిరీక్షణ కుమార్, టి.రూబేన్, కే.డానియల్ పాల్, జి.వెంకటరావు, టి.వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# హార్ట్‌స్ట్రోక్ వ్యక్తి ప్రాణాలు కాపాడిన మీనాక్షి హాస్పిటల్ వైద్యురాలు

**దర్శి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



దర్శి పట్టణంలోని మీనాక్షి హాస్పిటల్ ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడింది. హార్ట్ స్ట్రోక్‌తో హాస్పిటల్‌కు వచ్చిన బి.కోటిరెడ్డి అనే వ్యక్తికి అత్యవసర చికిత్స చేసి ఆ వ్యక్తి ప్రాణాలను నిలబెట్టింది. కోటిరెడ్డి అనే వ్యక్తి గుండె నొప్పితో హాస్పిటల్‌కు వచ్చారని, సంబంధిత టెస్టులు చేసినప్పుడు ఆ వ్యక్తికి హార్ట్ స్ట్రోక్ వచ్చినట్లు గుర్తించి అతవ్యసర చికిత్స చేసినట్లు మీనాక్షి హాస్పిటల్ కార్డియాలజిస్టు డాక్టర్ అక్షితా రెడ్డి తెలిపారు. చికిత్స అనంతరం పేషెంట్ ఆరోగ్యం నిలకడగా ఉందని, మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు పంపించినట్లు తెలిపారు. దర్శి ప్రాంతంలో హార్ట్ స్ట్రోక్ వచ్చిన వ్యక్తి ప్రాణాలను కాపాడిన మొట్టమొదటి హాస్పిటల్‌గా మీనాక్షి హాస్పిటల్ నిలిచిందని డాక్టర్ అక్షితారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. అత్యవసర సమయంలో వైద్యం అందించి తమ కుటుంబ పెద్ద ప్రాణాలను కాపాడారని మీనాక్షి హాస్పిటల్ కార్డియాలజిస్టు డాక్టర్ అక్షితారెడ్డికి పేషెంటు తరుపు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు శ్రీప్రశాంత స్కూల్లో అంతర్జాతీయ పుస్తక వారోత్సవం

**దర్శి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

అంతర్జాతీయ పుస్తక దినోత్సవం వారోత్సవాలలో భాగంగా స్థానిక కురిచేడు రోడ్డులోని పుట్టబజారు నందు గల శ్రీ ప్రశాంత స్కూల్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 5గంటలకు ఆర్ట్ క్రాఫ్ట్ బుక్ అండ్ టీఎల్ఎం ఎగ్జిబిషన్‌ను ప్రారంభించనున్నారు. ఈ ఎగ్జిబిషన్ నానలుగు రోజుల పాటు అనగా 22వ తేదీ వరకు కొనసాగిస్తూ ప్రతి రోజు సాయంత్రం 5గంటల నుండి రాత్రి 9గంటల వరకు శ్రీ ప్రశాంత స్కూల్, కురిచేడు రోడ్డు, పుట్ట బజార్ ఆవరణలో , స్టెప్ ఆడిటోరియం నందు నిర్వహించబడును. అందులో భాగంగా ప్రతి రోజు సాయంత్రం విద్యార్థినీ, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడమైంది. కాబట్టి ప్రతి ఒక్కరూ సదరు ఎగ్జిబిషన్‌ను, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి కార్యక్రమాలను జయప్రదం చేయగలరని ఆశిస్తున్నామని కరస్పాండెంట్ ఎస్.వెంకటేశ్వర్లు తెలియజేశారు.

# ఘనంగా ఎరువారిపల్లి శ్రీ అంకాలమ్మ తల్లి తిరునాళ్ల వేడుకలు

**కనిగిరి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



ఎరువారిపల్లిలో శ్రీ అంకాలమ్మ తల్లి తిరునాళ్లను భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో అనేక ప్రముఖులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా ఇన్‌చార్జీ దద్దాల నారాయణ, మాజీ ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ కనిగిరి నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. అలాగే ఏరువారిపల్లి సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జడ్పీటీసీ కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, శిరపు గోవర్ధన్‌రెడ్డి, నాయబ్ రసూల్, రాజశేఖర్‌రెడ్డి, ఆవుల కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఉడుముల లక్ష్మీనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, జగన్, ఉస్మాన్, మాభాషా, సిద్దారెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, పిచ్చిరెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, అంజి, ఫణీంద్ర, ఉడుముల రమేష్‌రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విభిన్న గ్రామాల ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, వైసీపీ అభిమానులు పెద్దఎత్తున హాజరై తిరునాళ్లకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామ ప్రజలు ఆత్మీయంగా అతిధులను ఆహ్వానించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# 20ఎంహెచ్‌ఆర్‌సీ సూపర్-30 నూతన క్యాంపస్ ప్రారంభం

**కనిగిరి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలోని ఫారెస్టు ఆఫీసు ఎదురు కొత్తపేటలో ఎంహెచ్‌ఆర్స్ సూపర్ 30 నూతన క్యాంపస్ ప్రారంభోత్సవం ఈనెల 20వ తేదీ ఆదివారం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ ఎం.హనుమంతరావు, డైరక్టర్ పి.వరుణ్ కుమార్ రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు, విజయవాడ కార్పొరేట్ విద్యా సంస్థల కంటే మెరుగైన విద్యను కనిగిరిలో ఆధునిక సౌకర్యాలతో అందిస్తున్నామని తెలిపారు. ఎంహెచ్‌ఆర్‌సీ ప్రైమరీ , హైస్కూల్‌లోని విద్యార్థులకు ఐఐటీ , మెడికల్ ఫౌండేషన్ వేస్తూ నర్సరీ నుంచి పదో తరగతి వరకు పూర్తి స్థాయిలో విద్యార్థుల మానసిక స్థాయికి అనుగుణంగా విద్యాబోధన చేస్తున్నామని తెలిపారు. అడ్మిషన్లు జరుగుతున్నాయని కావున తల్లిదండ్రులు అడ్మిషన్లకు సంప్రదించాలని కోరారు. ఆదివారం జరిగే నూతన క్యాంపస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విశిష్టత అతిధిగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, గౌరవ అతిధిగా కనిగిరి డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ హాజరవుతారని తెలిపారు. కావున తల్లిదండ్రులు పట్టణ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బీజేపీ అధికార ప్రతినిధి విజయలక్ష్మీ

**పొదిలి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



మండలంలోని కాటూరివారిపాలెనికి చెందిన గంధం ప్రసాద్ ఫిబ్రవరి 7న ఒంగోలు- కర్నూలు రహదారిలోని అగ్రహారం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి శుక్రవారం ప్రసాద్ భార్య పావనిని ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. వారి ఇద్దరి పిల్లల పేరు మీద పోస్టాఫీసుల్లో రూ.10వేలు నగదును ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, మృతి చెందిన ప్రసాద్ కుటుంబ సభ్యులకు అందజేశారు. సాయం అందించిన బెల్లంకొండ విజయలక్ష్మికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

**వేటపాలెం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



వేటపాలెం రోమన్ క్యాతిలిక్ మిషన్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా పరిశుద్ద సిలువ మార్గ ధ్యానములు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌సీఎం రోమన్ క్యాథలిక్ మిషన్ గురువు కరుణాకర్ మాట్లాడుతూ సర్వమానవాళి పాప పరిహారమునకై ప్రభువు సిలువను మోసి, తన రక్తం చిందించి, సిలువపై మరణంమొంది తిరిగి మూడో రోజు లేచి బోధించిన మార్గమే సర్వమాన వాళికిమోక్ష మార్గమన్నారు. గుడ్‌ఫ్రైడే సూచికంగా ఆనాడు ఏసు ప్రభువు శిలువను మోస్తూ పొందిన శ్రమలను కళ్ళకు కట్టినట్లుగా పురవీధులలో ప్రదర్శించారు. ప్రపంచంలోని క్రైస్తవ ప్రజలు 40 రోజులు పాటు ఎంతో పవిత్రంగా భక్తిశ్రద్దలతో ఉపవాసలతో పవిత్రంగా ఆచరించే ఈ సిలువ మార్గం ప్రత్యేక ఆకర్షణగా ఉందని చీరాల మాజీ ఏఎంసీ చైర్మన్ మార్పు గ్రెగోరి అన్నారు. ఈ కార్యక్రమంలో జేఎంజే సిస్టర్స్ ప్రకాశమ్మ, రాజమ్మ, మార్పు జార్జి, జాన్సన్, అలెక్స్, రోశయ్య, బాలయేసు, సుధాకర్, ఉదయ్, ప్రకాష్, ప్రదీప్, శేషగిరిరావు, దావీదు, రాజారావు, ఆర్‌సీఎం యువత శ్యామ్, దిలీప్, సురేష్, చిన్న, నాని, సన్నీ, యోహాను, అబ్రహం పాల్గొన్నారు. మండలంలోని జేసునగర్, పొట్టి సుబ్బయ్య పాలెం, అక్కాయపాలెం, సిలోన్ కాలనీ, సెయింట్ ఆంథోని లెప్రసీ కాలనీ, రామచంద్రాపురం, సర్వోదయ కాలనీ క్రైస్తవ మహిళలు భక్తిశ్రద్దలతో పాల్గొన్నారు.

# శ్రీకనకనాగవరపమ్మ అమ్మవారి ఆలయానికి స్టీల్ గేట్ వితరణ

**వేటపాలెం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలోని రావూరుపేట గ్రామ శివారులోని శ్రీశ్రీశ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి ఆలయానికి బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో దేశాయి పేట పంచాయతీ దంతం పేట గ్రామస్తులు కి.శే దంతం కోటేశ్వరరావు ద.ప యశోదమ్మ జ్ఞాపకార్థం వారి అల్లుడు, కుమార్తె అయినా పెరిశెట్ల తులసీ ప్రసాద్ ధర్మపత్ని అహల్య దేవి, వీరి మనువడు భార్గవ్, ధర్మపత్ని హరిణిశ్రీ, మనువరాళ్లు నితిక్ష, నీహాస్తి అమ్మవారి గర్భగుడి ముఖద్వారం వద్ద సుమారు 55 వేలు విలువ గల స్టీల్ రైలింగ్ గేట్ ఏర్పాటు చేశారు. వీరు బంధువులు దేశాయిపేట వాస్తవ్యులు ఉమ్మిటి బాలశంకర్ ధ.ప ఆదిలక్ష్మి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం గేట్ ఓపెన్ చేయడం జరిగింది. బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం తరుపున పూజా కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు శేష వస్త్రంతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయం ఈవో పోతిని శ్రీనివాసరావు, మాజీ ధర్మకర్త బండ్లబాబు, మీసాల శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం కమిటీ ప్రతినిధులు చింతా రాము, భూసం శ్రీనివాసరావు, పృధ్వి ఆదిశేషు, దోగుపర్తి రాజేష్, దేవన గంగాధరరావు, దేవన వెంకట శివకుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్‌ఫ్రైడే ఆరాధన

**దర్శి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



స్థానిక దర్శి సీయోను ప్రార్ధన మందిరంలో ఏసుక్రీస్తు సిలువ వేయబడిన రోజును జ్ఞాపకరం చేసుకొని గుడ్ ఫ్రైడే ఆరాధన మందిర సంఘ సభ్యులు అందరూ కలిసి దేవునికి మహిమ కరంగా జరుపుకున్నారు. ఈ ప్రార్ధనలో ఏసుప్రభువు వారు లోకానికి చేసిన త్యాగంను ఆయన ప్రేమను మరువలేమని దేవుని సేవకులు పాస్టర్ గొంగటి జాన్ బోధించారు. ప్రతి ఒక్కరూ కూడా అలాంటి ప్రేమ ఐక్యత సహనం ఓర్పు కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చారు. ఈ కూడిలో సంఘ పెద్దలు సంఘ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ప్రార్ధనకు వచ్చిన ప్రతి ఒక్కరికి చల్లని రస్నా పంపిణీ చేయడం జరిగింది.

# వినియోగదారుని సేవలో భారతి సిమెంట్

**దర్శి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



మండు వేసవిలో కష్టపడుతున్న భవన నిర్మాణ కార్మికులపై భారతి సిమెంట్ దర్శి పట్టణ పరిధిలో పలు చోట్ల పని చేస్తున్న తాపీ మేస్త్రీలకు వేసవి నుంచి రక్షణ కోసం టీషర్టులు, టోపీలు అందించింది. ఈ సందర్భంగా భారతి సిమెంట్ కంపెనీ టెక్నికల్ మేనేజర్ ఛాయాపతి తాపీ మేస్త్రీలతో మాట్లాడుతూ రోబోటిక్ టెక్నాలజీతో అండ్ ట్యాంపర్ ప్రూఫ్ ప్యాకింగ్ అండ్ జర్మన్ టెక్నాలజితో భారతి సిమెంట్ ను తయారు చేస్తున్నారని, శ్లాబ్ల నిర్మాణానికి తమ సిమెంట్ అన్ని విధాల అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే టెక్నికల్ సర్వీసెస్ వాటర్ టెస్టులు స్లాడ్ అనంతరం కాంక్రీట్ టెస్టులు చేయడం మా కంపెనీ ముఖ్య ఉద్దేశం అని చెప్పడం జరిగింది. భవన నిర్మాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది. అలాగే వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సేల్స్, సీనియర్ టెక్నికల్ ఇంజనీర్లు శ్రీకాంత్‌రెడ్డి, భవాని శంకర్, శివరెడ్డి, నాగేంద్ర, ఉదయ్ కిరణ్, సాయి ప్రకాష్‌తో పాటు తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు.

# జలకాలాటలలో..

**తాళ్లూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



మండు వేసవిలో కాసిని నీళ్ల కనిపించడంతో ఈ బాతులకు ఎంత సంబరమో.. మండలంలో చింతలపాలెం గ్రామం వద్ద ఉన్న వాగులో మధ్యాహ్నం బాతులు ఇలా సేదతీరుతుండగా ప్రభాతవార్త కెమోరా క్లిక్ మనిపించింది.

# ఘనంగా శుభ శుక్రవారం

**కొనకనమిట్ల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



మండలంలోని పలు గ్రామాలలో శుభ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎదురాళ్లపాడు తెలుగు బాప్టిస్టు చర్చి, కొనకనమిట్ల తెలుగు షారోను, నాగరాజు కుంట సిద్దవరం, పెద్దారికట్ల చర్చిలలో గుడ్ ఫ్రైడే భక్తిశ్రద్దలతో క్రైస్తవ సోదరులు నిర్వహించారు. ఎదురాళ్లపాడు బాప్టిస్టు చర్చిలో పాస్టర్ రెవ గొంగటి కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. యేసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను వివరించారు. క్రీస్తు గేయాలను ఆలపించారు.



19-4Pg5exHMNWJQERKT.qxd:19-4Pg5exHMNWJQERKT.qxd 19/04/25 12:51 AM Page 1



## ఉక్రెయిన్ యుద్ధం ముగించకుంటే..
# మా దారి మేం నిర్ణయించుకుంటాం
### యుఎస్ విదేశాంగ మంత్రి రూబియో



**ప్యారిస్, ఏప్రిల్ 18:** రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధానికి ముగింపు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న అమెరికా ఇక ఎంతోకాలం వేచిచూడలేదని, తన దారి తాను చూసుకుంటుందని ఆ దేశ విదేశాంగమంత్రి మార్కో రూబియో చెప్పారు. యూరోపియన్, ఉక్రెయిన్ నేతలతో సమావేశం తర్వాత ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యున్నత స్థాయిలో యుద్ధానికి ముగింపు పలికేందుకు వారాలు, నెలల తరబడి ప్రయ త్నాలు చేస్తున్నారని, ఇక యుద్ధానికి ముగింపు సాధ్యమా, కాదా అనేది మేము తెల్చుకో వాల్సి న సమయం వచ్చిందని చెప్పారు. 'యుద్ధానికి ముగింపు పలికే విషయంలో మా అధ్యక్షుడు చాలా గట్టిగా ప్రయత్నిస్తున్నారు. చాలా శక్తియుక్తులు ఉపయోగిస్తున్నారు. సంధి కుదిర్చేందుకు ట్రంప్ ఆసక్తిగా ఉన్నా ఆయనకు ప్రపంచంలో ఇతర ప్రాధాన్యతలు కూడా ఉన్నాయి. ప్రస్తుత సంధి ప్రయత్నాల్లో పురోగతి కనిపించకుంటే ఆయన దీనిని వదిలేసి ముం దడుగు వేస్తారు. ఇక నెలలు, వారాల పాటు ప్రయత్నించడం ఉండదు' అని రూబియో చెప్పారు. ఉక్రెయిన్ శాంతి ఒప్పందం త్వరలోనే సాకారం కావచ్చని ట్రంప్ గురువారం కీలకవ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో ఖనిజాల ఒప్పందం కూడా చేసుకోనున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో ఉక్రెయిన్ యుద్ధం ముగించకుంటే చర్చల ప్రయత్నాలు అమెరికా ఆపేసి తన దారి తాను చూసుకుంటుందని రూబియో కీలక వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# రష్యాకు ఆయుధాలు.. జెలెన్‌స్కీ ఆరోపణలు అవాస్తవం
### శాంతి నెలకొనాలని ఆకాంక్ష : చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్



**బీజింగ్, ఏప్రిల్ 18:** రష్యాకు చైనా ఆయుధాలు, మందుగుండు సామగ్రి సమకూరుస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపణలు చేశారు. వీటిని చైనా తోసిపుచ్చింది. యుద్ధం ముగియాలని తాము బలంగా కోరుకుంటున్నామని, త్వరగా శాంతి నెలకొనలాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఉక్రెయిన్‌పై గత మూడేళ్లుగా యుద్ధం జరుగుతున్న వేళ రష్యాతో చైనా ఆర్థికంగా బలమైన సంబంధాలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఓ ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ చైనా తీవ్ర ఆరోపణలు చేశారు. మాస్కోకు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని చైనా సమకూరుస్తోందని నేరుగా ఆరోపించారు. అదే సమయంలో రష్యా భూభాగంలో ఆయుధాలు కూడా తయారుచేస్తోందన్నారు. ఇలా బీజింగ్‌పై జెలెన్‌స్కీ బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం ఇదే తొలిసారి. దీనిపై చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ స్పందిస్తూ ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై చైనా వైఖరి స్పష్టంగా ఉందన్నారు. నిరాధార, రాజకీయ ఉద్దేశాలను వ్యతిరేకిస్తున్నామని, రష్యా దిగుమతి చేసుకుంటున్న ఆయుధాల్లో ఎక్కువగా అమెరికా, పాశ్చాత్యదేశాలవేనని ఉక్రెయిన్ బహిరంగంగా చెప్పిందన్నారు. తాము ఎవరికీ మారణాయుధాలను సరఫరా చేయలేదన్నారు. యుద్ధం ముగియాలని కోరుకుంటున్నామని, కాల్పుల విరమణను ప్రోత్సహించడంతోపాటు శాంతి చర్చలకు సహకారం అందించేందుకు చైనా కట్టుబడి ఉందన్నారు.

# ప్రధాని మోడీ ఆరోపణలు అసమంజసం
### తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్



**చెన్నై, ఏప్రిల్ 18:** ఎంత ఇచ్చినా కేంద్ర ప్రభుత్వ నిధుల కోసం తమిళనాడు ప్రభుత్వం కన్నీళ్లు కారుస్తోందని ఇటీవల ప్రధాని మోడీ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యలకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ శుక్రవారం కౌంటర్ ఇచ్చారు. గుజరాత్ సిఎంగా మోడీ ఉన్న సమయంలో ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ఎలా నిధులు అడిగారో గుర్తు చేశారు. ఎంత ఇచ్చినా ఇక్కడ ఉన్నవాళ్లు ఏడుస్తున్నట్లు మోడీ ఆరోపించారని, ఎంత ఇచ్చినా మనం ఏడుస్తున్నామని మోడీ ఆరోపించడం సరికాదు అని స్టాలిన్ పేర్కొన్నారు. డీలిమిటేషన్ వల్ల లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య తగ్గదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా హామీ ఇవ్వాలని స్టాలిన్ డిమాండ్ చేశారు. నీట్ నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయాలని, తమిళనాడులో హిందీ భాష అమలు చేయరాదు అని సిఎం స్టాలిన్ కేంద్రమంత్రి అమిత్‌షాను కోరారు.

నిధుల అంశంపై ఇటీవల రామేశ్వరం వెళ్లిన మోడీ అక్కడ వ్యాఖ్యలు చేశారు. గత దశాబ్ద కాలంలో 2014 కన్నా ముందు కంటే మూడు రెట్లు అధికంగా నిధుల్ని కేంద్రం విడుదల చేసిందని ప్రధాని తెలిపారు. తమిళనాడులో మౌలిక సదుపాయాల్ని పెంచడమే తమ ప్రభుత్వ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఇక రైల్వే బడ్జెట్‌లో ఆ రాష్ట్ర కోటాను ఏడు రెట్లు పెంచినట్లు చెప్పారు. ఎంత కేటాయించినా, ఇంకా కావాలన్నట్లు కొందరు ఫిర్యాదు చేస్తున్నారని మోడీ ఆరోపించారు.




## టెస్లా అధినేత మస్క్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** టారిఫ్‌ల విషయంలో భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలోని డోజ్ విభాగ అధిపతి, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌తో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్‌లో చర్చలు జరిపారు. ఈ విషయాన్ని మోడీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 'టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్‌తో పలు అంశాలపై మాట్లాడా. ఏ యేడాది ఆరంభంలో వాషింగ్టన్‌లో భేటీ సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలనూ మేం ప్రస్తావించాం. సాంకేతికత, ఆవిష్కరణ రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న ప్రాముఖ్యతపై చర్చించాం. ఈ రంగాల్లో అమెరికాతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు భారత్ కృతనిశ్చయంతో ఉంది' అని మోడీ రాసుకొచ్చారు. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా, స్టార్‌లింక్ ఇంటర్నెట్ సంస్థలు భారత మార్కెట్‌లోని అడుగుపెట్టేందుకు ఆసక్తి చూపుతున్న వేళ వీరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఫిబ్రవరిలో ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ప్రధానితో మస్క్ భేటీ అయ్యారు. అంతరిక్షం, మొబిలిటీ, టెక్నాలజీ వంటి రంగాలపై వీరిద్దరూ చర్చలు జరిపారు. ఈ భేటీ జరిగిన కొన్ని రోజులకే.. భారత్‌లో టెస్లా నియామక ప్రక్రియ ప్రారంభించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఇక, షోరూమ్ ఏర్పాటు కోసం స్థలం ఎంపికపైనా మస్క్ సంస్థ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

మరోవైపు, మన దేశంలో స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియో, సునీల్ భారతీ మిట్టల్‌కు చెందిన భారతీ ఎయిర్‌టెల్ ఒప్పందం చేసుకున్నాయి. అయితే, స్టార్‌లింక్‌కు భారత్ ఇంకా అనుమతులు మంజూరు చేయలేదు. ఈ క్రమంలోనే ఆ సంస్థ ప్రతినిధులు బృందంతో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల సమావేశమయ్యారు. స్టార్‌లింక్‌కు ప్రస్తుతమున్న భాగస్వామ్యాలు, భారత్‌లో భవిష్యత్ పెట్టుబడులు ప్రణాళికపై చర్చలు జరిపారు.

## స్కైరూట్ సంస్థచే రామన్-2 ఇంజన్ హాట్ ఫైర్ టెస్ట్ సక్సెస్



**శ్రీహరికోట (తడ),ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** స్కైరూట్ సంస్థ వారు మరో రాకెట్ ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. గతంలో విక్రమ్ పేరుతో ఒక రాకెట్‌ను ఈసంస్థ రూపొందించి శ్రీహరికోట నుంచి ప్రయోగించిఉన్నారు. ఈ రాకెట్ సామర్థ్యాన్ని మరింత పెంచడం కోసం కీలక పరీక్షలు ఇప్పటికే స్కైరూట్ చేపట్టింది. తాజాగా రాకెట్ లో ఉపయోగించే రామన్-2అనే ఇంజన్ యొక్క హాట్ ఫైర్ టెస్ట్‌ను విజ యవంతంగా పూర్తి చేసింది. 200 సెకన్ల వ్యవ ధిలో ఈ పరీక్ష అనుకున్న విధంగా పూర్తయి నట్లు పేర్కొన్నారు. రామన్-2 అనేది 1.5కెఎన్ 3డి ప్రింటెడ్ ప్రెజర్ ఫెడ్ వాక్యూమ్ ఇంజన్. ఇది విక్రమ్-1 రాకెట్ లో నాలుగవ దశకు ఉపయోగపడుతుంది. ఈ పరీక్ష విజయవంతం కావడంతో స్కైరూట్ వారి ప్రయోగం అతి త్వరలోనే చేపట్టే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. శ్రీహరికోట నుంచి ఈ స్కైరూట్‌ను ఇస్రో సహకారంతో ప్రయోగిస్తారు.




### మెక్సికోలో విమానం హైజాక్ యత్నం
## ముగ్గురు ప్రయాణికులకు కత్తిపోట్లు.. హైజాకర్ కాల్చివేత

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** మెక్సికో దేశంలోని బెలిజి నగరంలో 14 మంది ప్రయాణీకులతో వెళుతున్న ఓ చిన్న విమానాన్ని అమెరికాకు చెందిన మాజీ సై నికుడు హైజాక్‌కు ప్రయత్నించాడు. విమానంలో ప్రయాణం చేస్తున్న సదరు వ్యక్తి వున్నట్లుండి కత్తితో ముగ్గురు తోటి ప్రయాణీకులపై దాడికి దిగి విమానాన్ని దారి మళ్లించాలని డిమాండ్ చేశాడు. అయితే కత్తిపోట్లకు గురైన ప్రయాణీకుల్లో ఒక వ్యక్తి తన వద్ద వున్న లైసెన్స్ రివాల్వర్‌తో హైజాకర్‌ను కాల్చి చంపాడు. మెక్సికోలోని కో రోజల్ నుంచి 14 మంది ప్రయా ణీకులు, ఇద్దరు సిబ్బందితో కూడిన విమానం గురువారం ఉదయం స్థానిక కాలమానం ప్రకారం ఉదయం ఎనిమిదిన్నర గంటల సమ యంలో శాన్ పెడ్రో అనే పర్యాటక ప్రాంతానికి వెళుతుండగా ఇందులోనే ప్రయాణిస్తున్న అమెరికాకు చెందిన అకిన్యేల టేలర్ (45) అనే మాజీ సైనికుడు వున్నట్లుండి కే కలు వేస్తూ తన వద్ద వున్న కత్తితో ప్రయాణీకులపై దాడికి దిగాడు. అనంతరం విమానాన్ని అమెరికాకు మళ్లించాలని కేకలు వేశాడు. అయితే ఇతని దాడిలో కత్తిపోట్లకు గురైన ముగ్గురు ప్రయాణీకుల్లో ఒకతను తన వద్ద వున్న రివాల్వర్‌తో టేలర్‌పై కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో టేలర్ తీవ్రంగా గాయపడి కిందపడిపోగా ఇతర ప్ర యా ణీకులు అతన్ని కట్టివేసి వెంటనే దీనిపై పోలీసులకు, విమానాశ్రయ అధికారులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలిసిన వెంటనే బెలిజి నగరంలో అత్య వసర పరిస్థితిని ప్రకటించారు.

అనంతరం విమానాన్ని పైలట్ సురక్షితంగా బెలిజిలో దించాడు. కాగా ఈ ఘటనలో గాయపడ్డ హైజాకర్ ఆసుపత్రిలో చనిపోగా ఇతని దాడిలో కత్తిపోట్లకు గురైన ముగ్గురిలో ఇద్దరికి తీవ్రంగా గాయాలు తగిలాయి. వీరిని ఆసుపత్రిలో చేర్పించారు. కాగా హైజాకర్ విమానాన్ని ఎందుకు హైజాక్ చేయాలనుకున్నాడనే దానిపై బెలిజి నగర పోలీసులు విచారణ చేబట్టారు. దీనిపై అమెరికా ప్రభుత్వానికి వారు సమాచారం అందించారు.

# సీతారామ లిఫ్ట్‌లో లోపాలు ఎన్నెన్నో
## సర్కార్ తొందరపాటే అనర్థాన్ని తెచ్చిపెట్టిందా?
### హెచ్‌డిఎం నివేదికే నిండా ముంచింది !

**అశ్వారావుపేట-ప్రభాతవార్త:** అత్యంత ప్రతిష్ఠాత్మక 'సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్' నిర్మాణాల విషయంలో నాటి ప్రభుత్వ పెద్దలు.. ఇందులోని ఇంజనీర్లకు ఊపిరి సలపకుండా చేయడం వల్లనే అనర్థం వచ్చిపడుతున్నదనే ఆందోళనకర అంశం బయటపడుతున్నది. 4 ప్యాకేజ్ లోని డ్రెయిన్ క్రాస్ పిల్లరొకటి నిట్టనిలువునా కుప్ప కూలిన నేపధ్యంలో అనేకమంది నిపుణులు దీనిమీదే మధనపడుతున్నట్లు తెలుస్తున్నది. పేరు వెల్లడించేందుకు ఇష్టపడని ఓ సీనియర్ ప్రభాతవార్త వద్ద మనసువిప్పి మాట్లాడారు. ఒపక్క అప్పటి ముఖ్యమంత్రి- మంత్రులు-ప్రతే ్యకాధికారి స్మితాస ్బర్వాల్-కలెక్టర్లు ఇలా ప్రతీ కీలక విభాగం., ఈ నిర్మాణంలో పాలుపంచుకున్న చాలామంది ఇం జనీర్లను పరుగులు పెట్టించినట్లు వెల్లడవుతున్నది. తొందరగా పూర్తయిపోవాలని, ఆగమేఘాలమీద అన్ని పనులూ నిముషాల వ్యవధిలో చేతికందాలని, తీవ్ర వత్తిడి తెచ్చి ఎక్కడా నిద్ర పోనివ్వలేదట. దీనికితోడు అడుగడుగునా రివ్యూ మీటింగ్‌లంటూ ప్రాణం తోడేయడంతో నాణ్యతపై తీవ్ర ప్రబావం పడిందంటూ కొందరు లోలోపల మధన పడిపోతున్నారని సమా చారం. ఇంతపెద్ద స్ట్రక్చర్ పదికాలాల పాటు ప్రజలకు సేవలందించాల్సి న మెగా ప్రాజెక్ట్ పూర్తికావా లంటే., ఈనాడు ఎంత అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నా, ఓ క్రమపద్ధతిలో ఓ నిర్ణీత కాలవ్యవధిలో నిర్మాణాలు జరగాలనే మాట చెప్పడానికి మనం ఇంజ నీర్లం కానక్కరలేదు. నిరక్షరాస్యుల్ని అడిగినా వాళ్ళూ ఇదే అంటారు. గరిష్ఠంగా రూ.13వేల కోట్ల పైచిలుకు ప్రజా ధనంతో నిలబెట్టాల్సి న మహా కట్టడాన్ని ఇంత అనాలోచితంగా ఎలా ముందుకు తీసుకు వెళ్లారో, నిజంగా చెప్పుకోవడానికే సిగ్గనిపిస్తున్నది. పాసెజ్ పిల్లర్ ఛిద్రమైన క్రమంలో ఇలాటి లోతైన విష యాలెన్నో బయటికి వస్తున్నాయి. ప్రభుత్వం కంగారు పెట్టేయడం తో మరో గత్యంతరం లేక ఇంజనీర్లే ఈవిధమైన దగాకోర్ కట్టడాలు పూర్తిచేసి సమాజాన్ని నిలువునా ముంచారా అనే ప్రశ్నలు ఉత్పన్నమౌ తున్నాయి. మన సాంకేతిక పరిజ్ఞానం చంద్ర మండలంపై కాలుపెట్టే దాకా చేరినా, ఈ లిఫ్ట్‌లో చోటుచేసుకున్నపనికిమాలిన నిర్ణయాలు తలవం చు కునేలాచేస్తున్నాయి. దీనిపై లోతుగా విశ్లేషిద్దాం.

**'ఎస్‌బిసి' పరీక్షకు ముందే కాంక్రీట్ పనులు చేపట్టారా ?**

ఏదేని కాంక్రీట్ స్ట్రక్చర్ పిల్లర్ పునాదులు వేసేప్పుడు 'సాయల్ బేరింగ్ కెపాసిటి (ఎస్‌బిసి)' పరీక్ష చేయాల్సి ఉంటుంది. నదులు-కాలువల మీద నిర్మాణాలప్పుడు మరింత జాగ్రత్త అవసరం. అలాంటిది మట్టి పరీక్ష చేయకుండానే పిల్లర్లు నిలబెట్టేశారనే ధృవపడని రహస్యం ఒకటి బయటపడింది. కన్‌స్ట్రక్షన్ పూర్తయాక వరంగల్ ఎన్‌ఐటి (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి) నిపుణులు వీటిని పరిశీలించిన సదర్భంలో విషయం తెలిసిందనేది ఓ వార్త. ఇక్కడే ఇంజనీర్ల పొరబాట్లు సమర్థించుకోడానికూడా వీల్లేకుండా ఉన్నాయి. ఎందు కంటే పిల్లర్ కిందిభాగంలోని మట్టి నమూనా టెస్ట్‌లో 'హెచ్‌డిఆర్' అంటే 'హార్డ్ డిసిన్టిగ్రేటెడ్ రాక్' అనే ఫలితాన్ని కనిపెట్టారని అంటున్నారు. 'డిసిన్టిగ్రేటెడ్' అంటే 'విఛ్చిన్నకర లక్షణం' అని అర్థం. మరింత విడమరచి చెప్పాలంటే ఈ నిర్మాణాల కిందున్న నేలలో పైకి రాయిమాదిరి కనిపించే భౌతిక స్వరూపం చూడ్డానికి గట్టిగా-పటిష్ఠంగా ఉన్నా., చివరికి దీని అసలు స్వరూపం మాత్రం విఛ్చిన్నమయ్యేదని ఇంజనీర్లకు తెలిసిపోయింది. ఇక్కడే వీళ్ళు ఇరుక్కుపోయారు. ఎలా అంటే ప్రస్తుత కూలిన ప్రదేశంలో పిల్లర్ల నిర్మాణం జరిగినప్పుడు "హెచ్‌డిఆర్" పరీక్షని ముందుగా చేసి ఉండాలి. ఇలా చేసి ఉంటే ఇక్కడి భూమిలో కనిపించేవి రాళ్ళల్లా ఉన్నా అవి మోసం చేస్తున్నాయని గ్రహించి., తదనుగుణమైన మరో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చి పబడ ్బందీగా నిర్మాణాలు చేపట్టి ఉండేవాళ్ళు. కాబట్టి నిర్మాణానికి ముందు సాయల్‌బేరింగ్ కెపాసిటీని అంచనా వేయలేదని (మట్టి సామర్థ్యం) ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.

**పిల్లరే కాదు..శ్లాబూ బీటలు వారింది**

రామవరం-కమలాపురం పంప్‌హౌస్‌ల మధ్యన కూలింది కేవలం డ్రెయిన్ క్రాస్ స్ట్రక్చర్ పిల్లరే కాదు. దాని పైభాగపు శ్లాబు కూడా కదిలింది. పైకెక్కి చూస్తే ఎవరికైనా ఇది కనపడుతుంది. కింద బలమైన ఊతం లేనప్పుడు పైనుండే నిర్మాణం ఎలాగూ బలహీన పడుతుంది. ఇంజనీర్లు ఎంత సమర్ధించుకున్నా ఇది సర్వసాధారణం. పిల్లర్‌లేకున్నా పైపోర్షన్‌కి ఇబ్బంది లేదని వీళ్ళు చెప్పగలరా ? ఒకవేళ ఆ మాటఅంటే కనుక అసలు కిందిభాగంలో పిల్లర్ నిర్మాణమే అవసరం లేదు కదా. నిర్మించారంటే అర్థమేంటీ..పై భాగానికి ఇది సపోర్ట్‌గా ఉండాలనే కదా. అంతే కాదు.,ఈ సంఘటనలో ఈ ఇంజనీర్లు చెబుతున్న విషయాలు చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి.

**సైడ్‌లెయింగ్ సర్వనాశనమైంది**

పాసేజ్ పిల్లర్ నిర్మాణంలో ఇంజనీర్లు ఎంత అక్రమానికి పాల్పడ్డారో అక్షర రూపంలో చెబితే అర్థం కాదు. అక్కడికి వెళ్ళి చూస్తే తుగ్లక్ నిర్ణయాలనిపించక మానదు. ఇప్పుడేదైతే కూలిందో ఈ పిల్లర్‌ని "కెనాల్ సైడ్ లెయింగ్" లో కలిపి నిలబెట్టేశారు. కాలువ మధ్యలో ఎలాగూ రెండు పిల్లర్లు బలంగా ఉన్నాయి కదా మళ్ళీ దీనికి కూడా పునాది ఎందుకనుకున్నారో ఏమోగానీ.,నిజంగా తుగ్లక్ పరిజ్ఞానాన్నే వాడారు. లెయింగ్‌లో కలిపి పిల్లర్ నిర ్మంచేశారు. కనీసం పునాది తీసినట్లుగా అక్కడ ఆనవాళ్ళు లేవు. పైగా ఓ ఇంజనీర్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ 4 వప్యాకేజ్ చాలా ప్రమాదకరమైందని, చూడ్డానికి నల్లరాళ్ళల్లా అనిపిస్తాయి గానీ.,తీరా బలమైన రాళ్ళని భ్రమపడి ఆమేరకు కాంక్రీట్ పనులు చేస్తే ఇలానే కుప్పకూలుతాయని చాలా హాస్యాస్పదంగా వ్యాఖ్యానించారు. కంటికి రాళ్ళల్లా కనిపిస్తే అవి రాళ్ళో మట్టో కూడా పరీక్ష చేయకుండానే వీళ్ళు కాంక్రీట్ వర్కు చేసేస్తారా ? మరి అలానే చేస్తున్నారిక్కడ. లెయింగ్‌లో కలిపి ఏదో తూతూమంత్రంగా పిల్లర్ వేయడం వల్ల, పిల్లర్‌తో పాట అటు ఇటూ దీనికి ఆనుకుని ఉన్న లెయింగ్ భాగమంతా ఛిద్రమైంది. ఆ పెచ్చుల్ని పరిశీలించేందుకు సందర్శకులను పంపాలి. ఎంత మందంతో ఉన్నాయో.,ఆ ధ్వంసమైన సిమెంట్ ముక్కల్లో ఎంత నాణ్యత ఉన్నదో తేలిపోతుంది.



## ప్రియుడి కోసం భర్త హత్య
### వీడియో కాల్‌లో దృశ్యాలు చూపిన మహిళ
### మధ్యప్రదేశ్‌లో దారుణం.. నిందితుల అరెస్టు

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** మధ్యప్రదేశ్ లో దారుణం వెలుగు చూసింది. ప్రియుడి మోజులో పడి కట్టుకున్న భర్తను మరో ఇద్దరి సహకారంతో హత్య చేసిన భార్య ఉదంతం ఇది. భర్తను హత్య చేశాక ఈ దృశ్యాలను సెల్‌ఫోన్‌లో వీడియో కాల్ ద్వారా ప్రియుడికి చూపింది. ఈ దారుణానికి పాల్పడ్డ మహిళతో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేశారు. మధ్యప్రదేశ్‌లోని షాహ్‌పూర్ లోని ఇండోర్ ఇచ్చాపూర్ జాతీయ రహదారిపై వద్ద గల ఐటిఐ సమీపంలో ఈ నెల 12వ తేదీ రాత్రి రాహుల్ (25) అనే యువకుడి హత్య జరిగింది. రోడ్డు పక్కన తలతో పాటు ఒంటిపై కత్తిపోట్లతో తీవ్రమైన గాయాలు కావడంతో ఇతను చనిపోయాడు.

దీనిపై సమాచారం అ ందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సమీపంలోని సిసి కెమెరాలను పరిశీలించగా రాహుల్ భార్య ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తేలింది. ప్రియుడి మోజులో భ ర్తను హత్య చేసినట్లు తేలింది. ఈ హత్యలో ఒక మైనర్ బాలుడితో పాటు లలిత్ అనే మరో వ్యక్తి వున్నట్లు తేలింది. పథకం ప్రకారం రాత్రి ఎనిమిది గంటల సమయ ంలో భర్తతో కలిసి బైక్‌పై వచ్చిన సదరు మహిళ ఐటిఐ కాలేజి వద్ద రాగానే స్పీడ్ బ్రేకర్ వుండడంతో బైక్ వేగం తగ్గగానే అంతకు ముందు అక్కడే మాటువేసిన ఇద్దరి చే త దాడి చేయించింది. మొదట వాహనం వేగం తగ్గగానే ఇద్దరు (అందులో ఒకడు మైనర్) రాహుల్‌ను కిందపడవేసి సమీపంలో గల పొదల్లో లాక్కువెళ్లారు.

అనంతరం బీరు బాటిళ్లతో రాహుల్ తలపై కొట్టారు. అనంతరం ఒంటిపై అదే బాటిళ్లతో పాటు కత్తులతో 36 సార్లు పొడిచి హత్య చేశారు. కాగా ఈ దృశ్యాలను రాహుల్ భార్య తన ప్రియుడికి వీడియో కాల్ ద్వారా చూపింది. కాగా ఈ ఘాతుకం అనంతరం హత్యకు పాల్పడ్డ మహిళ తనకు సహకరించిన ఇద్దరితో కలిసి రైలులో ఇటార్సికి అక్క డి నుంచి బస్సులో ఉజ్జయినికి పారిపోయింది. కాగా దీనిపై లోతుగా విచారించిన పోలీసులు హత్యకు పాల్పడ్డ మహిళతో పాటు ఆమెతో పాటు వున్న ఇద్దరిని అరెస్టు చేశారు. పరారీలో వున్న ప్రియుడి యువరాజ్ కోసం గాలిస్తున్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తుంటే బిఆర్ఎస్ నేతలకు కడుపుమంట
### ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్

**హైదరాబాద్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తుంటే బిఆర్ఎస్ నేతలకు కడుపుమంటగా ఉందని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మండిపడ్డారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే నిరుద్యోగులకు సంబంధించి పాత, కొత్త నోటిఫికేషన్లు, వేసి 57 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. తెలంగాణ ఉద్యమమే ఉద్యోగాల కోసం జరిగిందన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే యేడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందన్నారు. గతంలో ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడుగా పోరాటం చేసి, నోటిఫికేషన్లు వేయాలని పోరాటం చేశామన్నారు. గతంలో గ్రూప్ 1లో జరిగిన అవకతవకలపై న్యాయస్థానం ఆశ్రయిస్తే, భయంతో చేసిన తప్పును బిఆర్ఎస్ ప్రభుత్వం, టిజిపిఎస్‌సి అధికారులు ఒప్పుకున్నారు, పరీక్షలు రద్దు చేశారన్నారు. మొదటి నుంచి గ్రూప్ 1పై బిఆర్ఎస్ నేతలు వరుసగా కేసులు వేస్తూ వస్తుందన్నారు. మొదటి నుంచి నోటిఫికేషన్లు ఆపాలని, ఏదో ప్రయత్నం చేస్తూనే ఉన్నారూ అన్నారు. ఎమ్మెల్సీ కవిత గత పదేళ్లు ఎక్కడ ఉన్నారో తెలియదన్నారు. టిజిపిఎస్‌సి పేపర్లు లీకు అయినప్పుడు, ఇంటర్ పేపర్లు లీకు అయితే, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే కవిత కనీసం పరామర్శించిన పాపాన పోలేదు. అప్పుడు ఎమ్మెల్సీ కవిత లిక్కర్ బిజినెస్‌లో బిజీగా ఉన్నారన్నారు.

బిఆర్ఎస్‌లో కవిత, కెటిఆర్ ఒకరికి ఒకరితో పోటీ పడుతున్నారని, ఆధారాలు ఉంటే కవితను ముఖ్యమంత్రి దగ్గరకు తీసుకెళ్లి మాట్లాడిస్తామన్నారు. తప్పులు జరిగితే ఆధారాలతో నిరూపిస్తే ప్రభుత్వం సరిదిద్దుతుందన్నారు. ఇలాగే మీరు మాట్లాడితే తెలంగాణ ప్రజలు, నిరుద్యోగులు రాళ్లతో తరిమికొట్టే పరిస్తితి వస్తుందన్నారు.

## సోనియా గాంధీని విమర్శించే స్థాయి బండి సంజయ్‌కీ లేదు
### టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీపై నకిలీ గాంధీ అంటూ వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తన వాఖ్యలను తక్షణం వెనక్కి తీసుకోవాలని టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. శుక్రవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్టం ఇవ్వడంతోనే బండి కేంద్ర మంత్రి అయ్యాడన్నారు. గాంధీ కుటుంబం ఎప్పుడు పైసలు, అధికారం కోసం ఎప్పుడు ఆశ పడలేదన్నారు. రాహుల్ గాంధీకి దేశ వ్యాప్తంగా వస్తున్న ప్రజా ఆదరణను చూసి కుట్ర చేశారు. నేషనల్ హెరాల్డ్ ఆస్తులను సీజ్ చేయడం నేరం అన్నారు. చట్టాలను కాల రాసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. రాజకీయ దురుద్దేశంతోనే సోనియా, రాహుల్‌పై ఛార్జీట్ నమోదు చేశారన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక 1,68 వేల కోట్లు మాఫీ చేశాడని, సంపన్న వర్గాల కోసం అంబానీకి 48 వేల కోట్లు మాఫీ చేశాడుడన్నారు. బిజెపికి ఇవి చివరి ఎన్నికలుగా మిగిలి పోనున్నాయన్నారు.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

**E-PROCUREMENT SHORT TENDER NOTICE**

Tender invites the following bids which can be downloaded on AP e- Procurement portal as per the scheduled dates stated below.

| S.No | NIT No | Name of the Work |
|---|---|---|
| 1 | 13/PROC/ MAU61-USI0HB(OTH)/123/ 2025-HB/2nd Call, Dated: 18.04.2025 | RFP for "Selection of an Agency for conceptualization, installation, and operation of an Immersive Tech Exhibition (Amaravati Experience Centre) on QCBS tendering basis. |
| 2 | 14/PROC/MAU61-USI0HB(OTH)/121/ 2025-HB/2nd Call, Dt:18.04.2025 | Preparation of 3D model of Amaravati Government Complex (AGC) to display at Hon'ble Prime minister's programme at Amaravati" - **Estimate Cost: Rs.88.50 Lakhs.** |

The bids can be downloaded on AP e-procurement portal from **19.04.2025** to **22.04.2025** up to **14:00 Hrs.** Due date for submission of Bid **22.04.2025** up to **15.00 Hrs**, Technical bid opening **22.04.2025 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**

Sd/- Commissioner, APCRDA, Vijayawada.

19-4Pg6exHMNWJQE.qxd:19-4Pg6exHMNWJQE.qxd 19/04/25 12:52 AM Page 1



## గురుకుల విద్యాసంస్థలో ప్రవేశానికి 25న పరీక్ష

**విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో 2025- 26 విద్యాసంవత్సరం ప్రవేశ పరీక్ష ఈ నెల 25వ తేదిన జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి వివిఎన్ మస్తానయ్య వెల్లడించారు. హాల్ టిక్కెట్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 5, 6, 7, 8వ తరగతులకు ఎపిఆర్ఎస్ క్యాట్ 2025 పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, కళాశాలలకు ఎపిఆర్జెసి, డిసిసెట్2025 పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. హాల్ టిక్కెట్లను ౖజూతీర్ౖజూషటరర.ఱఅ వెబ్సైట్లో ఉంచినట్లు తెలిపారు. పోస్టు ద్వారా పంపడం లేదని పేర్కొన్నారు. అభ్యర్థులు వారి ఐడి, పుట్టిన తేదీ ద్వారా వెబ్సైట్ నుంచి హాల్ టిక్కెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. పరీక్ష కేంద్రానికి గంట ముందుగా అభ్యర్థులు చేరుకోవాలని పేర్కొన్నారు.

## ముస్లింలు నల్ల జెండాలతో ప్రదర్శనలు




జామియా మస్జిద్‌వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని జామియా మస్జిద్ వద్ద శుక్రవారం నమాజు తరువాత వామపక్షాలు,ప్రతిపక్షాల సభ్యుల సారథ్యంలో భారీ ఎత్తున 'వక్ఫ్‌బిల్లుకు'వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు జరిపారు. ఈ సందర్భంగా ఇక్కడ జాతీయ జెండాతో పాటు నల్లజెండాలు రెప రెప లాడాయి. మండుటెండలో నమాజులు ఆచరించిన వారు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. మైనారిటి ముస్లిం ఆస్తులకు సంబంధించి ఇబ్బంది కల్గించే వక్ఫ్‌సవరణ బిల్లుపై సర్వత్రా ఆందోళనలు పెల్లుబుకుతున్నాయి. దశల వారిగా ఆందోళనలు చేపడుతున్నారు. ప్రతి మసీదులో 'బిల్లులోని నష్టాలను' పేష్ ఇమాంలు వివరిస్తున్నారు. ఈ బిల్లు ఆచరణకు వస్తే శతాబ్దాల నాటి వక్ఫ్‌ఆస్తులు ప్రభుత్వం పరం కాక తప్పదని వివరిస్తున్నారు. అంతేకాక మన పరిపాలన మన చేతిలో ఉండదని పరాయి పాలనకు పోతుందని వివరిస్తూ మేల్కొనక పోతే నష్టపోతామంటూ చైతన్యవంతుల్ని చేస్తున్నారు. మన వక్ఫ్‌బోర్డులో అన్యమతస్తులకు అవకాశం కల్పించనున్నారని మన ప్రాధాన్యత ఉండదని అధికారుల ఇష్టారాజ్యంగా వ్యవహారించే ప్రమాదం ఉందని విరిస్తున్నారు.

### ప్రతిపక్ష పార్టీల సారధ్యంలో ఆందోళన

నల్లజెండాల రెప రెప..

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుపై పార్లమెంటులో ఆమోదం పొందినప్పటికి ఈ బిల్లుపై మైనారిటి ముస్లింలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బిల్లుకు ముందు ఆందోళనలు చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రయోజనాలంటూ మద్దతు తెలిపారని శుక్రవారం జరిగిన ఆందోళనలో పలువురు వక్తలు వివరించారు. దేశంలోని ఓ వర్గం మైనారిటి వర్గాలను అణచివేయటానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రణాళికా బద్దంగా తన అధికార బలంతో ముందుకు సాగుతుందని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కొంత దూరం ప్రదర్శన జరిపారు.

వామపక్ష పార్టీ నాయకులు వైకాపాకుచెందిన మాజీ వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మెన్ షేక్ సిరాజ్‌బాషా, శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనారిటి సెల్ వైకాపా నాయకకుడు పఠాన్ ఫరీద్‌ఖాన్, పట్టణ అధ్యక్షులు గోరా, ప్రభుత్వ ఖాజీ మున్నా, సిపిఎం జిల్లానాయకులు ఎన్ఎం షరీఫ్, బాలసుబ్రమణ్యం నాయకులు సారధ్యంలో ఆందోళన చేపట్టారు.

# అహోబిల లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

### - గ్రీన్‌కో ప్రాజెక్టు పనులను ఆరునెలల్లో పూర్తిచేస్తాం
### - కేంద్ర ఆహారపౌరసరఫరాలు, శుద్ధ ఇంధన శాఖమంత్రి ప్రహ్లాద్‌జోషి



**నంద్యాల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త ప్రతినిధి** అహోబిలలక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని కేంద్ర ఆహారపౌరసరఫరాలు, శుద్ధ ఇంధన శాఖామాత్యులు ప్రహ్లాద్‌జోషి అన్నారు. శుక్రవారం ప్రహ్లాద్‌జోషి అహోబిల లక్ష్మీనరసింహస్వామిని దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. జిల్లా కలెక్టరు రాజకుమారి, ఎస్పి అదిరాజ్‌రాణాసింగ్, గ్రీన్‌కో సంస్థ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయం వద్దకు చేరుకున్న మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో విశేషపూజలను చేయించారు. స్వామి వారి చిత్రపటాలను అందజేసి శేషవస్త్రాలతో సత్కరించారు. ఈ సందర ్భంగా కేంద్ర ఆహారపౌరసరఫరాలు, శుద్ధ ఇంధన శాఖామాత్యులు ప్రహ్లాద్‌జోషి మాట్లాడుతూ అహోబిల లక్ష్మీనరసింహస్వామి తమ ఇంటి ఇలవేల్పు అని అహోబిలంలో స్వామి వారిని దర్శించుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అహోబిల ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు వద్ద గల సోలార్ ప్లాంటులో అత్యధిక విద్యుత్ ఉత్పాదనకు ముమ్మరంగా పనులు సాగుతున్నాయని మంత్రి తెలిపారు. ఓర్వకల్లు మండలం పిన్నాపురం గ్రీన్‌కో ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణం పనులను పూర్తిచేసి రానున్న ఆరునెలల్లో జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు. సోలార్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులో సాగుతున్న పనులను పరిశీలించామని, త్వరలోనే పనులు పూర్తవుతాయన్నారు. దేశాభివృద్ధి కోసం నిత్యం శ్రమించే ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో సోలర్‌ప్లాంట్‌లో 1700 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదనకు ముమ ్మరంగా పనులు సాగుతున్నాయని మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ జిల్లా ఎస్పి అధిరాజ్‌రాణాసింగ్ పర్యవేక్షణలో ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ సిబ్బందితో గట్టి పోలీసుబందోబస్తు ఏరా ్పటుచేశారు.

## రాప్తాడు నియోజకవర్గ సమస్యలపై మంత్రులకు వినతి

### మడకశిరలో మంత్రులు గొట్టిపాటి, అనగాని, సవితలను కలిసిన సునీత

**అనంతపురం, ఏప్రిల్ 18, (ప్రభాత వార్త బ్యూరో)** రాప్తాడు నియోజకవర్గంలో పలు సమస్యల్ని పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత మంత్రులకు వినతి పత్రాలు అందజేశారు. మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్స వ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం రహదారులు భవనముల శాఖ విశ్రాంతి భవనంలో శుక్రవారం జరిగిన రివ్యూ మీటింగ్ లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మలను ఎమ్మెల్యే సునీత కలిశారు. నియోజకవర్గంలో కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్ల మార్పు, నియోజకవర్గంలో సోలార్ హబ్ ఏర్పాటు, విధ్యుత్ సిబ్బంది నియామకం వంటి అంశాలను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు విజ్ఞప్తి చేశారు. మండలాల్లోని పలు గ్రామాల్లో 10 హెచ్.వి లైన్ నుంచి 25హెచ్.వి కి మార్చడంతో పాటు చెన్నేకొత్తపల్లి మండల పరిధిలో బీడుగా ఉన్న సుమారు 4 వేల ఎకరాల్లో.. సోలార్ హబ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కనగానపల్లి మండలంలో సోలార్, పవన విద్యుత్ పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా సిబ్బంది ఖాళీలు, సచివాలయం జెఎల్ఎం గ్రేడ్2 ఖాళీలను భర్తీ చేయడానికి 40 ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు అవసరమని విజ్ఞప్తి చేశారు. మరోవైపు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలిసి నియోజకవర్గంలో ఇంటి పట్టాలు, అందుకు అవసరమైన స్థల సేకరణ గురించి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో రాచానపల్లి సర్వే నెం.341 నందు, ఒక ఎకరం భూమి విలువ 22 లక్షల ప్రకారం నిర్ణయించి.. 8మంది రైతుల నుండి 20ఎకరాలు భూ సేకరణ చేసి ఆ 8మంది రైతులకు డబ్బులు చెల్లించలేదన్నారు. ప్రస్తుతం ఆ రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను కలిసి బీసీ హాస్టల్స్, ఎంజేపీ, మోడల్ పాఠశాలల్లో విద్యార్థులకు తగినన్ని బాత్ రూమ్ లు, టాయిలెట్స్, వంట గదులు లేకపోవడం వంటి వాటిపై వినతి పత్రం అందజేశారు.



ఎమ్మెల్యే పరిటాల సునీతను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజు దంపతులు

రామగిరి మండల కేంద్రంలో కొత్త బీసీ హాస్టల్ భవనం నిర్మించడంతో పాటు నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ కోర్సులు మంజూరు చేశారని.. ఈ ఏడాది నుంచి తరగతులు ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సునీత చేసిన విజ్ఞప్తుల మీద ముగ్గురు మంత్రులు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అన్ని సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ఎయిమ్స్‌కు 535 పోస్టులు మంజూరు

**విజయవాడ,ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఎయిమ్స్ హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ "ఎక్స్" వైదికగా వెల్లడించారు, మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రి సామర్థ్యానికి అనుగుణంగా 534 ఉద్యోగాలను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని కోరుతూ ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వినతి పత్రం అందించినట్లు వివరించారు. 960 పడకల సామర్ధంతో నిర్మించిన ఎయిమ్స్‌కు శాశ్వత ఉద్యోగులులేక అనేక ఇబ్బందులు వస్తున్నాయని కేంద్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రులకు విన్నవించగా వారు సానకూలంగా స్పందించారు. కొత్తగా మంజూరైన పోస్టుల్లో అసోసియేట్ ప్రొఫెసర్‌లు 10, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు 40, సీనియర్ రెసిడెన్స్‌లు 100, జూనియర్ రెసిడెన్స్ 100, డిప్యూటీ నర్సింగ్ సూపరిండెంట్‌లు 3, అసిస్టెంట్ నర్సింగ్ సూపరిండెంట్ 10, నర్సింగ్ ఆఫీసర్స్ - 100 పోస్టులు మంజూరు అయ్యాయని పెమ్మసాని ఒక ప్రకటనలో వివరించారు.

## 28న ఎపిపిఎస్సీ పరీక్ష, వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు

**విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్తప్రతినిధి:** అసిస్టెంట్ డైరెక్టర్ (టౌన్ ప్లానింగ్) పరీక్షను ఈ నెల 28, 29వ తేదీల్లో, అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పరీక్షలను ఈ నెల 28వ తేదిన ఏపీపీఎస్సీ నిర్వహించనుంది. వీటికి సంబంధించిన హాల్‌టికెట్లను శుక్రవారం అందుబాటులో ఉంచుతామని తెలిపింది. లైబ్రేరియన్ ఇన్ మెడికల్ హెల్త్ సబార్డినేట్, దివ్యాంగ సంక్షేమశాఖలోని అసిస్టెంట్ డైరెక్టర్ పరీక్షల హాల్‌టికెట్లను ఆన్ లైన్‌లో గురువారం నుంచే అందుబాటులో ఉంచింది. హాల్ టికెట్లు వెబ్‌సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

## గొర్రెలను కడిగేందుకై చెరువుకు వెళ్లి ..

### నీట మునిగిన అవ్వ, మనవడు మృతి ! బిజిగానిపల్లిలో విషాదం !!

**కుప్పం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త** గొ ర్రెలను మేపుకుని సమీపంలో ఉన్న చెరువులో గొర్రెలు కడిగేందుకు వెళ్లిన ఓ అవ్వ, మనవడు ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం గుడుపల్లె మండలం బిజిగానిపల్లిలో ఈ సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గుడుపల్లె ఎస్సై శ్రీనివాసులు తెలిపిన మేరకు వివరాలిలా.. బిజిగానిపల్లి గ్రామానికి చెందిన మునెమ్మ (62) అనే వృద్ధురాలు తన మనవడు అయిన జయప్రదీప్ (13)ను గొర్రెలు మేపేందుకు వెళ్లింది. గొర్రెలు మేపిన అనంతరం వాటిని కడిగేందుకని సమీపంలో ఉన్న నాగారబండ చెరువు వద్దకు చేరుకున్నారు. గొర్రెలను కడుగుతుండగా లోతు గుర్తించని మునెమ్మ, జయప్రదీప్‌లు నీట మునిగిపోయారు. అయితే గొర్రెలు ఇంటి వద్దకు చేరుకోగా మునెమ్మ, జయప్రదీప్‌లు రాకపోవడంతో కుటుంబీకులు కంగారుతో చుట్టుపక్కల గాలించారు. నాగారబండ చెరువు వద్ద వారి చెప్పులు ఉండడంతో నీట మునిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. మునెమ్మ, జయప్రదీప్‌లను చెరువునుంచి బయటకు తీయగా అప్పటికే వారు మృతి చెంది ఉన్నారనా న్నరు. మృతదేహాలకు పంచనామా నిర్వహించి కుటుంబీకులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మునెమ్మ, జయప్రదీప్‌లు అనుకోని సంఘటనతో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## రూ.4965 కోట్ల అంచనా తో వివిధ దశల్లో కొనసాగుతున్న 55 ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుల పనులు

### సమీక్షించిన చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్

**విజయవాడ ఏప్రిల్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో దాదాపు రూ.1095 కోట్ల వ్యయంతో చేపట్టిన 7(400కెవి), 11(220కెవి) ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టుల పనులను విజయవంతంగా పూర్తి చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. రాష్ట్రంలోని విజయవాడ విశాఖపట్నం, కడప జోన్లలో ఏపీ ట్రాన్స్కో ఆధ్వర్యంలో చేపట్టిన మౌలిక సదుపాయాల పనుల పురోగతిని సమీక్షించేందుకు ఏపీ ట్రాన్స్కో జెఎండీ కీర్తి చేకూరి, డూరెక్టర్ గ్రిడ్ ఏ కె వీ భాస్కర్ సీఈ, ఎస్ఈలతో కె.విజయానంద్ శుక్రవారం నాడు వర్చువల్‌గాసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కే విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ ప్రసార వ్యవస్థను బలోపేతం చేయడంలో ఏ పీ ట్రాన్స్కో గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు. మొత్తం రూ.1095 కోట్ల విలువైన 7(400కెవి), 11(220కెవి) ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో విద్యుత్ అవసరాలను తీర్చడంలో , విద్యుత్ పంపిణీ సామర్థ్యాన్ని పెంచడంలో ఈ విద్యుత్ ట్రాన్స్మిషన్ ప్రాజెక్టులు కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రూ.4965 కోట్ల విలువైన 55 ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని ఇవి 400కెవి నుంచి 132కెవి వోల్టేజ్ స్థాయిల మధ్య విస్తరణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఈ పనులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పాటు వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

ఈ ప్రాజెక్టులు రాష్ట్ర గిడ్ రిలీయబిలిటీను, ఆపరేషన్‌ను సామర్థ్యాన్ని మెరుగుపరచే వ్యూహాత్మక విస్తరణగా పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం


## వేదపాఠశాలలో సౌకర్యాలు మెరుగుపరచండి

### - సిసి కెమెరాలు తప్పనిసరి
### - రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్



**తిరుమల,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన క్షేత్రంలో ధర్మగిరిలోని వేదపాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు మెరుగుపరచాలని, సిసికెమెరాలు తప్పనిసరిగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశించింది. వేదపాఠశాలలో ఆహారం, పరిశుభ్రత, రక్షణ విషయంలో నిరంతరం పర్యవేక్షణ ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తిరుమలలోని ధర్మగిరి ఎస్వీవేదవిజ్ఞాన పీఠంను శుక్రవారం ఉదయం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాం, ఆదిలక్ష్మి, త్రిపర్ణ, బత్తుల పద్మావతి, జంగం రాజేంద్రప్రసాద్ సందర్శించారు. వేదపాటశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు. అధ్యాపకులు, ప్రిన్సిపాల్‌గా ఆత్మీయంగా మాట్లాడారరు. వేదాధ్యయన, దివ్యప్రబంధన, ఆగమాధ్యాయన, పురోహిత్య అధ్యయన కోర్సుల విధివిధానాలు తెలుసుకున్నారు. 18విభాగాల వరకు అధ్యాపకుల నాణ్యమైన విద్యాబోధన, విద్యార్థులపై ఒత్తిడి చేయొద్దని సూచించారు. ఇక్కడ సమస్యలను తెలుసుకున్నామని, టిటిడి అధికారుల దృష్టికి తీసుకెళ్ళి నివేదిక రూపంలో పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## శ్రీవారి సేవలో 16వ ఫైనాన్స్ కమిషన్



**తిరుమల,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి::** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని 16వ ఆర్థిక సంఘం కమిషన్ శుక్రవారం ఉదయం దర్శించుకుంది. కమిషన్ ఛైర్మన్ డాక్టర్ అరవింద్ పనాగ్రియా, రాష్ట్రఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఫైనాన్స్ కమిషన్ కార్యదర్శి రిత్విక్‌పాండే, సంయుక్తకార్యదర్శి కెకె మిశ్ర, సభ్యులు అజయ్‌నారాయణజా, డాక్టర్ మనోజ్‌పాండ, డాక్టర్ సౌమ్యకంటిఘోష్ తదితరులు ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న సినీనటి ప్రీతిజింతా



**తిరుమల,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం సినీనటి ప్రీతిజింతా, దివంగత ఎన్టీఆర్ చిన్నకుమారుడు జైశంకర్‌కృష్ణ, పార్లమెంటరీ ఇండస్ట్రీ కమిటీ కమిషన్ తిరుమలకు వచ్చారు. ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సేవాభావంతో విధులు నిర్వహించండి

### - రద్దీ పెరిగితే మినీకల్యాణకట్టలకు భక్తులు
### - తనిఖీల్లో ఛైర్మన్ నాయుడు



**తిరుమల,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** సుదూరప్రాంతాల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులు, మొక్కుబడుల్లో తలనీలాలు సమర్పించే కల్యాణకట్టలో క్షురకులు సేవాభావంతో విధులు నిర్వహించాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆదేశించారు. క్షురకులు భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. పెద్ద కల్యాణకట్టలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటే మినీ కల్యాణకట్టలకు భక్తులను పంపాలన్నారు. వేసవికాలలంలో రద్దీ ఎక్కువ సమయాల్లో క్షురకులు సంయమనంతో భక్తులకు సేవలందించాలన్నారు. శుక్రవారం సాయంత్రం తిరుమలలో కల్యాణకట్టలో ఛైర్మన్ బిఆర్‌నాయుడు, సభ్యులు శాంతారామ్, నరేష్‌కుమార్‌తో కలసి ఆయన తనిఖీలు చేశారు. భక్తులతో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. సేవలపట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## నాణ్యతా ప్రమాణాల్లో పద్మావతి విశ్వవిద్యాలయం ఆదర్శం

### - ఐఎస్ఓ సర్టిఫికెట్ ప్రదానంలో ఆలపాటి శివయ్య



**తిరుపతి,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లోనే తొలిమహిళ విశ్వవిద్యాలయం తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయం విద్యాబోధన, సౌకర్యాలు కల్పన నాణ్యతాప్రమాణాల్లో ఆదర్శమని ఆడిటింగ్ బృందం అభినందించింది. అన్ని విభాగాల్లోనూ మెరుగైన సౌకర్యాలు, విద్యాప్రమాణాలు పాటిస్తున్నందున ఐఎస్ఓ 21001-2018 ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఐఎస్ఓ 50001-2018, ఐఎస్ఓ 14001-205 అవార్డులు లభించాయి. 16,17తేదీల్లో జరిగిన ఆడిట్‌లో విశ్వవిద్యాలయంలో అన్ని అకడమిక్, పరిపాలన శాఖలు నాణ్యతా ప్రమాణాలను అత్యుత్తమంగా పాటిస్తున్నాయని బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి ఆలపాటి శివయ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య రజినీ ,ఐక్యూఎసి డైరెక్టర్ ఆచార్య త్రిపురసుందరిలకు ఐఎస్ఓ సర్టిఫికెట్‌లను అధికారికంగా అందజేశారు.

## తిరుమలలో కారు దగ్ధం - షార్టుసర్క్యూట్‌తో ప్రమాదం

**తిరుమల,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వచ్చిన ఒంగోలు భక్తుల కారు శుక్రవారం వేకువజామున తిరుమలలోని కౌస్తుభం పార్కింగ్‌లో అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. కారులోంచి భక్తులు క్రిందకు దిగి వెళ్ళిన తరువాత ఈ సంఘటన జరగడంతో ప్రాణనష్టం సంభవించలేదు. ఒంగోలుకు చెందిన నరేంద్రకుమార్ ఐదుమంది కుటుంబసభ్యులతో శుక్రవారం వేకువజామున తిరుమలకు వచ్చారు. కారులోంచి అందరూ దిగి గదికోసం సిఆర్ఓ కార్యాలయం వద్దకు వెళ్ళారు. అదే సమయంలో కారులో ఇంజిన్‌లో వైర్లు సర్క్యూట్ కావడంతో మంటలు వ్యాపించాయి. కొద్దిసమయంలోనే మంటలు పెద్దవై కారు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అర్పివేశారు. అప్పటికే కారులో ఉన్న భక్తుల వస్తువులు, దుస్తులు, నగదు కాలిపోయాయి. ఈ ప్రమాదంతో అక్కడ భక్తులు పరుగులుతీశారు. సమీపంలోనే ఆపివున్న వాహనాలను పక్కకు తీశారు.

19-04pg7exHMNWJQE.qxd:19-04pg7exHMNWJQE.qxd 19/04/25 12:53 AM Page 1



# కొత్త టెక్నాలజీ ద్వారా అగ్ని ప్రమాదాలు నివారణకు చర్యలు

## హోంమంత్రి అనిత

**విజయవాడ,ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** అగ్నిమాపక సిబ్బంది సేవలు ఎనలేనివని, ఎక్కడ అగ్ని ప్రమాదం జరిగినా అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందు వరుసలో ఉంటూ ప్రజల ఆస్తులను, ప్రాణాలను కాపాడతారన్నారు. విజయవాడ వరద



విపత్తు స్పందన,అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో జరిగిన మాక్‌డ్రిల్‌లో అధికారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న వంగలపూడి అనిత, హోమ్ శాఖ మంత్రి

సమయంలో 2 వేల ఇళ్లను ఫైర్ సిబ్బంది 150 ఫైర్ ఇంజన్లతో ఇళ్లను, రోడ్లను శుభ్రం చేశారని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు కూటమి ప్రభుత్వం వచ్చాక ఫైర్ విభాగం ఆధునికీకరణకు రూ. 250 కోట్లు కేటాయించామన్నారుఅగ్నిమాపక వారోత్స వాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ట్రెండ్ సెట్ మాల్ లో శుక్రవారం మాక్‌డ్రిల్ నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్రాన్ని అగ్ని ప్రమాద రహితంగా మార్చడమే లక్ష్యం గా పెట్టుకున్నామన్నారు. అందులో భాగంగా మాల్స్ లో అనుకోని రీతిలో అగ్ని ప్రమాదాలు సంబవిస్తే ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే విషయంపై ఫైర్ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ రోజు మాక్ డ్రిల్ నిర్వహించటం జరిగిందన్నారు. అనుకోని అగ్ని ప్రమాదాలు జరిగితే ఎలా వ్యవహరించాలనే విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించటానికే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏప్రిల్ 14 నుంచి 20 వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక వారోత్స వాలు జరుగుతుంటాయన్నారు. ఇందుకు కారణం 1944 ఏప్రిల్ 14 న ముంబాయి ఓడరేవులో అతిపెద్ద అగ్ని ప్రమాదం జరిగిందన్నారు. అందులో 66 మంది అగ్నిమాపక సిబ్బంది చనిపోవటం, 87 మంది సిబ్బంది గాయాలపాలవటం జరిగిందన్నారు. అమరవీరుల జ్ఞాపకార్థంగా ఈ వారోత్సవాలు జరుపుకుంటున్నారన్నారు. వారం రోజులపాటు అగ్ని ప్రమాదాలపై వివిధ కార్యక్రమాలు ఫైర్ సిబ్బంది నిర్వహిస్తున్నారన్నారు. 2025 కి అగ్ని సురక్షిత భారతదేశం తయారు కావాలనే ముఖ్య సందేశంతో ఈ వారోత్స వాలు నిర్వహిస్తున్నామన్నారు. మాల్స్ సహా ఎత్తైన ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు అధునాతన వాహనాలు కొనుగోలు చేశామన్నారు.. జపాన్ నుంచి 3 వాహనాలు కొనుగోలు చేశామన్నారు. అందులో విజయవాడలో రూ. 10 కోట్ల తో అధునాతన టర్న్ టేబుల్ వ్యాన్, వైజాగ్ లో రూ. 20 కోట్లతో ఒక వాహనం, అదేవిధంగా తిరుపతిలో ఒక వాహనం కొనుగోలు చేశామన్నారు. ఈ వాహనాలు 55 మీటర్ల ఎత్తు వరకు తమ సేవలను అందించనున్నాయన్నారు. ఫైర్ విభాగంలో అవసరమైన 190 కొత్త వాహనాలు కొనుగోలు చేశామన్నారు. టెక్నాలజీ వినియోగించి ఫైర్ ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫైర్ విభాగంలో సిబ్బంది కొరత ను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫైర్ స్టేషన్స్ లేని చోట కొత్త వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. మాక్ డ్రిల్ లో భాగంగా ప్రదర్శించిన సిలిండర్ ఫైర్ డెమో బాగా చూపించారన్నారు. ఇటీవల అనకాపల్లి జిల్లాలో జరిగిన బాణా సంచా పేలుడులో ఫైర్ సిబ్బంది సేవలు అనిర్వచనీయమన్నారు. రాష్ట్రంలో పెద్ద నగరాల్లో అగ్ని ప్రమాదాలపై సేఫ్టీ ప్రికాషనరీపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగితే ప్రతి ఒక్కరూ పానిక్ అవుతారన్నారు. అలా పానిక్ కాకుండా గ్యాస్ ప్రమాదం జరిగితే ఎలా నియంత్రించాలో చాలా బాగా డెమో చేసి ఫైర్ సిబ్బంది చూపించారన్నారు.

# జబ్బులు మన ఆహ్వానం లేకుండా రావు : మంత్రి సత్యకుమార్ యాదవ్

## - కాలేయ వ్యాధుల్ని అరికట్టండి, ఫేస్‌బుక్ వేదికగా మంత్రి వ్యాఖ్యలు

**విజయవాడ,ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** సాధారణంగా వ్యాధులు మన ఆహ్వానం లేకుండా రావని, సరైన జీవన విధానాన్ని అనుసరించడం ద్వారా జబ్బుల్ని అరికట్టవచ్చని వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఏప్రిల్ 19 ని "ప్రపంచ కాలేయ దినం" జరుపుకుంటున్న సందర్భంగా పెస్‌బుక్ వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ సరైన జీవన విధానంలో కాలేయ వ్యాధుల్ని అరికట్టడానికి సరైన ఆహారం, జీవన అలవాట్లను అనుసరించాలని పిలుపునిచ్చారు.ఆహారమే మందు అనే ఇతివృత్తంతో...ప్రజల్లో సరైన పోషకాలతో కూడిన ఆహారం ద్వారా కాలేయ వ్యాధుల్ని అరికట్టే దిశగా ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడానికి ఈ ప్రపంచ కాలేయ దినాన్ని జరపటానికి ప్రపంచ వ్యాప్తంగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారుఅనారోగ్యకర ఆహారం, ఊబకాయం, మద్యపానం, మధుమేహం, అపరిశుభ్రత, అనియంత్రిత సెక్స్, శరీరంపై టాటూలు వేయించుకోవడం, వాడిన సిరంజీలను తిరిగి వాడడం, హెపటైటిస్ నిరోదక టీకాలు వేయించుకోకపోవడం వల్ల కాలేయ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారుజీర్ణ ప్రక్రియ, శరీరంలోని వ్యర్థ పదార్థాల్ని తొలగించడం, రక్త ప్రసరణ సవ్యంగా జరగడంలో కాలేయం ప్రముఖ పాత్ర వహిస్తుందని, కనుక ప్రజలు ఆహార, జీవన అలవాట్లపై తగు శ్రద్ధ వహించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. జీవన ప్రక్రియకు అవసరమైన వందలాది రసాయనాల్ని తయారు చేసే కాలేయం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు38 శాతం ప్రజల్లో ఫ్యాటీ లివర్ ( కాలేయంపై కొవ్వు పేరుకుపోవడం) పై మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కాలేయం ప్రాధాన్యత దృష్ట్యా సరైన "ఆహారం సరైన జీవన శైలి" అవలంబించడానికి ప్రపంచ కాలేయ దినం సందర్భంగా ప్రజలు దీక్షబూని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

# ఎంసెట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

## - ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. కె మధుమూర్తి

**విజయవాడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఎంసెట్ ఎంట్రన్స్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ కె మధుమూర్తి తెలిపారు. శుక్రవారం నా డు ఆయన ట్రిబుల్‌ఐటి చాన్సలర్‌గా కూడా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాట్లాడుతూ ఎంసెట్‌తో పాటు మిగిలిన సెట్స్ ఎంట్రన్స్ పరీక్షలు యాధావిధిగా నిర్వహిస్తామన్నారు. కొన్ని ట్రిబుల్‌ఐటిల్లో మౌలిక వసతులపై వచ్చిన ఫిర్యాదుల మేరకు నాణ్యతా ప్రమాణాలు పెంచుతామని, సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మెరిట్ విద్యార్థులు ట్రిపుల్‌ఐటిల్లో చేరుతున్నారని, వారికి సకల సదుపాయాలు కల్పిస్తామని, వారికి కార్పొరేట్ కంపెనీల్లో మంచి ప్యాకేజిలతో ఉపాధిఅవకాశాలు లభిస్తున్నాయన్నారు. ట్రిపుల్‌ఐటిల్లో మౌలికవసతుల పెంపకం, విద్యాప్రమాణాలు పెంచడం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటయిందన్నారు. విదేశీవిద్యను ఏపిలో అందించే లా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కసరత్తు జరుగుతోందన్నారు. విదేశాల్లో వున్న విద్యార్థులు సైతం ఆంధ్ర ప్రదేశ్‌కు వచ్చి ఉన్నత విద్యనభ్యసించడానికి కావాల్సిన విద్యాసంస్థల ఏర్పాటు, వాటిల్లో నాణ్యమైన విద్యాబోధన అందించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ విద్యాహబ్బుగా మారుతుందన్నారు. ప్రస్తుతం అన్ని రకాల ఎంట్రన్స్ టెస్టులు తేదీలను ప్రకటించామని, వాటికనుగుణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఆయా తేదీల్లో ఎంసెట్‌తోపాటు అన్ని ఎంట్రన్స్ పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ సారి ఎంసెట్‌కు ఎక్కువమంది పరీక్షలు రాయబోతున్నారని, దానికి తగిన



ట్రిబుల్‌ఐటి చాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రొ కె మధుమూర్తి

ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ట్రిబుల్‌ఐటి చాన్సలర్గా బాధ్యతలు డా కె మధుమూర్తి స్వీకరించిన సందర్భంగా ఉన్నత విద్యామండలి కార్యదర్శి టివిఎస్ కృష్ణమూర్తి, డా బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ ఓఎస్‌డి డా వెలగా జోషి తదితరులు కలిసి అభినందనలు తెలిపారు.

# ఇళ్లు లేని పేదవారికి ఇళ్లు కట్టించటమే లక్ష్యం

## - గృహనిర్మాణ శాఖమంత్రి కొలుసు పార్థసారధి

విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రం లో ప్రతీ పేద వాడికి అన్నీ సౌకర్యాలుతో ఇళ్ళు నిర్మించటమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర గృహ నిర్మాణం,సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు.పార్థసారధి అన్నారు.రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ గా నియమితులైన ఎం.శివప్రసాద్ శుక్రవారం విజయవాడ లోని మంత్రి మజిలీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి,పుష్పగుచ్చం అంద చేసి మంత్రి గారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ సందర్భంగా మంత్రి గారు గృహనిర్మాణ శాఖలోని పలు అభివృద్ధి కార్యక్రమాల పై మేనేజింగ్ డైక్టర్ తో చర్చించి దిశా నిర్దేశం చేసేరు.జూన్ నాటికి నిర్దేశించిన ఇళ్ల నిర్మాణల పురోగతని శివప్రసాద్ మంత్రికి వివరించేరు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇళ్ళు నిర్మాణాలు పూర్తి చేయడానికి అధికారులంతా కృషి చేస్తున్నారని,గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ అజేయ్ జైన్ ప్రతీ రోజు జిల్లా కలెక్టర్లు తోనూ ఇతర అధికారులు తోనూ నిత్యం సిమిక్షితున్నారని,జిల్లాలోని సంభందిత అధికారులు ఆంతా ఇళ్ల నిర్మాణల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని మంత్రికి వివరించేరు.గృహ నిర్మాణ శాఖ పనితీరు పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేసేరు.ఘనంగా జన్మదిన వేడుకులు రాష్ట్ర మంత్రి జన్మ దిన వేడుకులు ఘనంగా జరిగాయి మంత్రి కొలుసు.పార్ధ సారధి జన్మ దిన వేడుకులు ఘనంగా జరిగాయి. హైదరాబాద్ నుంచి గన్నవరం విమానాశ్రాయానికి వచ్చిన మంత్రికి ఘన స్వాగతం లభించింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలు,పశ్చిమ గోదావరి జిల్లాల నాయుకులు, అధికారులు, కార్యకర్తలు,వివిధ వర్గాల ప్రజలు మేళా తాళటుతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. విదేశీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ ఎం నారా.చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా.లోకేష్,రాష్ట్ర మంత్రులు,



మంత్రి పార్ధసారధి జన్మదినోత్సవం సందర్భంగా ఆయనను అభినందిస్తున్నరాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్

పార్లమెంటు సభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ విజయానంద్,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ అజేయ్ జైన్,రాష్ట్ర సమాచార డైరెక్టర్ హిమాన్స్ శుక్ల శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు,పార్టీ నాయుకులు,మంత్రి గారికి అభినందనలు తెలియచేశారు.


# గ్రేడ్-1 విఆర్వోలుగా ప్రమోషన్లు అభినందనీయం

## రాష్ట్ర విఆర్వో సంఘ అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు

**విజయవాడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రేడ్-2 విఆర్వోలకు 166 జీవో ప్రకారం శ్రీకాకుళం జిల్లా నుండి సుమారు 93మంది గ్రేడ్-1 విఆర్వోలుగా ప్రమోషన్లు కల్పిస్తూ ఆదేశాలివ్వడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అద్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌కు, జిల్లా అధికారులందరికి శ్రీకాకుళం జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నాయకులకు పేరు పేరునా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం తరపున కృతజ్ఞతలు తెలియచేశారు. 166 జీవో వచ్చి సుమారు రెండు సంవత్సరాలు గడచినా ఇప్పటివరకు ఏ జిల్లాలో కూడా గ్రేడు-2 నుండి గ్రేడ్-1 విఆర్వోలుగా ప్రమోషన్లు కల్పించకపోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1200 గ్రేడ్-1 పోస్టులు ఖాళీగా ఉండడం, వాటిని గ్రేడ్-2 విఆర్వోలుగా భర్తీ చేయకపోవడం వల్ల విఆర్వోలు తీవ్ర పని వత్తిడితో ఇప్పటి వరకు ఎంతో ఇబ్బందులు పడడం జరిగింది. ఇప్పటికైనా శ్రీకాకుళం జిల్లాలో చొరవ తీసుకుని ఆ జిల్లా అధికారులు చేసిన విధంగా రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల అధికారులు, అన్ని జిల్లాల్లో ఖాళీగా ఉన్న గ్రేడ్-1 స్థానంలో గ్రేడ్-2 విఆర్వోలకు ప్రమోషన్లు కల్పించి ఖాళీలు భర్తీ చేయాలని రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు కోరారు. అలాగే రాష్ట్రంలో అర్హులైన విఆర్ఏలను ఖాళీ అయిన గ్రేడ్-2 విఆర్వోల స్థానంలో ప్రమోషన్లు కల్పించి వెంటనే ఖాళీలు భర్తీ చేయాలని వారు కోరారు.

# గోవుల మృతిపై అసత్యఆరోపణలంటూ భూమనపై కేసు

**తిరుమల,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి గోశాలలో వందకుపైగా గోవులు మరణించాయని అసత్యఆరోపణలు చేసి, భక్తుల మనోభావాలు దెబ్బతీశారని టిటిడి మాజీఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిపై తిరుపతిలో పోలీసులు కేసు నమోదు చేశారు. టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఫిర్యాదు మేరకు తిరుపతి ఎస్వీయూనివర్సిటీ పోలీసులు భూమనపై బిఎన్ఎస్ యాక్ట్ 353(1), 299,74 ఐటి యాక్ట్ 2000నుండి 2008 పలు సెక్షన్లక్రింద కేసు నమోదైంది. ఇప్పటికే గోవుల మృతి ఆరోపణలపై ఆయనపైకేసు నమోదు చేయాలని భానుప్రకాశ్‌రెడ్డి ఎస్పీ హర్షవర్ధన్‌రాజును కలసి మంగళవారం ఫిర్యాదు చేసిన విషయం విదితమే.



గురువారం గోశాలకు భారీగా కార్యకర్తలతో ప్రదర్శనగా రావడానికి ప్రయత్నించి శాంతిభద్రతలకు ఆటంకం కలిగించేలా వ్యవహరించారనే ఫిర్యాదు కూడా ఉంది.

-వందకేసులుపెట్టినా భయపడను-మిమ్మల్ని వదలిపెట్టే ప్రసక్తేలేదు: భూమన ఒకటికాదు వందకేసులు పెట్టినా తాను భయపడనిటిటిడి మాజీఛైర్మన్, వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డి అనానరు. తనపై కేసులు పెట్టడంపై ఆయన శుక్రవారం స్పందించారు. తపపై వ్యక్తిగత దాడులు, వ్యక్తిగత హననం చేస్తే భయపడిపోతానని అనుకుంటున్నారని, ఏం చేసినా తప్పులను ఎత్తిచూపిస్తామన్నారు. తాను ధర్మంవైపు నిలబడుతానన్నారు. మీరు చేస్తున్న అరాచకాలపై పోరాడుతూనే ఉంటానన్నారు. ఉద్యమాల నుండి వచ్చిన వాడినని, న్యాయం పక్కన నిలబడటానికి ఎంతదూరం అయినా వెళతానని మీడియాకు తెలిపారు.

# 21న హుండీల లెక్కింపు - జగన్మాతకు పసిడి హారం

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఈనెల 21న మహామండపంలోని 6వ అంతస్తులో శ్రీ అమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలు లెక్కిస్తామని ఈవో కె రామచంద్ర మోహన్ తెలిపారు. - దుర్గమ్మవారికి విస్సన్నపేటకు చెందిన బి వెంకటరెడ్డి 20.300 మిల్లీ గ్రాముల తూకం గల బంగారు హారంను శుక్రవారం ఆలయాధికారులకు అందించారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - నిత్యాన్నదానానికి విరాళాలు: దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదానానికి విజయవాడకు చెందిన సిహెచ్‌ఎం మీనాక్షి రు.1లక్ష విరాళం, విజయవాడకు చెందిన కె కృష్ణమూర్తి రు.1లక్ష 11వేల 111ల విరాళాలను శుక్రవారం ఆలయాధి కారులకు అందిం చారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శనం ఏర్పాట్లు చేసిన అధి కారులు, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెం టోలను అందించారు. వేదపం డితులు వేదాశీర్వ చనాలు పలికారు. - జగన్మాతకు నృత్యకళార్చన: దుర్గమ్మవారి సన్నిధిలో శుక్రవారం కళావేదికపై కూచిపూడి నృత్యాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. విజయవాడకు చెందిన శ్రీ వాగ్దేవి కూచిపూడి





దాతలందించిన బంగారు హారం

నృత్యాలయ 22 మంది విద్యార్థులు ఎం గేయ అక్షిత ఆధ్వ ర్యంలో భక్తి కీర్తనలకు అను గుణంగా లయబద్ధంగా నృత్య రీతులను ప్రదర్శించి ఆహుతుల మన్న నలందుకున్నారు. అధికారులు వారికి దుర్గమ్మవారి దర్శనం కల్పించి, ప్రసాదాలు అందించారు.

# తార్నాక ఆర్‌టిసి ఆస్పత్రిలో క్యాథ్‌ల్యాబ్ సేవలు

### అందుబాటులోకి 12 బెడ్ల ఎమర్జెన్సీ కేర్ యూనిట్

### ప్రారంభించిన ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** తార్నాకలోని టిజిఎస్ఆర్‌టిసి ఆసుపత్రిలో గుండె జబ్బులకు సంబంధించిన క్యాథ్ ల్యాబ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. క్యాథ్ ల్యాబ్‌తో పాటు 12 బెడ్లకు విస్తరించిన ఎమర్జెన్సీ కేర్ యూనిట్‌ను శుక్రవారం సంస్థ ఎండి విసి సజ్జనార్ ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వెంకన్న, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజా మూర్తి, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శ్రీనివాస్ తో పాటు ఐఓసీఎల్ నుంచి సురజ్ కుమార్, భాస్కర్ రావు, కైలాస్ కాంత్, నిర్మాన్ ఆర్గనైజేషన్ నుంచి శాంతి కుమార్, అనురాధ, ఫ్యాక్ట్స్ ఫౌండేషన్ ఎండి శ్రీనివాస్ కుమార్, అశోక్ లేలాండ్ ప్రతినిధులు నీరేష్ తివారి, సూర్యనారాయణ, రమేశ్ శాస్త్రి పాల్గొన్నారు. ఫ్యాక్ట్స్ ఫౌండేషన్ సహకారంతో తార్నాక ఆసుపత్రిలో క్యాథ్ ల్యాబ్‌ను సంస్థ ఏర్పాటు చేయగా.. క్రిటికల్ కార్డియక్ కేర్ యూనిట్‌కు అశోక్ లేలాండ్ సంస్థ సహకరించింది. ఎమర్జెన్సీ కేర్ యూనిట్ విస్తరణకు నిర్మాణ్ డాట్ ఓఆర్‌జీ అనే సంస్థ ద్వారా ఐఓసీఎల్ ఆర్థిక సాయం చేసింది. సజ్జనార్ మాట్లాడుతూ.. ఆర్‌టిసికి ప్రధాన వనరులైన ఉద్యోగులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆరోగ్యంగా ఉంటుం దని యాజమాన్యం భావిస్తుందన్నారు. అందుకే తార్నాక ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్ప త్రిగా తీరిదిద్దామని చెప్పారు. దేశంలో ఏ ఆర్‌టిసిలో లేనివిధంగా ఉద్యో గులకు ఇక్కడ కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. తార్నాక ఆస్పత్రిలో 2021లో ప్రతిరోజు సగటున 600 మంది ఔట్‌పేషంట్లు రాగా.. ప్రస్తుతం దాదాపు 2 వేలకు పెరిగిందని తెలిపారు. ఆర్‌టిసి ఉద్యోగుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని క్యాథ్ ల్యాబ్, క్రిటికల్ కార్డియక్ కేర్ యూనిట్‌తోపాటు ఎమర్జెన్సీ కేర్ యూనిట్ విస్తరణకు సహకరించిన ఐఓసీఎల్, ఫ్యాక్ట్స్ ఫౌండేషన్, అశోక్ లేలాండ్ సంస్థల ప్రతినిధులను ఆర్‌టిసి ఎండి విసి సజ్జనార్ అభినందించారు.

# అక్రమార్కుల్లో భయం పుట్టిస్తున్న శిక్షలు

## గంజాయి, డ్రగ్స్ నిందితుల్లో పెరుగుతున్న గుబులు

## శిక్షలు పడుతున్న జిల్లాల్లో టాప్‌లో మెదక్, సంగారెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** ఎక్సైజ్ శాఖ నమోదు చేసిన కేసుల్లో వరుస శిక్షల తీర్పులు గంజాయి, డ్రగ్స్ నిందితుల్లో గుబులు పుట్టిస్తున్నాయి. గంజాయి, డ్రగ్స్ పట్టుబడిన కేసుల్లో వరుసగా నిందితులకు శిక్షలు పడుతు న్నాయి. డ్రగ్స్, గంజాయి శిక్షలు పడుతున్న జిల్లాలో తెలంగాణలో మెదక్, సంగారెడ్డి జిల్లాలు టాప్‌లో నిలిచాయి. ఎక్సైజ్ శాఖ అంటేనే ..మద్యం, తయారీ, అమ్మకాలపైనే యంత్రాంగం దృష్టి పెడుతారు అనే అపవాదు ఉంది. కాని ఎక్సైజ్‌శాఖలో ఎన్‌ఫోర్స్ మెంట్, ఎస్టీఎఫ్, డీటీఎఫ్, ఎక్సైజ్ టీమ్‌లు ఉంటాయనే విషయం చాల మందికి తెలియదు. మద్యం అమ్మకాలతో పాటు నాన్ డ్యూటీపెయిడ్ లిక్కర్, డ్రగ్స్, గంజాయి, ఆల్ఫ్రాజోలం, క్లోరో హైడ్రేడ్, కల్తీ మద్యం తయారీ, అక్రమ రవాణపై ప్రత్యేక దృష్టి పెట్టి దాడులు నిర్వ హించి కేసులు నమోదు చేస్తారనే విషయం చాల మంది తెలియదు.ప్రత్యేక శిక్షదాడులు నిర్వహించే టీమ్‌ల పర్యవేక్షణ అధికారిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు సీనియర్ ఐపీఎస్ అఫిసర్ వి.బి.కమలాసన్‌రెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కేసుల నమోదు, నిందితుల అరెస్టులతో వదిలి వేయకుండా నిందితులకు కేసుల్లో శిక్షలు పడితేనే అందరిలో భయం ఉంటుందని, శిక్షలు పడితే క్రైమ్ రేట్ తగ్గుతుందనే అలోచనలతో చాల కేసుల్లో చార్జీషిట్స్ రాయడం నుంచి పంచనామా వరకు ఎక్సైజ్ శాఖకు అన్ని స్థాయిల్లో పోలీస్ ఆకాడమీలో శిక్షణ ఇప్పించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపాలని ఇచ్చిన అదేశాల మేరకు ఎక్సైజ్‌శాఖ డెరెక్టర్ పరిధిలో పని చేసే నాలుగు ఎస్టీఎఫ్ టీమ్‌లతో దాడులను ముమ్మరం చేయించడం గంజాయి, డ్రగ్స్‌ను పెద్ద మొత్తంలో పుట్టకోవడం, కేసులు నమోదు చేస్తూ ఉండడంతో ఎక్సైజ్‌శాఖకు పోలీసుల స్థాయిలో గుర్తింపు లభించింది.ఆపరేషన్ ధూల్‌పేట్‌తో గంజాయి అమ్మకాలకు చెక్ పడిరది. 2024లో 1162 ఎన్‌పీడీఎస్ కేసుల నమోదు, 6400 కేజీల గంజాయి 683.81ఎండీఎంఎ డ్రగ్స్‌ను పట్టుకొని ఎక్సైజ్ శాఖ సత్తా చాటారు.శిక్షలు పడుతున్న జిల్లాల్లో టాప్‌లో మెదక్, సంగారెడ్డి ఎక్సైజ్ శాఖలో తెలంగాణ జిల్లాలో నమ్మోదైన కేసుల్లో ఎక్కువ శిక్షలు పడుతున్న జిల్లాల్లో సంగారెడ్డి, మెదక్ జిల్లా మొదటి, రెండో స్థానాల్లో నిలిశాయి. సంగా రెడ్డిలో 21 కేసుల్లో శిక్షలు పడ్డాయి, మెదక్‌లో 10 కేసుల్లో శిక్షలు పడ్డాయి. ఖమ్మం, కొత్తగూడంలో 9 కేసుల్లో శిక్షలు, హైదరాబాద్ మల్కాజిగిరిలో 6, మొత్తంగా తెలంగాణలో 60 కేసుల్లో నిందితులకు శిక్షలుపడ్డాయి. మహ బూబ్‌నగర్‌లో తొలిసారిగా 5.030 కేజీల హాషీష్ అయిల్‌ను ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు సరఫరా చేస్తు ఉండగా పట్టుబడిన ఇద్దరు నిందితులు నర్తం రాయ్, ధర్మేంధర్ కుమార్ రాయ్‌లకు పదేళ్ల ౹జైలు శిక్ష, రూ. లక్ష చొప్పున జరిమానా విధించారు. సంగారెడ్డిలో గురువారం అద్దెంకి సంగప్పా అనే వ్యక్తి ఐదేళ్ల ౹జైలు శిక్ష, రూ.25 వేల జరిమానా విధంచారు. సంగారెడ్డిలో వరుసగా గత రెండు మూడు నెలల నుంచి 6 కేసుల్లో శిక్షలు పడ్డాయి. 2024లో చేపట్టిన ఆపరేషన్ ధూల్‌పేట్‌లో భాగంగా 100 గంజాయి కేసుల్లో పట్టుబడిన నిందితులకు, హైదరాబాద్‌తోపాటు ఇతర జిల్లాల్లో గంజాయి, డ్రగ్స్‌తో పట్టుబడిన 950 కేసుల్లో నిందితులకు భారీగా శిక్షలు పడే అవకాశం ఉంటుందని భావిస్తుంది. నిందితులకు శిక్షలు పడడం పెరిగితే క్రైమ్ రేట్ తగ్గ తుందని అంచనా ఎక్సైజ్‌శాఖ వేస్తుంది. కేసుల్లో నిందితులకు శిక్షలు పడినపుడు మళ్లీ క్రైమ్ చేయడానికి భయపడుతారు. మిగితావారు కూడ నేరాలు చేయడానికి



భయపడుతారు. శిక్షలుపడితే క్రైమ్ రేట్ తగ్గుతుంది. నేరస్తులు గంజాయి, డ్రగ్స్‌తో పట్టు బడినపుడు సరియైన రీతిలో పంచనామా, చార్జీ షీట్ రాసి, పంచులను పెట్టినపుడు కేసు బలంగా ఉంటుంది. ఈ మధ్యకాలంలో ఎక్సైజ్‌శాఖలో నమోదు చేసిన కేసుల్లో శిక్షలు పడుతుండటం గమనార్హం.

# బస్తర్ బచావో - భారత్ బచావో

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 18 , ప్రభాతవార్త:** బస్తర్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, మావోయిస్ట్ పార్టీల మధ్య కాల్పుల విరమణ జరగాలని హైద రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత్ బచావో ఆధ్వర్యంలో కాల్పుల విరమణకు మద్దతుగా సభ నిర్వహించారు. ప్రొ. హరగోపాల్ మాట్లాడుతూ కేంద్రం, మావోయిస్ట్ పార్టీ మధ్య జరుగుతున్న యుద్ధంలో నక్సల్స్ పేరుపై అత్యధికంగా ప్రాణాలు కోల్పోతోంది ఆదివాసీలేనని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో ఆది వాసీలకు పొందుపర్చిన షెడ్యూల్ 5, 6లను ప్రభుత్వాలు కఠినంగా అమలు పరచాలన్నారు. మేధావుల సమక్షంలో ఏర్పడ్డ ప్లానింగ్ కమిటీ నివేదికను సమీక్షించాలని, ఆదివాసీల పట్ల మానవీయంగా వ్యవహరించాలని మావోయిస్ట్ పార్టీ తో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి బస్తర్‌లో కాల్పుల విరమణ జరపాలన్నారు. ఆదివాసీ నాయకురాలు సోనీ సోరి మాట్లాడుతూ బస్తర్‌లో సల్వా జుడుమ్, ఇతర ఆదివాసీలపై విపరీతమైన హింస జరుగుతోందని, నక్సల్స్ పేరుపై ఆది వాసీలను హింసిస్తున్నారన్నారు.

19-4pg10.qxd:19-4pg10.qxd 19/04/25 11:18 PM Page 1




# సూపర్ ఓవర్ కిక్



## 14 మ్యాచ్‌ల్లో సూపర్ ఓవర్‌లో ఫలితం
## మస్తు మజాగా ఐపిఎల్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ మ్యాచ్‌లు ఎంత మజా ఇస్తాయో అంతకంటే ఎక్కువ కిక్ ఇచ్చేది సూపర్ ఓవర్. ప్రస్తుత ఐపిఎల్‌లో తాజాగా జరిగిన మ్యాచ్‌లోనూ ఆ ముచ్చట తీరింది. అయితే ఇప్పటి వరకు ఐపిఎల్‌లో ఎన్నిసార్లు సూపర్ ఓవర్లు జరిగాయనేది అసక్తికరంగా ఉంది. ఐపిఎల్ 2025లో తొలిసారిగా ఈ నెల 16 రాత్రి సూపర్ ఓవర్ జరిగింది. ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ టై అవ్వడంతో సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. ఇలా ఇప్పటి వరకు ఐపిఎల్ చరిత్రలో 14 సూపర్ ఓవర్ మ్యాచ్‌లు జరిగాయి. ప్రస్తుతం ఐపిఎల్ 18వ సీజన్ జరుగుతుండగా, ఇప్పటి వరకు 14 మ్యాచ్‌లలో సూపర్ ఓవర్‌లో ఫలితం తేలింది. ఐపిఎల్‌లో మొదటి సూపర్ ఓవర్ మ్యాచ్ 23 ఏప్రిల్ 2009లో జరిగింది. రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ తొలిసారిగా సూపర్ ఓవర్ ఆడాయి. ఇరు జట్లు 20 ఓవర్లలో 150 పరుగులు చేయడంతో సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. ఇందులో మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా 6 బంతుల్లో 16 పరుగుల లక్ష్యానుంచగా, రాజస్థాన్ 4 బంతుల్లోనే ఛేదించింది. అలాగే 12 మార్చి 2010లో కింగ్స్ పంజాబ్ 11, చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 136 పరుగులు చేశాయి. దీంతో సూపర్ ఓవర్‌లో పంజాబ్ 18 పరుగులు చేసి విజయం సాధించింది. 16 ఏప్రిల్ 2013లో బెంగళూరు, ఢిల్లీ డేర్‌డెవిల్స్ మధ్య మ్యాచ్‌లో ఇరు జట్లు 152 స్కోర్ చేయడంతో జరిగిన సూపర్ ఓవర్‌లో ఢిల్లీ ఇచ్చిన 12 పరుగులను 2 బంతుల్లోనే బెంగళూరు పూర్తిచేసింది. 19ఏప్రిల్ 2013న సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై రాయల్ ఛాలెంజర్స్ రెండు జట్లు 130 పరుగులు చేయడంతో జరిగిన సూపర్ ఓవర్‌లో బెంగళూరు టార్గెట్‌ను హైదరాబాద్ ఈజీగా ఛేదించింది. 2014లో కోల్‌కతాతో జరిగిన సూపర్ ఓవర్‌లో రాజస్థాన్ 11 పరుగులు చేసి గెలిచింది. 2015లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన సూపర్‌ఓవర్‌లో పంజాబ్ సూపర్ ఓవర్‌లో 12 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. 2017లో గుజరాత్ లయన్స్‌తో సూపర్ ఓవర్ ఫైట్‌లో ముంబై 11 రన్స్‌తో గెలిచింది. 2019లో సన్‌రైజర్స్‌తో సూపర్ ఓవర్ ముంబై ఇండియన్ 9 పరుగులు చేసి విజయానికి చేరుకుంది. 2019లో కోల్‌కతాతో జరిగగిన సూపర్ ఓవర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 10 రన్స్‌తో గెలిచింది. 2020లో కింగ్స్ పంజాబ్‌లో జరిగిన సూపర్ ఓవర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 2 పరుగులు ఛేదించి విజయం పొందింది. 2020లో ముంబైతో జరిగిన సూపర్ ఓవర్‌లో ఆర్సీబీ, 2020లో సన్‌సైజర్స్‌తో సూపర్ ఓవర్ మ్యాచ్ కోల్‌కతా నైట్‌రైడర్స్ 2 రన్స్ లక్ష్యాన్ని ఛేదించగా, 2020లో అదే రోజు రాత్రి జరిగిన మరో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు వెళ్లింది. ఇందులో ట్విస్ట్ ఏంటంటే ఆ జట్లు 2 సార్లు సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. పంజాబ్ కింగ్స్, ముంబై మధ్య జరిగిన మొదటి సూపర్ ఓవర్ టై అయింది. రెండు జట్లు కూడా ఐదేసి పరుగులు చేయడంతో రెండో సూపర్ ఓవర్ ఆడించగా, దీంతో పంజాబ్ 11 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. 2021లో సన్‌రైజర్స్‌తో సూపర్ ఓవర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 3 రన్స్‌తో గెలిచింది.



## జావెలిన్ త్రోలో భారత్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** జావెలిన్ త్రోలో భారత్‌కు స్వర్ణ పతకం దక్కింది. భారత్ స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా 2025 సీజన్‌ను స్వర్ణ పతకంతో శుభారంభం చేశాడు. దక్షిణాఫ్రికాలో జరిన పాచెఫ్‌స్ట్రూమ్ ఇన్విటేషనల్ ట్రాక్ ఈవెంట్‌లో 27 ఏళ్ల నీరజ్ చోప్రా విజేతగా నిలిచాడు. ఆరుగురు పోటీపడ్డ ఈ ఈవెంట్‌లో నీరజ్ జావెలిన్‌ను 84.52 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. దక్షిణాఫ్రికాకు చెందిన డూ స్మిట్ 82.44 మీటర్లు విసిరి రజతాన్ని సంపాదించగా, దక్షిణాఫ్రికాకే చెందిన మరో జావెలిన్ త్రోయర్ రాబర్ట్ సన్ కాంస్యం సాధించాడు. ఇక నీరజ్ పాల్గొన్న ఈ మీట్‌కు వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ ఛాలెంజర్ ఈవెంట్‌గా గుర్తింపు ఉంది. దిగ్గజం జాన్ ఎలెజ్నీను కొత్త కోచ్‌గా నియమించుకున్నాక నీరజ్ చోప్రా పోటీపడ్డ తొలి టోర్నీలో టాప్ ర్యాంక్‌లో నిలవడం విశేషం. నీరజ్ తదుపరి మే నెల 16వ తేదీన జరిగే దోహా డైమండ్ లీగ్ మీట్‌లో, ఆ తర్వాత మే 24న పంచ్‌కులాలో జరిగే క్లాసిక్ జావెలిన్ త్రో టోర్నీలో నీరజ్ చోప్రా పోటీ పడతాడు.

## మహిళల వరల్డ్ కప్‌కు పాకిస్థాన్ క్వాలిఫై
### థాయ్‌లాండ్‌పై 87 పరుగుల తేడాతో గెలుపు



**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా ఈ ఏడాది సెప్టెంబర్-అక్టోబరులలో జరగనున్న మహిళల వన్డే వరల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌కు పాకిస్థాన్ జట్టు అర్హత సాధించింది. వరల్డ్ కప్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్‌లో టాప్-1లో నిలిచిన జట్టుకు ప్రపంచ కప్ బెర్త్‌లు లభిస్తాయి. ఈ నేపథ్యంలో క్వాలిఫయింగ్ టోర్నీలో భాగంగా లాహోర్‌లో థాయ్‌లాండ్‌తో జరిగిన నాల్గవ లీగ్ మ్యాచ్‌లో పాకిస్థాన్ 87 పరుగుల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 205 పరుగులు చేసింది. సిద్రా అమిన్ 80 పరుగులు, 9 ఫోర్లు, కెవెటన్ సనా ఫాతిమా 62 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గా అర్థ సెంచరీలతో రాణించారు. అనంతరం లక్ష్య ఛేదనలో బ్యాటింగ్‌కు దిగిన థాయ్‌లాండ్ 34.4 ఓవర్లలో 118 పరుగులకు ఆలౌట్ అయింది. పాక్ బౌలర్లలో సనా ఫాతిమా, నష్రా సంధూ, రమీన్ షమీమ్ 3 వికెట్లు చొప్పున పడగొట్టారు. దీంతో ఎనిమిది పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్న పాకిస్థాన్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ప్రపంచ కప్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఈ నెల 19వ తేదీన జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో పాకిస్థాన్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఓడిపోయినా ఆ జట్టుకు వచ్చిన ఢోకా ఏమీ లేదు. కాగా బాంగ్లాదేశ్ 8 పాయింట్లతో ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా వరల్డ్ కప్ టోర్నీకి అర్హత సాధించింది. బంగ్లాదేశ్ ఓడిపోయి, వెస్టిండీస్, స్కాట్లాండ్ జట్టు తమ చివరి లీగ్ మ్యాచ్‌ల్లో గెలిస్తే ఈ మూడు జట్లు 6 పాయింట్లతో సమ ఉజ్జీలుగా నిలుస్తాయి. ఈ నేపథ్యంలో మెరుగైన రన్ రేట్ ఉన్న జట్టు ప్రపంచ కప్ టోర్నీకి అర్హత సాధిస్తుంది. ఇలా రన్ రేట్ పరంగా బంగ్లాదేశ్‌కే మరో బెర్త్ దక్కే అవకాశం ఉంది.

## వరల్డ్ బిలియర్డ్స్ ఛాంపియన్‌గా సౌరవ్



**న్యూఢిల్లీ:** ఐబిఎస్ఎఫ్ ప్రపంచ బిలియర్డ్స్ టోర్నమెంట్‌లో భారత స్టార్ క్యూయిస్టు సౌరవ్ కొఠారీ ఛాంపియన్‌గా నిలిచాడు. ఐర్లాండ్ వేదికగా జరిగిన ఫైనల్లో సౌరవ్ 725-480 పాయింట్ల తేడాతో ఏస్ క్యూయిస్టు పంకజ్ అద్వానీపై అద్భుత విజయం సాధించాడు. ఇటీవలి ఛాంపియన్ షిప్ చరిత్రను పరిశీలిస్తే ఏకంగా 325 పాయింట్లతో సౌరవ్ అద్భుతమైన బ్రేక్ సాధించాడు. ప్రత్యర్థికి ఎక్కడా అవకాశమివ్వని సౌరవ్ 119, 112 స్కోర్లతో గేమ్‌పై పట్టు నిలబెట్టుకున్నాడు. ఈ క్రమంలో తన కెరీర్‌లో తొలిసారి ఐబిఎస్ఎఫ్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. అంతకు ముందు ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ డిఫెండింగ్ ఛాంపియన్ పంకజ్ సెమీ ఫైనల్లో 1070-300తో సహచరుడు ధ్రువ్ సిత్వాలాను చిత్తు చేశాడు. ఆరంభంలో రెండు బ్రేక్‌లు సాధించి 400 పాయింట్లతో ఆధిక్యంలో నిలిచిన పంకజ్ ఆ తర్వాత అదే జోరు కొనసాగించి విజయాన్ని సొంతం చేసుకున్నాడు. 2016 నుండి పంకజ్ ఈ టోర్నీలో ఓడిపోలేదు. సరిగ్గా 35 ఏండ్ల క్రితం సౌరవ్ తండ్రి, దిగ్గజ క్యూయిస్టు మనోజ్ కొఠారీ ప్రపంచ బిలియర్డ్స్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు.

## మహిళల గ్రాండ్ ప్రిలో.... భారత్ స్టార్లు
# దివ్య, హంపి విజయం





**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ చెస్ సమాఖ్య మహిళల గ్రాండ్‌ప్రి సిరీస్ ఐదో అంచె చెస్ టోర్నమెంట్‌లో నాల్గవ రోజు ప్రపంచ జూనియర్ ఛాంపియన్, భారత్ స్టార్ గ్రాండ్ మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్, మరో గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి మెరిశారు. దివ్య ఖాతాలో మూడో గెలుపు చేరగా, హంపి వరుసగా రెండో విజయం నమోదు చేసింది. మంగోలియాకు చెందిన బత్ఖుయాగ్ మున్‌గున్‌తుల్‌తో జరిగిన గేమ్‌లో బల్గేరియాకు చెందిన సుర్గుల్‌సలీమోవా 55 ఎత్తుల్లో, చైనాకు చెందిన జు జినెర్ 39 ఎత్తుల్లో పోలాండ్‌కు చెందిన అలీనా కష్లిన్‌స్కాయాపై గెలుపొందారు. కాగా 10 మంది క్రీడాకారిణుల మధ్య తొమ్మిది రౌండ్ల పాటు ఈ టోర్నీ జరుగనుంది. భారత్‌కే చెందిన మరో ఇద్దరు గ్రాండ్ మాస్టర్లు ద్రోణవల్లి హారిక, వైశాలి రమేష్‌బాబుల మధ్య జరిగిన మరో ముఖాముఖి పోరు డ్రా గా ముగిసింది. జార్జియాకు చెందిన మెలియా సలోమతో జరిగిన గేమ్‌లో నల్లపావులతో ఆడిన మహారాష్ట్ర అమ్మాయి దివ్య 77 ఎత్తుల్లో విజయాన్ని అందుకుంది. రష్యాకు చెందిన పోలీనా షువలోవాతో జరిగిన గేమ్‌లో నల్లపావులతో ఆడిన హంపి 33 ఎత్తుల్లో గెలిచింది. ఇక వైశాలి, హారిక మధ్య జరిగిన గేమ్ 34 ఎత్తుల్లో డ్రా అయింది.

# వాణిజ్యం

## 192% పెరిగిన పసిడి దిగుమతులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** ఓవైపు బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్నా దీనిపై మోజు మాత్రం తగ్గడం లేదు. ఆ స్థాయిలో దేశంలో బంగారం దిగుమతులు పెరుగుతున్నాయి. తాజాగా మార్చి నెలకు సంబంధించిన గణాంకాలను వాణిజ్య మంత్రిత్వశాఖ విడుదల చేసింది. అంతకుముందు నెలతో పోలిస్తే దిగుమతుల విలువ 191.13 శాతం పెరిగి 4.47 బిలియన్ డాలర్లకు చేరినట్లు తెలిపింది. అంటే మన కరెన్సీలో దాదాపు రూ.38 వేల కోట్లు అన్నమాట. దిగుమతులు భారీగా పెరగడంతో అదే స్థాయిలో ద్రవ్యలోటు పెరుగుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి మార్చి మధ్య సుమారు 58 బిలియన్ డాలర్ల బంగారం దిగుమతి అయ్యింది. అంతకుముందు ఏడాది ఈ మొత్తం 45.54 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే 27.27 శాతం మేర ఈ పెరుగుదల నమోదైంది. ఈ స్థాయిలో దిగుమతులు పెరుగుదల బంగారంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకాన్ని సూచిస్తోంది. ముఖ్యంగా అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, బ్యాంకుల నుంచి డిమాండ్, ధరల పెరుగుదల కారణంగా దిగుమతుల విలువ పెరుగుతోంది. ప్రస్తుతం 10 గ్రాముల మేలిమి పసిడి ధర దేశ రాజధాని ఢిల్లీలో రూ.98 వేలు పైనే పలుకుతోంది. ఇటీవల పెరుగుదలకు అమెరికా అధ్యక్షుడు అనుసరిస్తున్న వాణిజ్య విధానాలే కారణమని అనలిస్టులు పేర్కొంటున్నారు. ఇక వెండి దిగుమతులు మాత్రం 85 శాతం మేర తగ్గి 119.3 మిలియన్ డాలర్లుగా నమోదైనట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. పూర్తి ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 11.24 శాతం మేర తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. భారత్ దిగుమతి చేసు కుంటున్న బంగారంలో 40 శాతం వాటాతో స్విట్జర్లాండ్ అగ్రస్థానంలో ఉంది. యూఏఈ 16 శాతం, దక్షిణాఫ్రికా 10 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. దేశంలోకి దిగుమతయ్యే మొత్తం దిగుమతుల్లో దీని వాటా 8 శాతం అని వాణిజ్య మంత్రిత్వశాఖ తెలిపింది. టన్నుల్లో చూసుకుంటే 202324 ఆర్థిక సంవత్సరంలో భారత్ 795.32 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకోగా 202425 ఆర్థిక సంవత్సరంలో 757.15 టన్నులకు తగ్గింది. ఫిబ్రవరి నెలలో 62 శాతం మేర తగ్గగా.. అంతకుముందు జనవరిలో 40.8 శాతం, 2024 డిసెంబర్‌లో 55.39 శాతం మేర దిగుమతులు పెరగడం గమనార్హం. ప్రస్తుతం చైనా తర్వాత రెండో అతిపెద్ద దిగుమతిదారుగా భారత్ ఉంది. ముఖ్యంగా జువెలరీ ఇండస్ట్రీ నుంచి డిమాండ్ కొనసాగుతోంది.



## ఇన్ఫి నారాయణ మూర్తి మనవడికి రూ.3.3కోట్ల డివిడెండ్

**ముంబై, ఏప్రిల్ 18:** దేశీయ రెండో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ ఇన్ఫోసిస్ తాజా త్రైమాసిక ఫలితాల సందర్భంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి తుది డివిడెండ్‌ను ప్రకటించింది. ఒక్కో షేరుకు రూ.22 చెల్లించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. దంపతుల సంతానం ఏకాగ్రహ్ రోహన్ మూర్తి. కంపెనీలో తన వాటా షేర్లలో ఏకంగా 15 లక్షల షేర్లను మనవడి పేరు మీద రిజిస్టర్ చేశారు. ఈ షేర్లను రోహన్ నాలుగు నెలల వయసు ఉన్నప్పుడే బహుమతిగా ఇచ్చారు. బహుమతి ఇచ్చే సమయంలో ఈ షేర్ల విలువ రూ.240 కోట్లకు పైగా ఉంది. ఇక తాజాగా ఇన్ఫోసిస్ నాలుగో త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి తుది డివిడెండ్ కింద ఒక్కో షేరుకు రూ.22 దీంతో ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి మనవడు ఏకాగ్రహ్ రోహన్ మూర్తి ఇన్ఫీ నుంచి రూ.3.3 కోట్లు అందుకోనున్నారు. ఐటీ చెల్లించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. ఏకాగ్రహ్ 15 లక్షల షేర్లు కలిగి ఉండటంతో డివిడెండ్ రూపంలో రూ.3.3 కోట్లు అందుకోనున్నారు. దీంతో ఇప్పటివరకు ఏకాగ్రహ్ అందుకున్న మొత్తం డివిడెండ్ ఆదాయం రూ.10.65 కోట్లకు చేరుకుంటుంది. ఫలితంగా అతిపిన్న వయస్కులైన మిలియనీర్లలో నారాయణమూర్తి మనవడు ఒకడిగా నిలిచాడు. ఇక కుమార్తె అక్షత మూర్తి ఇన్ఫోసిస్‌లో 1.04శాతం వాటా కలిగి ఉన్నారు. ఇన్ఫోసిస్ డివిడెండ్ ప్రకటన ద్వారా రూ.87.51 కోట్ల భారీ ఆదాయం పొందనున్నారు. ఇక నారాయణ మూర్తి రూ.33.3 కోట్లు, ఆయన భార్య సుధామూర్తి రూ.76 కోట్లు అందుకున్నారు. ఇన్ఫోసిస్ మరో 240 మంది ట్రైనీలపై వేటు వేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు వారికి మెయిల్స్‌ను పంపినట్లు కథనాలు వస్తున్నాయి. కంపెనీ సంస్థ ఇన్ఫోసిస్‌లో ఉన్న షేర్ల ద్వారా ఈ ఆదాయం సమకూరనుంది. నారాయణమూర్తి కుమారుడు రోహన్ మూర్తి, అపర్ణ కృష్ణన్ నిర్వహించిన అంత గ్రత పరీక్షల్లో విఫలమవడంతో వారిని తొలగించినట్లు సమాచారం. ఇదే కారణంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో 300 మందికి పైగా ట్రైనీలకు లేఆఫ్‌లు ప్రకటించిన విషయం తెలిసిందే.



## శాటిలైట్ టోల్ విధానంపై కేంద్రం క్లారిటీ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** శాటిలైట్ ఆధారిత టోల్ విధానం అమలుపై కేంద్రం క్లారిటీ ఇచ్చింది. మే 1 నుంచి దేశవ్యాప్తంగా అమలు చేయడంపై ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని స్పష్టం చేసింది. ప్రస్తుత ఫాస్టాగ్ ఆధారిత టోల్‌విధానం స్థానే శాటిలైట్ టోల్ విధానాన్ని మే 1 నుంచే అమలు చేయబోతున్నారంటూ కొన్ని వార్తలు వచ్చాయి. దీనిపై కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటన ప్రకారం, ఫీజు వసూలుకు టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆపే అవసరం లేకుండా ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ విధానాన్ని తొలుత ఎంపిక చేసిన టోల్‌ప్లాజాల వద్ద అమరుస్తారు. ఇందులో ఎఎన్‌పిఆర్‌తో పాటు ఫాస్టాగ్ కలగలిపి సేవలందిస్తారు. అంటే ఎఎన్‌పిఆర్ కెమెరాలు వాహనం నంబర్ ప్లేట్లను గుర్తిస్తే, వాహనాలు ఆగకుండానే ఫాస్టాగ్ రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ద్వారా టోల్ వసూలు చేస్తారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఇ-నోటీసులు జారీ చేస్తారు. ఫాస్టాగ్ రద్దు, పెనాల్టీలు విధిస్తారు. ఎప్పటి నుంచి అమలుచేయాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆ శాఖ తెలిపింది.



## ఉద్యోగుల తొలగింపు అవాస్తవం: టిసిఎస్

**వాషింగ్టన్, ఏప్రిల్ 18:** ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)పై పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. అమెరికా ఉద్యోగులపై ఐటీ దిగ్గజం వివక్ష చూపిస్తోందని దక్షిణాసియా యేతర మాజీ ఉద్యోగులు విమర్శిస్తున్నారు. దీనిపై అమెరికాలో సమాన ఉపాధి అవకాశాల కమిషన్ (ఇఇఒసి) దర్యాప్తు చేపట్టింది. ఈ విషయాన్ని కథనంలో పేర్కొంది. ప్రధానంగా 40 ఏళ్లు పైబడిన దక్షిణాసియా యేతర మాజీ ఉద్యోగులు టీసీఎస్ తీరుపై పక్షపాత లే ఆఫ్‌లు అమలు చేస్తోందని ఆరోపణలు చేశారు. హెచ్1 బీ వీసా కలిగిన భారతీయ ఉద్యోగులపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు విమర్శించారు. ఈ ఆరోపణల్ని టీసీఎస్ ఖండించింది. ఈ మాటల్లో వాస్తవం లేదని కేవలం తప్పుదారి పట్టించడానికి చేస్తున్న ప్రయత్నమని స్పష్టం చేసింది. తాము అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపింది. ఇదే తరహా ఆరోపణలు గతంలో బ్రిటన్‌లోని ఓ ఉపాధి ట్రైబ్యునల్‌లోనూ వెలుగులోకి వచ్చాయి. అక్కడ ముగ్గురు టీసీఎస్ ఉద్యోగులు వయసు, జాతీయత ఆధారంగా వివక్షకు గురైనట్లు ఆరోపించారని ది గార్డియన్ నివేదించింది. ఇదిలా ఉండగా, ఇప్పటికే ఫలితాలను ప్రకటించిన టీసీఎస్, అమెరికా కార్యకలాపాల నుంచి వచ్చే ఆదాయం గత ఏడాదితో పోలిస్తే 5.3 శాతం పెరిగి రూ.64,479 కోట్లకు చేరిందని పేర్కొంది. నాలుగో త్రైమాసికంలో ఉద్యోగుల తొలగింపు రేటు 13 శాతం నుంచి 13.3 శాతం పెరిగిందని తెలిపింది. అమెరికా టారిఫ్‌ల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా తలెత్తిన అనిశ్చితి మధ్య 6.07 లక్షల మంది ఉద్యోగులకు వేతన పెంపును వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.




## ఫెడ్ ఛైర్మన్‌ను తొలగిస్తాం: ట్రంప్ హెచ్చరిక

**వాషింగ్టన్, ఏప్రిల్ 18:** అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ తొలగింపు త్వరగా జరగకూడదని భావిస్తున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరోక్షంగా హెచ్చరించారు. పావెల్ పనితీరుపట్ల ట్రంప్ మండిపడ్డరు. ఇతర సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గిస్తున్నా తాను అనుకున్న విధంగా అమెరికా వేగంగా వాటిని తగ్గించడం లేదని అభిప్రాయ పడ్డారు. తీవ్ర అనిశ్చితి పరిస్థితుల నేపథ్యంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి అడుగుపెట్టొచ్చని ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ ఇటీవల ఓ సమావేశంలో తెలిపారు. వినియోగదారుల వ్యయంలో మందగమనం సంభవించే అవకాశముందని, ముఖ్యంగా ఆర్థిక పరిస్థితులపై తీవ్ర అనిశ్చితి కొనసాగుతోందని వ్యాపార వర్గాల్లో అంచనాలు నెలకొన్న సమయంలో ఫెడ్ ఛైర్మన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ ప్రభుత్వ విధానాలు ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపుతాయో అన్న అంశంపై స్పష్టత వచ్చే వరకు ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించడంలో ఏ మాత్రం తొందర పడబోమని పావెల్ స్పష్టం చేశారు. కానీ ట్రంప్ త్వరగా వడ్డీరేట్ల కోతను కోరుకుంటున్నారు. ఇమిగ్రేషన్, టాక్సేషన్, నియంత్రణలు, టారిఫ్ వంటి విధానపరమైన మార్పుల వల్ల ఆర్థిక వ్యవస్థపై కలిగే ప్రభావం పట్ల ఫెడరల్ రిజర్వ్ స్పష్టత కోరుతోందని పావెల్ పేర్కొన్న మరుసటి రోజే ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు (ఇసిబి)ఎప్పుడో రేట్లు తగ్గించిందని ట్రంప్ అన్నారు. ఇకనైనా పావెల్ రేట్ల కోతకు పూనుకోవాలని సూచించారు. ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్‌గా జెరోమ్ పావెల్ తొలగింపు త్వరగా జరగకూడదని భావిస్తున్నట్లు ట్రంప్ పరోక్షంగా హెచ్చరిం చారు. పావెల్ పదవీ కాలం 2026 చివరి వరకు ఉంది. ఆయనను 2017లో ట్రంప్ ప్రతిపాదించారు. త్వరలో 2022లో బైడెన్ మరో నాలుగేళ్ల పాటు ఫెడ్ ఛైర్మన్‌గా కొన సాగించారు.



## సివిలియన్ హెలికాప్టర్లకు డిమాండ్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** భారత్‌లో వచ్చే ఐదేళ్లలో సివిలియన్ హెలికాప్టర్ల సంఖ్య రెట్టింపు అవుతుందని ఎయిర్‌బస్ హెలికాప్టర్స్ అంచనా వేసింది. మెడికల్ ఎమర్జెన్సీలు, డిజాస్టర్ రిలీఫ్, లా ఎన్‌ఫోర్స్‌మెంట్, టూరిజం రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతుండడం ఇందుకు కారణమని తెలిపింది. ఇది కీలకమైన సేవల కోసం హెలికాప్టర్లపై ఆధారపడడాన్ని సూచిస్తుంది. దేశంలో ప్రస్తుతం 250 సివిల్ హెలికాప్టర్లున్నాయి. ఇది ప్రపంచ సివిలియన్ ఫ్లీట్‌లో సుమారు ఒక శాతంగా ఉంది. ఈ వాటా ప్రస్తుతానికి స్వల్పంగానే ఉన్నప్పటికీ, దేశంలోని వైవిధ్యమైన భౌగోళిక పరిస్థితులు కారణంగా ఎయిర్‌బస్ హెలికాప్టర్లకు అపారమైన మార్కెట్ ఉంటుందని అంచనా వేస్తుంది. కొండ రాష్ట్రాలు, మారుమూల ప్రాంతాలు, ప్రకృతి వైపరీత్యాలకు గురయ్యే ప్రాంతాల్లో హెలికాప్టర్ కార్యకలాపాలు అధికంగా ఉండే అవకాశం ఉంది. భారత ప్రభుత్వం కూడా ఈ సర్వీసులను ప్రోత్సహించేందుకు అనేక కార్యక్రమాలను ప్రారంభించింది. ప్రాంతీయ హెలికాప్టర్ సేవలతో సహా సరసమైన విమాన కనెక్టివిటీని అందించేందుకు ఉడాన్ పథకాన్ని తీసుకొచ్చింది. ప్రాజెక్టు సంజీవని ద్వారా మారుమూల ప్రాంతాల్లో వేగవంతమైన వైద్య సహాయం అందించేందుకు చర్యలు చేపడుతుంది. కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేకంగా హెలిపోర్టులను ఏర్పాటు చేసేందుకు మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నారు. ఎయిమ్స్ రిషికేశ్‌లో హెలికాప్టర్ అంబులెన్స్ సర్వీసులకు ఆదరణ పెరిగింది. ఇక్కడ ఎయిర్‌బస్ హెచ్125 హెలికాప్టర్ అత్యవసర వైద్య సేవల కోసం సిబ్బందిని, రోగ్యులను తరలిస్తున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps